WWW.ninadam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
సంపుటి - 21 | సంచిక 283 | పేజీలు -12 + 8 | వెల - 7
శనివారం, జూన్ 28, 2025
నిఖార్సైన జర్నలిజం
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఖమేనీని అంతమొందించాలని అనుకున్నాం
ఇజ్రాయిల్ రక్షణ మంత్రి కాట్జ్ సంచలన ప్రకటన

2



**టెల్అవీవ్, (నినాదం):** ఇజ్రాయెల్ – ఇరాన్ మధ్య యుద్ధం ముగిసింది. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణతో 12 రోజులుగా

TV3 CHANNEL

## కన్యాకుమారిలో కుండపోత వర్షం

## లడ్డూ కల్తీపై సిట్ నివేదిక
సుప్రీంకు అందించినట్లు సమాచారం



2

అమరావతి (నినాదం): తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంపై సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక అందించింది. రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్ లో సుప్రీంకోర్టుకు ఈ నివేదికను సిట్ అధికారులు అందించినట్లు తెలుస్తోంది. ఇందులో ప్రధానంగా కేసు దర్యాప్తు పురోగతి, ఇప్పటివరకు దర్యాప్తులో తేలిన విషయాలతో నివేదిక అందించారని సమాచారం.


## చంద్రబాబు విజినరీ లీడర్
బిజెపి ఎంపి తేజస్వి సూర్య ప్రశంసలు




2

యోగాంధ్ర కార్యక్రమంతో సరికొత్త రికార్డు సాధించామని.. స్వయంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ యోగాంధ్రలో పాల్గొని విజయవంతం చేశారని బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య ఉద్ఘాటించారు. మోదీ, బాబు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి సాధిస్తోందని వెల్లడిరచారు. రానున్న రోజుల్లో ఏపీ మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

## కోల్‌కతాలో మరో దారుణ ఘటన
లా విద్యార్థినిపై సామూహిక అత్యాచారం



2

మెడికల్ విద్యార్థిని హత్యాచాగర ఘటన మరువక ముందే కోల్‌కతాలో మరో ఘోరమైన ఘటన చోటుచేసుకుంది. ఓ లా విద్యార్థినిపై కళాశాల ప్రాంగణంలోనే సామూహిక అత్యాచారం జరిగింది. ఇటీవల ఇదే రాష్ట్రంలో ఓ జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కుదిపేసిన సంగతి తెలిసిందే. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కస్బాలోని సౌత్ కోల్‌కతా లా కళాశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది.



## నేను యోగా గురు అయితే... బాబు రాజకీయ గురు

- అభివృద్ధిలో బాబు విజనరీ నేత
- సూపర్ కంప్యూటర్ లాంటి మేధస్సు ఆయన సొంతం
- బాబా రాందేవ్ వెల్లడి

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ నా లక్ష్యం
### టూరిజానికే అతిపెద్ద భవిష్యత్

2

**పర్యాటకంగా ఏపిని అభివృద్ధి చేస్తా - శాంతిభద్రలతోనే అభివృద్ధి సాధ్యం - ఏఐ హ్యాకథాన్ ప్రారంభించిన సిఎం బాబు**

**విజయవాడ, (నినాదం):** ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలన్నదే తన లక్ష్యమని ఏపీ సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. విజయవాడలో నిర్వహించిన టూరిజం కాన్‌క్లేవ్ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో పర్యాటకం అభివృద్ధి చెందేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఆగస్టు 15లోగా అన్ని సేవలను ఆన్‌లైన్‌లో అందిస్తామని తెలిపారు. ఆధ్యాత్మికవేత్తగా ఉన్న బాబా రామ్‌దేవ్ సమాజానికి సేవ చేస్తున్నారని కొనియాడారు. పర్యాటక శాఖకు సలహాదారుగా ఉండాలని బాబా రామ్‌దేవ్ ను కోరారు విజయవాడలో గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ టూరిజం ఆధ్వర్యంలో జరుగుతున్న టూరిజం కాంక్లేవ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నో అనారోగ్య సమస్యలకు యోగా పరిష్కారమని, యోగా నిత్య జీవితంలో భాగం కావాలన్నారు. ప్రధాని మోడీ యోగాను దేశంలో ప్రమోట్ చేస్తున్నారు. అంతర్జాతీయ యోగా డే ఇంత గ్రాండ్ గా జరుగుతుందని ఎవరూ ఊహించలేదని.. కానీ 3 లక్షలకు పైగా విశాఖపట్నంలో పాల్గొని గిన్నిస్ రికార్డ్ సృష్టించారన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ లో వెల్నెస్ కి చిరునామా అవుతుంది. అందరికి యోగ అందించాలనే లక్ష్యంగా పని చేస్తున్నాం. రామ్‌దేవ్ బాబాను ఏపీకి టూరిజం సలహాదారుగా ఉండాలని కోరుతున్నానని అన్నారు. కమ్యూనిజం.. సోషలిజం.. క్యాపిటలిజం.. అన్ని ఇజాలు పోయాయని.. టూరిజం ఒక్కటే మిగిలిందని నేను ఎప్పుడో చెప్పాను. నేను గతంలో టెక్నలాజిని ప్రమోట్ చేశాను. గతంలో బిల్ గేట్స్‌తో



సీఎం చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ప్రగతికి, ఆనందానికి, యోగానికి భగవంతుడు పంపిన వరమని బాబా రామ్‌దేవ్ అభివర్ణించారు. తన నుంచి ఏ విధంగా యోగా నేర్చుకుంటారో.. అదే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు నుంచి మన దేశ రాజకీయ నాయకులు రాజకీయాలు నేర్చుకుంటారని ఆయన ఆకాంక్షించారు. అందరికి ఆర్గానిక్, లాంగివిటీ, ఇమ్యూనిటీ ఫుడ్‌ను అన్ని హోటల్స్‌లో అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని బాబా రామ్‌దేవ్ స్పష్టం చేశారు.

## కూటమి ప్రభుత్వ పరిపాలన బ్రహ్మాండంగా ఉంది

- గత ఐదేళ్లు వైసీపీ నేతలు ఎన్నో అరాచకాలు సృష్టించారు
- వారు ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు నమ్మరు
- మృతదేహాలతో రాజకీయం చేయడమనేది జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య
- శ్రీకాకుళం జిల్లా పర్యటనలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



వివరాలు 2లో..

**శ్రీకాకుళం, (నినాదం):** సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వ పరిపాలన బ్రహ్మాండంగా ఉందని.. తాము గర్వంగా చెబుతున్నామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఉద్ఘాటించారు. తల్లికి వందనం నుంచి బ్రహ్మాండమైన స్పందన తమ ప్రభుత్వానికి వచ్చిందని తెలిపారు. రాబోయే రోజుల్లో రైతులకు, అలానే ఆగస్టు 15వ తేదీన మహిళలకు ఉచిత బస్సు సర్వీసు కార్యక్రమం చేపడతామని ప్రకటించారు. ప్రజలు అన్నివిధాలుగా కూటమి ప్రభుత్వానికి సహకరిస్తున్నారని.. అదే తమకు శ్రీరామరక్ష అని అభివర్ణించారు. శుక్రవారం శ్రీకాకుళం జిల్లాలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లు జగన్‌కి అధికారం ఇస్తే ఏం చేశారని ప్రశ్నించారు. విధ్వంసకర పరిపాలనతో ఏపీని చాలా నష్టపరిచారని మండిపడ్డారు. ఏపీని ఆర్థిక వలయంలోకి నెట్టేశారని విమర్శించారు. అసభ్యకరమైన పదాలతో అసెంబ్లీని భ్రష్టు పట్టించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఫైర్ అయ్యారు రామ్మోహన్ నాయుడు. గత ఐదేళ్లు వైసీపీ నేతలు ఎన్నో అరాచకాలు సృష్టించారని రామ్మోహన్ నాయుడు మండిపడ్డారు. జగన్ అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి రోజే ప్రజావేదికను కూల్చేసి పరిపాలన మొదలుపెట్టారని ధ్వజమెత్తారు. దళితులను హత్య చేసి డోర్ డెలివరీ చేశారని దుయ్యబట్టారు.

## పర్యాటక అభివృద్ధితో స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధన
**ఆకాశమే హద్దు - అవకాశాలు వదలొద్దు అన్న సీఎం సూచనలతో ముందుకు వెళ్తున్నాం : పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్**

2



# జగన్‌కు ఊరట



- జగన్ క్వాష్ పిటిషన్‌పై విచారణ
- తొందపాటు చర్యలు వద్దని హైకోర్టు ఆదేశం

**అమరావతి (నినాదం):** ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కు ఊరట లభించింది. గుంటూరు జిల్లా జగన్ పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందటంతో నమోదైన కేసులో జగన్ క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ జరిపిన న్యాయస్థానం ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది. ఇక, తదుపరి విచారణ వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది. సింగయ్య మృతి కేసులో వైఎస్ జగన్ సహా వైసీపీ నేతలు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌లు మీద ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. జగన్ ఈ కేసులో ఏ2గా ఉన్నారు. జగన్ తో పాటు కారులో ▸▸వివరాలు 2లో

# విద్యుత్ ఛార్జీలను పెంచే ప్రసక్తి లేదు
### విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



2

**విశాఖపట్నం, (నినాదం):** కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. గత జగన్ ప్రభు త్వం ప్రజలపై తొమ్మిది సార్లు విద్యుత్ భారా లు మోపిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లోపు వీలైనంత వరకు విద్యుత్ చార్జీలు తగ్గించాలనే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. శుక్రవారం విశాఖపట్నంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. రాయలసీమ ప్రాంతంలో సోలార్ ఎనర్జీ, విండ్ ఎనర్జీలను ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. 24 గంటల పాటు గ్రీన్‌ఎనర్జీని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఉద్ఘాటించారు. రూ.14 కోట్ల వ్యయంతో విశాఖపట్నంలో సూపర్ ఈసీబీసీ భవనాన్ని నిర్మించి ప్రారంభించామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ భవనం 50 శాతం వరకు విద్యుత్ ఆదా చేస్తోందని అన్నారు.

## దీపావళి నాటికి టిడ్కో ఇళ్ల అప్పగింత
### ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ

**ఒంగోలు, (నినాదం):** టిడ్కో ఇళ్లపై లబ్దిదారులకు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ శుభ వార్త చెప్పా రు.. ప్రకాశం జిల్లా పర్యటనలో ఉన్న ఆయన.. మాట్లాడుతూ.. లబ్దిదారులకు దీపావళి నాటికి టిడ్కో ఇళ్లు అందజేస్తామని వెల్లడిరచారు.. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక కష్టాలు వచ్చినా.. ఉన్నా.. ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తున్నాం అని తెలిపారు.. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తాం. మున్సిపాలిటీలు, పట్టణ అభివృద్ధి సంస్థల పరిధిలో మౌలిక వసతులు కల్పిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు



2

## వ్యక్తిగతంగా హాజరు కండి
### విద్యాశాఖ కమిషనర్‌కు హైకోర్టు ఆదేశం

**అమరావతి (నినాదం):** హైకోర్టుకు వ్యక్తిగతంగా హాజరు కావాలంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్‌కు ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.. ఎయిడెడ్ విద్యాసంస్థలలో నియామకాలపై విద్యాశాఖ కమిషనర్‌ను వ్యక్తిగత ▸▸వివరాలు 2లో




# నిన్న జూరాల...నేడు మంజీర




### సర్కార్ అసమర్థతకు నిదర్శనం | మాజీమంత్రి కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, (నినాదం):** జంటనగరాలకు మంచినీరు అందించే మంజీరా బ్యారేజీని కూడా ప్రమాదంలో పడేయడం అత్యంత ఆందోళనకరం అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కారు చేతకానితనంతో జూరాల ప్రాజెక్టును డేంజర్‌లోకి నెట్టిన సంఘటనకు 24 గంటలు గడవకముందే ఈ ఘటన చోటు చేసుకోవడం అసమర్థ పాలనకు నిదర్శనమని అన్నారు. సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, పర్యవేక్షణలో సీఎం రేవంత్ ఘోర వైఫల్యం వల్లే వరుసగా నిన్న జూరాల ప్రాజెక్టుకు, నేడు మంజీరా బ్యారేజీకి డేంజర్ బెల్స్ మోగుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్డీఎస్ఓ) నిపుణుల బృందం గత మార్చి 22న బ్యారేజీని సందర్శించి సమర్పించిన నివేదికను ప్రభుత్వం నిర్లక్ష్యంగా ▸▸వివరాలు 2లో

# సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకం

- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ దుస్థితి
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

**హైదరాబాద్, (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ప్రతిపాదిత ప్రాజెక్టుల నిర్మాణ పనులు ముందుకు పోక, ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ లేక, కొత్త ప్రాజెక్టుల ఆలోచన రాక తెలంగాణ సాగునీటి రంగం సంక్షోభంలోకి వెళ్తున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నీటి రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చి, సాగును బాగు చేసిన ఘనత కేసీఆర్‌ది అయితే, ప్రాజెక్టులను పడావు పెట్టి, నిర్వహణ గాలికి వదిలి ఏపీకి నీళ్లు వదులుతున్న ఘనత రేవంత్ రెడ్డిది అని ధ్వజమెత్తారు. బనకచర్లపై పీపీటీ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి కాలయాపన చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. డైవర్షన్ కోసమే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు ▸▸వివరాలు 2లో



# ఆరోగ్యాంధ్రప్రదేశ్ నా లక్ష్యం

సమావేశం తర్వాత హైదరాబాద్ లో సెంటర్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వాట్సాప్ లో 700 కు పైగా సేవలు అందుబాటులో ఉన్నాయి. టూరిజం ఒక్కటే ఉద్యోగాలు ఇవ్వగలదు. ప్రకృతి ఆహారం, యోగతో సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో తిరుపతి, శ్రీశైలం తో పాటు అనేక పుణ్య క్షేత్రాలు ఉన్నాయన్నారు. అలాగే కొనసీమ, రాజమండ్రి గోదావరి, మదనపల్లి హార్స్ లీ హిల్స్ వంటి ప్రదేశాలు ఉన్నాయన్నారు. టూరిజం భవిష్యత్ లో గేమ్ చేంజర్ అన్నారు. టూరిజంలో పెట్టుబడులు జీఎస్టీ మినహాయింపు ఉంటుందన్నారు. మోడల్ టూరిజానికి ఏపీ చిరునామాగా ఉంటుందని, ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై ప్రస్తుతం ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో కేవలం 20 వేల హోటల్ రూమ్స్ మాత్రమే అందుబాటులో ఉన్నాయని.. భవిష్యత్ లో హోటల్ రూమ్స్ 50 వేలకు పెరగాలన్నారు. ఆంధప్రదేశ్ టూరిజంలో ప్రపంచం లోనే నెంబర్ 1 అవుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఏపీలో నదులు వాటర్ ఫ్రంట్ టూరిజం అభివృద్ధికి ఎంతో ఉపయోగంగా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో యోగా గురువు బాబా రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

### నేను యోగా గురు అయితే.. బాబు రాజకీయ గురు

అలాగే యోగా, ఆయుర్వేదం, నేచురోపతి సర్వీసులు ఉచితంగా అందిస్తామన్నారు. హార్సలీ హిల్స్ నుంచి అరకు, రాజమండ్రి, సూర్యలంక తదితర ప్రాంతాల్లో తాను పర్యటించానని తెలిపారు. ఈ సేవలకు ఆ ప్రదేశాలు సరిపోతాయని వివరించారు. అయితే తాను దేశ విదేశాల్లో పర్యటించానని.. వీటన్నింటి కంటే ఆంధప్రదేశ్ రాష్ట్రం అత్యంత అందంగా ఉందన్నారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ టూరిజం ఆధ్వర్యంలో జరుగుతున్న టూరిజం కాంక్లేవ్‌లో పతంజలి సంస్థ వ్యవస్థాపకుడు బాబా రాందేవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును విజనరీ నేతగా అభివర్ణించిన ఆయన, ఆంధప్రదేశ్ పర్యాటక అభివృద్ధికి ఆయన పాత్ర ఎనలేనిదని కొనియాడారు. సీఎం చంద్రబాబు కేవలం రాజకీయ నేత కాదు.. ఒక విజనరీ. ఆయనకు అభివృద్ధిపై స్పష్టమైన దృక్కోణం ఉంది. గతంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కనిపించిన అభివృద్ధికి ఆయనే కారణం. ఆయన దృక్పథం వల్లే ఈ రెండు రాష్ట్రాలు ముందడుగు వేశాయి అంటూ బాబా రాందేవ్ ప్రశంసించారు. ఇక రాష్ట్రంలో పతంజలి సంస్థ పెట్టుబడుల గురించి ఆయన మాట్లాడుతూ.. మేము ఆంధప్రదేశ్‌లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టుతున్నాం. ఇది మా లాభాల కోసం కాదు, భారతదేశ అభివృద్ధి కోసం. అందులో ముఖ్యంగా ఆంధప్రదేశ్ అభివృద్ధి కోసం చేస్తున్నదే. త్వరలో హార్స్లీ హిల్స్ లో ఐకానిక్ వెల్నెస్ సెంటర్ స్థాపిస్తామని.. ఆ కేంద్రం ద్వారా ఆ ప్రాంతం జాతీయ, అంతర్జాతీయ పర్యాటక పటముపై గుర్తింపు పొందేలా చూస్తాం అని అన్నారు. ఆంధప్రదేశ్‌లో పర్యాటకానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని గుర్తించిన బాబా రాందేవ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆ రాష్ట్రం భారత పర్యాటక రంగానికి బ్రాండ్ అంబాసడర్‌గా మారే రోజు దూరం లేదని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టూరిజం రంగంలో కొనసాగుతున్న ఉత్సవాలను కూడా ఆయన ప్రశంసించారు. గతంలో తంలో తాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చానని.. కానీ ఈ దృష్టితో ఎప్పుడు చూడలేదని చెప్పారు. ఏపీలో గోదావరి నది, సముద్రం ఉన్నాయని.. అలాగే దిండిలో హౌస్ బోట్ సైతం ఉందని వివరించారు. రిలయన్స్ సంస్థ అధినేత ముఖేష్ అంబానీ తనయుడు అనంత్ వివాహం సైతం ఏపీలో చేయాల్సిందన్నారు. ఏపీలో అన్ని ఉన్నాయని చెప్పారు. ఏపీ వెడ్డింగ్ డెస్టినేషన్ అవుతుందని ఆయన ఆకాంక్షించారు. అందుకోసం ఏర్పాట్లు చేస్తామని స్పష్టం చేశారు. సనాతన ధర్మంలో వివాహం ఎలా చేసుకోవాలో ఇక్కడ ఏర్పాటు చేద్దామని బాబా రామ్‌దేవ్ పేర్కొన్నారు. దీంతో ప్రపంచంలోనే ఆంధప్రదేశ్ వెండ్డింగ్ డెస్టినేషన్ అవుతుందని ఆకాంక్షించారు. అందుకోసం తాను ఉచితంగా ప్రచారం నిర్వహిస్తానన్నారు. ఇలాంటి కొత్త ఐడియాలు అందరికీ రావాల్సి ఉందని పేర్కొన్నారు. తాను పతాంజలి కోసమే కాదని.. భారతదేశం కోసం సైతం పని చేస్తానని వివరించారు. తన వయస్సు 65 ఏళ్లని బాబా రామ్‌దేవ్ గుర్తు చేశారు. అయితే మానసిక వయస్సు మాత్రం 25గా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు బయోలాజికల్ ఏజ్ సైతం తగ్గుతుందన్నారు. మ్యాన్ ఆఫ్ హోప్ అంటే చంద్రబాబు నాయుడు అని అభివర్ణించారు. ఆయనకు సూపర్ కంప్యూటర్ లాంటి తెలివి ఉందని బాబా రామ్‌దేవ్ వివరించారు. హర్సలీ హిల్స్‌ను సైకియాట్రిక్ వెల్‌నెస్ సెంటర్‌గా ప్రపంచపటంలో నిలుపుతానని ఈ సందర్భంగా ప్రకటించారు. ఏపీ టూరిజంకు బ్రాండ్ అంబాసిడర్ కావడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఏపీ ఇంత అందంగా ఉంటుందని చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసునన్నారు. గుజరాత్, మహారాష్ట్రతోపాటు హిందీ మాట్లాడే రాష్ట్రాలకు వెళ్లి... ఆంధప్రదేశ్ గురించి వివరిస్తానని తెలిపారు. ప్రపంచం మొత్తానికి ఏపీ టూరిజంను పరిచయం చేస్తానన్నారు. ఏపీని వెల్‌నెస్‌లో ప్రపంచంలోనే గొప్పగా చేస్తానని హామీ ఇచ్చారు. హర్సిలీ హిల్స్, అరకులో వాతావరణం చాలా బావుంటుందన్నారు. రాష్ట్రంలో అన్ని రకాల వాతావరణాలు ఉన్నాయని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు లాంటి వ్యక్తి ఎగ్జిక్యూషన్ విషయంలో మరెవరు లేరన్నారు.

# మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఊరట

ప్రయాణించిన ఎంపీ వైవీ సుబ్బారెడ్డి జగన్ పీఏ, మాజీ మంత్రి పేర్ని నాని, విడదల రజినిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఐదుగురు కూడా క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. విచారణ జరిపిన న్యాయస్థానం పిటిషనర్లపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని వచ్చే మంగళవారానికి తదుపరి విచారణ వాయిదా వేసింది. ఇక, పిటిషన్ విచారణ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కారు ప్రమాదం జరిగితే కారు డ్రైవర్ కాకుండా ప్రయాణికులకు ఏం సంబంధం అని హైకోర్టు ప్రశ్నించింది. పర్మిషన్ సందర్భంగా కొన్ని కండిషన్స్ పాటించాలని చెప్పినా.. జగన్ పాటించలేదని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. చాలా జాగ్రత్తలు తీసుకున్నా కుంభ మేళాలో ప్రమాదం జరిగింది కదా? అని న్యాయస్థానం పేర్కొంది. ప్రమాదానికి ప్రయాణికులు ఎలా బాధ్యత వహిస్తారనీ న్యాయస్థానం వ్యాఖ్యానించింది. సింగయ్య మృతి కేసులో జగన్ పర్యటనకు ఇచ్చిన పర్మిషన్ నిబంధనలకు ఉల్లంఘించినట్టు కోర్టుకు ప్రభుత్వం తెలిపింది. విచారణలో పోలీసులు సేకరించిన ఆధారాలు కోర్టుకు అందజేయానికి సమయం కావాలని ప్రభుత్వం కోరింది. సింగయ్య ప్రమాదానికి గురైన సమయంలో అంబులెన్స్ కి, పోలీసులకు సమాచారం ఇవ్వలేదని కోర్టుకు ప్రభుత్వం తెలిపింది. ఘటన జరిగినపుడు ఒక కారుగా చెప్పిన పోలీసులు తర్వాత ఎస్పీ వచ్చిన తర్వాత జగన్ ప్రయాణిస్తున్న కారు అని చెప్పి సెక్షన్లు మార్చినట్టు కోర్టుకు జగన్ న్యాయవాదులు తెలిపారు. కేవలం రాజకీయ కక్ష సాధింపుతో ఈ కేసు నమోదు చేశారనీ జగన్ న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. జగన్ కు సరైన బందోబస్తు ఇవ్వటం లేదని ఈ అంశంపై దాఖలైన 2 పిటిషన్లు హైకోర్టులో



విచారణ దశలో ఉన్నాయని జగన్ న్యాయవాదులు కోర్టుకు చెప్పారు. జగన్ పర్యటనలో 3 కార్లు, 100 మందికి అనుమతి ఇస్తే వందల కార్లు, వేలమందితో పర్యటన జరిపారని ప్రభుత్వం కోర్టు దృష్టికి తెచ్చింది. జగన్ పర్యటనలో ముగ్గురు చనిపోయారని కానీ సింగయ్య మృతిపై మాత్రమే తాము కేసు నమోదు చేశామని కక్ష సాధింపు అయితే ముగ్గురు మృతికి సంబంధించి కేసు నమోదు చేసే వాళ్ళమని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది..

# లడ్డూ కల్తీపై సిట్ నివేదిక

అయితే, ఈ కేసు దర్యాప్తు ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు దర్యాప్తులో బయటపడిన అంశాలు, స్థానిక కోర్టు నుండి హైకోర్టు వరకు కూడా నిందితులు దాఖలు చేసిన పిటిషన్లు, వాటిపైన జరుగుతున్న విచారణ, వాటి పురోగతి తదితర అంశాలను నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. కాగా, తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వాడకం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఇందులో నిజానిజాలను తేల్చేందుకు సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ నేతృత్వంలో సిట్ ఏర్పాటైంది. కల్తీ నెయ్యి సరఫరా చేసిన వ్యవహారంలో నలుగురు కీలక నిందితులను ప్రత్యేక దర్యాప్తు బృందం అరెస్టు చేసింది. ఒక్క టీటీడీకే కాకుండా.. ఇతర దేవాలయాలకు కూడా నకిలీ నెయ్యి సరఫరా చేసినట్లు దర్యాప్తులో తేలింది. టీటీడీ నుంచే నిందితులు దాదాపు 240 కోట్ల వరకు లబ్ది పొందారని వార్తలు వినిపించాయి. నకిలీ నెయ్యి తయారీ, సరఫరాలో భోలేబాబా డైరీదే కీలక పాత్ర అని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.



# విద్యుత్ ఛార్జీలను పెంచే ప్రసక్తి లేదు

సూపర్ ఈసీబీసీ భవనంలో విద్యుత్ ఉద్యోగుల శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని వెల్లడిరచారు. ఈ శిక్షణ కేంద్రం దేశంలోనే గొప్ప గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఏపీ వ్యాప్తంగా విద్యుత్ శాఖలో 180 మందికి కారుణ్య నియామకాలు చేశామని వెల్లడిరచారు. ఏపీలో విద్యుత్ కనెక్షన్ లేని గృహం ఉండకూడదని సీఎం చంద్రబాబు తనను ఆదేశించారని అన్నారు. మారుమూల గిరిజన తండాలకు కూడా విద్యుత్ సౌకర్యం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. విశాఖపట్నం ప్రాంతంలో ఉన్న ప్రజలంటే సీఎం చంద్రబాబుకి అత్యంత ప్రేమ అని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. విద్యుత్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని ప్రభుత్వ సీఎస్‌ను కోరారు. భీమిలి ప్రాంతానికి టీసీఎస్, గూగుల్ ఇలా అనేక ఐటీ కంపెనీలు రానున్నాయని తెలిపారు. హౌసింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నామని అన్నారు. భవిష్యత్తులో యూనిట్ ఛార్జి మరింత తగ్గొచ్చని



చెప్పారు. ఈసీబీసీ భవనం తమ భీమిలి ప్రాంతంలో ఉండటం చాలా అదృష్టమని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# జగన్ కాన్వాయ్ ఢీకొని సింగయ్య మృతి

## విచారణలో భాగంగా జగన్ వాహనాన్ని తనిఖీ చేసిన అధికారులు

గుంటూరు: పల్నాడు జిల్లా రెంటపాళ్లలో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనలో సింగయ్య అనే వృద్ధుడు మాజీ సీఎం కారు కింద నలిగి మృతి చెందిన కేసులో పోలీసులు దర్యాప్తును కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా జగన్ రెడ్డి వాహనాన్ని రవాణా శాఖ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. సింగయ్య మృతిపై ఇప్పటికే నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో జగన్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు జిల్లా పోలీసు కార్యాలయంలో ఉంచారు. ఈ క్రమంలో ఏపీ 40 డీహెచ్ 2349 వాహనం ఫిట్ నెస్‌ను రవాణా శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఎంవీఐ గంగాధర ప్రసాద్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు జరిగాయి. కాగా.. ఇటీవల రెంటపాళ్ల పర్యటనకు జగన్ వచ్చిన సందర్భంగా గుంటూరు ఏటుకూరు బైపాస్ వద్ద జరిగిన ప్రమాదంలో వైసీపీ అధినేత కారు కింద పడి సింగయ్య అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై గుంటూరు నల్లపాటు పీఎస్‌లో కేసు నమోదు అవగా.. ఏ1గా డ్రైవర్ రమణారెడ్డి, ఏ2గా జగన్ మోహన్ రెడ్డి, వైసీపీకి చెందిన సుబ్బారెడ్డి, నాగేశ్వరరెడ్డి, విడుదల రజినీ, పేర్నినాని పేర్లు చేర్చారు. కేసు నమోదు అనంతరం నల్లపాడు పోలీసులు సింగయ్య మృతికి కారణమైన జగన్ ప్రయాణించిన కారును తాడేపల్లికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ఆ కారును గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉంచారు. ఈరోజు గుంటూరుకు చెందిన రవాణా శాఖ అధికారులు.. జగన్ కారు ఫిట్ నెస్‌ను చెక్ చేశారు. ఆర్టీవోకు చెందిన మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ గంగాధర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఓ టీం గుంటూరు ఎస్పీ కార్యాలయానికి వచ్చి జగన్ వాహనాన్ని తనిఖీ చేశారు. వాహనం ఫిట్‌గా ఉన్నట్లు రవాణా శాఖ అధికారులు నిర్ధారణకు వచ్చారు. యితే జగన్ వాహనం విషయంలో గుంటూరు ఎస్పీ రెండు రకాల ప్రకటనలు చేసిన విషయం తెలిసిందే. తొలుత జగన్ పర్యటన రోజు 0001 సఫారీ వాహనం ఢీకొని సింగయ్య మృతిచెందారని ప్రకటించారు. నాలుగు రోజుల తర్వాత జగన్ కారు కిందే పడి సింగయ్య మృతి చెందిన వీడియో బయటకు రావడంతో గుంటూరు ఎస్పీ మరోసారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి జగన్ వాహనం కింద పడే సింగయ్య మృతి చెందినట్లు చెప్పారు. అలాగే ఈ ప్రమాదానికి సంబంధించి డ్రైవర్ రమణారెడ్డి, జగన్‌తో పాటు ఐదుగురిపై కేసు నమోదు చేశారు. దీనిపై




గుంటూరు జిల్లా పోలీసులపై కూడా అనేక విమర్శలు వచ్చిన నేపథ్యంలో.. తదుపరి విచారణలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూడాలని గుంటూరు పోలీసులు భావిస్తున్నారు. మరోవైపు ఏపీ హైకోర్టులో మాజీ సీఎం జగన్‌కు స్వల్ప ఊరట లభించింది. సింగయ్య మృతి ఘటనలో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని హైకోర్ట్‌లో జగన్ క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. దీనిపై ఈరోజు హైకోర్టులో విచారణకు రాగా.. జగన్ తరపున న్యాయవాదులు వాదనలు వినిపించారు. అయితే కేసు విచారణను జూలై 1కి (మంగళవారం)కు వాయిదా వేసింది కోర్టు. అప్పటి వరకు ఎటువంటి తొందర పాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

## దీపావళి నాటికి టిడ్కో ఇళ్ల అప్పగింత

చేస్తామని పేర్కొన్నారు. కాగా, ఇప్పటికే టిడ్కో ద్వారా నిర్మించిన ఇళ్లను అప్పగించే పనులు వేగవంతం చేసేందుకు సహకరించాలని ఇప్పటికే బ్యాంకర్లను మంత్రి నారాయణ కోరిన విషయం విదితమే.. బుధవారం ఏడీసీఎల్ భవనంలో బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన.. పీఎంఏవై పథకం విజయవంతానికి బ్యాంకర్లు కీలక పాత్ర పోషించాలని కోరారు. ఇక, దీపావళి నాటికి ఇళ్లను పూర్తి చేయడానికి పెండిరగ్ నిధులను విడుదల చేయాలని, కొత్త రుణాలను అందించడంలోనూ ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేసిన విషయం విదితమే..

## వ్యక్తిగతంగా జూలై11న హాజరు కండి

హాజరుకు ఆదేశించింది. అయితే, ఎయిడెడ్ విద్యా సంస్థలలో ఏళ్ల తరబడి నిలిచి పోయిన నియమకాల విషయంలో విద్యాసంస్థలు దాఖలు చేసిన పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరిగింది.. పాఠశాలలలో నియామకాలు చేపట్టాల్సిందిగా మార్గదర్శకాలతో కూడిన ఉత్తర్వులను గతంలోనే జారీ చేసింది న్యాయస్థానం.. అయితే, ఈ ఉత్తర్వులను విద్యాశాఖ అమలు చేయని కారణంగా పాఠశాల యాజమాన్యాలు కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు.. విచారణ జరిపిన హైకోర్టు విద్యాశాఖ కమిషనర్ విజయ రామరాజు ఆదేశాలు జారీ చేసింది.. జులై 11వ తేదీన హైకోర్టు ముందు వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశాలు ఇచ్చింది..

## కన్యాకుమారిలో కుండపోత వర్షం

చెన్నై : తమిళనాడు కన్యాకుమారి జిల్లాలో గురువారం రాత్రి నుంచి కుండపోతగా కురిసిన వర్షానికి జనజీవనం స్తంభించింది. మీనాక్షిపురం రోడ్డు, కోట్టార్ రోడ్డు, అసంబు రోడ్డు తదితర రహదారులలో మోకాలి లోతున నీరు ప్రవహించింది. విద్యార్థులు గొడుగులు పట్టుకుని వెళ్లారు. సుశీంద్రం, అంజుగ్రామం, మయిలాడి, కొట్టారమ్ తదితర ప్రాంతాల్లోనూ చెదురుముదురుగా వర్షాలు కురిశాయి. కాళికేశం, గిరిప్పారై ప్రాంతాల్లో వరద పరిస్థితులు చోటుచేసుకున్నాయి. పేచ్చిపారై, పెరుంజాని, సిత్రారు జలాశయాల పరివాహక ప్రాంతాల్లోనూ భారీగా వర్షాలు కురిశాయి. పేచ్చిపారై డ్యాంలో గురువారం ఉదయం నీటిమట్టం 44.21 అడుగులకు చేరింది. డ్యాంలో సెకనుకు 1285 ఘనపుటడుగుల జలాలు ప్రవేశిస్తున్నాయి. డ్యాం నుంచి సెకను 753 ఘనపుటడుగుల చొప్పున దిగువకు వదులుతున్నారు. పెరుంజాని డ్యాంలోను నీటిమట్టం 69.45 అడుగులకు పెరిగింది. డ్యాంలోకి సెకనుకు 900 ఘనపుటడుగుల చొప్పున జలాలు ప్రవేశిస్తున్నాయి. ఈ వర్షాల వల్ల కాళికేశం, గిరిప్పారై, తడిరగారోహణం ప్రాంతాల్లోని రబ్బరు తోటల్లో అడుగులోతున నీరు ప్రవహిస్తోంది. దీనితో రబ్బరు కోత పనులు ఆగిపోయాయి.

## ఖమేనీని అంతమొందించాలని అనుకున్నాం

సాగిన యుద్ధానికి తెపడిరది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారాయి. అయితే, ఈ యుద్ధంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అంతమొందించాలనుకున్నట్లు ఇజ్రాయెల్ తాజాగా ప్రకటించింది. అయన కోసం తీవ్రంగా గాలించినట్లు తెలిపింది. అయితే, ఖమేనీ అత్యంత సురక్షితమైన బంగర్‌లోకి వెళ్లిపోవడంతో ఆ ప్రయత్నం విఫలమైనట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ తాజాగా తెలిపారు. ఓ పబ్లిక్ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కాట్జ్ మాట్లాడుతూ.. 'ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అంతం చేయాలనుకున్నాం. ఇందుకోసం తీవ్రంగా ప్రయత్నాలు చేశాం. కానీ, అతను అత్యంత సురక్షితమైన ప్రాంతానికి వెళ్లిపోవడంతో మా కార్యాచరణకు అవకాశం లేకుండాపోయింది. ఆయన మాకు అందుబాటులో ఉండి ఉంటే.. బయటకు తెచ్చే వాళ్లం. ఖమేనీ కోసం తీవ్రంగా గాలించాం' అని కాట్జ్ పేర్కొన్నారు.

# నిన్న జూరాల..నేడు మంజీర

పక్కనపెట్టడం క్షమించరాని నేరం. మేడిగడ్డ బ్యారేజీ వద్ద కూడా చరిత్రలో లేనంత వరద రావడంతో రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చిన తరహాలోనే, ఇప్పుడు మంజీరాపై కూడా వరద ఒత్తిడి పెరిగి దిగువ భాగంలో పిల్లర్లకు పగుళ్లు రావడం, ఆఫ్రాన్ కొట్టుకుపోవడం, స్పిల్ వేలోని భాగాలు కూడా దెబ్బతిన్నట్టు ఎన్డీఎస్ఏ నివేదిక గుర్తించినా ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడకపోవడం మరో దుర్మార్గం అని కేటీఆర్ మండిపడ్డారు. నిన్నటిదాకా ఎన్డీఎస్ఏ నివేదిక చెప్పినా మేడిగడ్డ బ్యారేజీని రిపేర్ చేయక పోవడం, నేడు ఎస్డీఎస్ఓ నివేదిక అందినప్పటికీ మంజీరా బ్యారేజీ మరమ్మత్తులు చేపట్టకపోవడం.. ఈ కాంగ్రెస్ సర్కారు అలసత్వానికే కాదు.. దుర్మార్గపు వైఖరికి ప్రత్యక్ష నిదర్శనం అని నిప్పులు చెరిగారు కేటీఆర్. రానున్న రోజుల్లో పైనుంచి మంజీరాలో వరద ఉధృతి పెరిగితే మరింత కోతకు గురై చివరికి డ్యామ్‌ను కూడా ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి తలెత్తవచ్చని నిపుణులు అంచనా వేస్తున్న క్రమంలో ఇకనైనా ఈ చిల్లర రాజకీయాలు మాని అటు మేడిగడ్డ బ్యారేజీని, ఇటు మంజీరా బ్యారేజీని వెంటనే రిపేర్ చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై, కాంగ్రెస్ సర్కారుపై ఉందని కేటీఆర్ అన్నారు. పరిపాలన చేతకాక కేవలం రాజకీయ కక్షసాధింపులతో కాలం వెల్లదీస్తున్న ఈ ముఖ్యమంత్రి మంజీరా, మేడిగడ్డ వంటి తాగు సాగునీటి బ్యారేజీలను రిపేర్లు చేయకుండా వదిలేస్తే, సీఎం రేవంత్‌ను, కాంగ్రెస్ సర్కారును చరిత్ర ఎప్పటికీ క్షమించదు అని కేటీఆర్ హెచ్చరించారు. చివరకు జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు.

# సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకం

సీఎం రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారని మండిపడ్డారు. 2016 ఎజెండా మినిట్స్‌పై రేవంత్ రెడ్డితో చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. ఇరు రాష్ట్రాలు కూర్చుని ప్రణాళికలు సిద్ధం చేసుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని.. తెలంగాణకు ఆమోదయోగ్యం లేకుంటే ఒప్పుకునేది లేదని 2016 మీటింగ్‌లో ఆయన చెప్పారని గుర్తుచేశారు. బనకచర్లపై కేంద్ర జలశక్తి మీటింగ్‌లో ప్రభుత్వం తెలంగాణ వాదనను గట్టిగా వినిపించాలని డిమాండ్ చేశారు. విషయం లేకనే.. సీఎం రేవంత్ రెడ్డి బూతులు ఎత్తుకున్నారని వ్యాఖ్యలు చేశారు. బేసిన్‌కు బాసిన్‌కు తేడా తెలియని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే ఎంపీల మీటింగ్ ఏర్పాటు చేశారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బనకచర్ల కార్పోరేషన్ ఏర్పడలేదని, టెండర్లు పిలివలేదని చెప్పుకొచ్చారు.చేతులు కాలినాక.. ఆకులు పట్టుకున్న చందంగా బీజేపీ తీరుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు నష్టం జరగకముందే బనకచర్లను ఆపేలా.. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బనకచర్లపై రైతులతో కలిసి సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. మంజీర డ్యాం ఆప్రాన్ వరద దాటికి కొట్టుకుపోగా, పియ్యర్స్‌ల్లో పగులు వచ్చాయి. రేవంత్ రెడ్డి! ఇప్పటికైనా కళ్లు తెరువు. తెలంగాణకు ప్రాణాధారం అయిన సాగునీటి రంగాన్ని నీ రాజకీయ అజెండాలకు బలి చేయకు. మేడిగడ్డపై దుష్ప్రచారం ఆపేసి, ఇకనైనా ప్రాజెక్టుల నిర్వహణపై దృష్టి పెట్టు. తెలంగాణ ప్రజలు నీ రోత మాటలతో పాటు, నీ చేతగాని తనాన్ని గమనిస్తున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# పర్యాటక అభివృద్ధితో స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధన

అమరావతి: రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధిని 20 శాతానికి తీసుకెళ్లి.. సీఎం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను నెరవేరుస్తామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ రంగం ద్వారా యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు. శుక్రవారం విజయవాడలో జీఎఫ్ఎస్టీ టూరిజం కాంక్లేవ్‌లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో పర్యాటక రంగం పూర్తి నిరాదరణకు గురైందని విమర్శించారు. గత ప్రభుత్వ విషాద ఛాయలు మళ్లీ పునరావృతం కాకుండా చేస్తామని తెలిపారు. ఈ రంగంలో ఆకాశమే హద్దు – అవకాశాలు వదలొద్దు అన్న సీఎం సూచనలతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ప్రైవేటు రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులకు అవకాశం ఉన్న రంగమన్నారు. 974 కిలోమీటర్ల పొడవైన సముద్ర తీరం పర్యాటకాభివృద్ధికి అద్భుత అవకాశమని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. 2029కి 25 మిలియన్ ఉద్యోగాలు సృష్టించాలని... 2.42 లక్షల కోట్లు పర్యాటకం ద్వారా దేశానికి వస్తోందని కేంద్ర పర్యాటకశాఖ కార్యదర్శి సుమన్ బిల్లా తెలిపారు. పర్యాటక రంగంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. 75 కొత్త విమానాశ్రయాలు దేశంలో నిర్మితం అయ్యాయని.. ఇండిగో, టాటాల సంస్థలే 1000కి పైగా విమానాలు నడుపుతున్నాయని చెప్పారు. మనం ఇంకా 5 శాతంగానే పర్యాటకం ఉండడానికి కారణాలు ఏమిటన్నది విశ్లేషించుకోవాలని అన్నారు. దేశంలో 250 కోట్ల మంది ప్రయాణాలు చేస్తున్నారని.. అందులో 47 కోట్ల మంది హోటళ్లు, షాపింగ్ కోసం పర్యాటకానికి వస్తున్నారని చెప్పారు. ఈ సంఖ్య పెద్దదే అయినా ఇంకా పెంచుకోవాల్సి ఉందన్నారు. ర్యాటక ప్రాజెక్టు పెట్టాలంటే మన దేశంలో 56 లైసెన్సులు తీసుకోవాల్సి ఉంటోందని.. ప్రతీ లైసెన్సుకు 60 రోజుల సమయం పడుతోందన్నారు. సింగపూర్‌లో కేవలం 25 లైసెన్సులు రెండు వారాలు మాత్రమే పడుతోందని... లైసెన్సుల జారీ వేగం పెరగాలని అభిప్రాయపడ్డారు. ఏపీ పర్యాటక పాలసీ పెట్టుబడులను ఆకర్షించేలా ఉందని... రాష్ట్రానికి చాలా ప్రకృతి వనరులు ఉన్నాయన్నారు. తిరుపతి లాంటి చోట్ల 10 వేలకు పైగా బ్రాండెడ్ హోటల్ రూములు అవసరం ఉంటే ప్రస్తుతం ఇవి వెయ్యిలోపే ఉన్నాయని అన్నారు. కనీసం 3 – 4 రోజుల పాటు పర్యాటక ప్రాంతాల్లో ఉండేలా ఏర్పాట్లు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. తిరుపతి లాంటి ప్రాంతాలు ఏపీలో చాలా ఉన్నాయని.. బౌద్ధ క్షేత్రాలు, ఎకో టూరిజం, బీచ్‌లు ఉన్నాయని, కోనసీమ, అరకు, పాపికొండలు లాంటి ప్రాంతాలను చాలా అభివృద్ధి చేయాల్సి ఉందని సుమన్ బిల్లా పేర్కొన్నారు.

# కోల్‌కతాలో మరో దారుణ ఘటన

కోల్‌కతా: ఈనెల 25 రాత్రి ఓ విద్యార్థినిని కొందరు వ్యక్తులు బలవంతంగా సెక్యూరిటీ సిబ్బంది గదిలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. మరుసటిరోజు దీనిపై కేసు నమోదవడంతో.. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారిలో ఇద్దరు సిబ్బంది కాగా మరొకరు పూర్వ విద్యార్థి అని గుర్తించారు. బాధితురాలికి ప్రాథమిక చికిత్స అందించి, పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై భాజపా నేత అమిత్ మాలవీయా స్పందించారు. ఈ దారుణాన్ని ఖండిరచిన ఆయన.. రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. 'ఘోరం. లా విద్యార్థినిపై కాలేజీలో సామూహిక అత్యాచారం జరిగింది. నిందితుల్లో ఒక పూర్వ విద్యార్థితో పాటు ఇద్దరు సిబ్బంది కూడా ఉన్నారు. ఆశ్చర్యకరమైన విషయ మేమంటే.. టీఎంసీ పార్టీకి చెందిన ఓ సభ్యుడు కూడా ఇందులో ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్జీకర్ భయానక ఘటనను మరవకముందే మరో ఘటన చోటుచేసుకుంది. పశ్చిమబెంగాల్‌లో ఇలాంటి దారుణాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. సీఎం మమతా బెనర్జీ పాలనలో ఇక్కడి మహిళలకు భద్రత లేకుండా పోయింది. అత్యాచారం ఇక్కడ నిత్యకృత్యంగా మారింది. బాధితురాలికి, ఆమె కుటుంబసభ్యులకు భాజపా అండగా ఉంటుంది. ప్రతి నిందితుడికి శిక్ష పడేవరకు ఊరుకోం' అని ఆయన ఎక్స్‌లో రాసుకొచ్చారు.

# చంద్రబాబు విజినరీ లీడర్

విశాఖపట్నం: దక్షిణ భారతదేశంలో బీజేపీ కూటమి ప్రభంజనం సృష్టిస్తుందని ధీమా వ్యక్తం చేశారు బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై బెంగళూరు సౌత్ నియోజకవర్గ పార్లమెంట్ సభ్యుడు తేజస్వి సూర్య ప్రశంసల వర్షం కురిపించారు. చంద్రబాబు విజనరీ లీడర్...బాబు విజనరీపై దేశ విదేశాల్లో ప్రశంసల జల్లు కురుస్తోందని కొనియాడారు. శుక్రవారం ఎంపీ తేజస్వి సూర్య విశాఖపట్నంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే కర్ణాటకలో కాంగ్రెస్‌ని సొంత ఎమ్మెల్యేలే విమర్శిస్తున్నారని బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య ఎద్దేవా చేశారు. 2026 తమిళనాడు ఎన్నికల్లో కూడా బీజేపీ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2026లో బీజేపీకి దక్షిణ భారత్‌లో ఒక గొప్ప సమయం రాబోతుందని ఆకాక్షించారు. త్వరలో కేరళలో కూడా బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గడిచిన ఐదేళ్లలో అవినీతి, అరాచక పాలనను ఏపీ ప్రజలు చూశారని విమర్శించారు. అందుకే ఒక సమర్థవంతమైన, సుస్థిర కూటమికి అద్భుత మెజార్టీని ప్రజలు ఇచ్చారని బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య పేర్కొన్నారు.

## Unity Small Finance Bank Limited

నమోదిత కార్యాలయము : బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూ ఢిల్లీ-110057
కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి-400098

**డిమాండ్ నోటీస్ సెక్షన్ 13(2) క్రింద.** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (రూల్స్) లోని నిబంధనల క్రింద.

రూల్ 3తో చదవుబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (బ్యాంక్)** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీత(ల)ను నోటీసు(ల)లో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కొన్ని నోటీసు(లు) పోస్టల్ రిమార్క్స్ ప్రకారం అందజేచబడలేదు, అందువలన సదరు నోటీసు(ల)ను సర్వీసు యొక్క ప్రత్యామ్నాయ విధానము అనగా వార్తా పత్రికలలో ప్రచురించడం ద్వారా రుణగ్రహీత(ల)కు అందజేయబడుతుంది.

| 1 రుణగ్రహీత(లు) పేరు & రుణ ఖాతా వివరాలు | డిమాండ్ నోటీసు తేదీ: |
|---|---|
| 1. లూనార్ సేఫ్టీ పిన్స్ (రుణగ్రహీత) 2. మహమ్మద్ అర్షద్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. రిజ్వానా పరవీన్ (సహ-రుణగ్రహీత) ఎన్‌పిఎ తేదీ: 02/06/2025 మంజూరు తేదీ: 31/03/2022 రుణ ఖాతా నెం. సంఖ్య: CFSLHYD-LOAN000005002571 రుణం మొత్తం: రూ. 2542849/- | 11/06/2025 డిస్పాచ్ తేదీ: 14/06/2025 మొత్తం: 06/06/2025 నాటికి రూ. 23,24,904.04 మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసి, మైలార్‌దేవ్‌పల్లి గ్రామం, అన్సారి రోడ్డు వద్ద ఉన్న 1080 చ.అ.ల ఎ.సి.సి. కట్టుబడి ప్రదేశముతో 120.00 చ.గ.ల విస్తీర్ణము గల సర్వే నెం. 134/20లోని ప్లాట్ నెం. 90లోని భాగములో జీహెచ్ఎంసి నెం. 8-14-96 (పిటిఐఎన్ నం. ...

సెక్యూర్డ్ ఆస్తులు: ఎస్.ఆర్.ఓ. మహేశ్వరం క్రింద రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, గంగారం రెవెన్యూ గ్రామం & గ్రామ పంచాయతీ, గంగారం తాండ గ్రామం వద్ద ఉన్న 450.00 చ.అ.ల ఎ.సి.సి. రూఫింగ్ ప్లింత్ ఏరియా కలిగిన 90.00 చ.గ.ల విస్తీర్ణము గల ఇంటి నెం. 4-69ఎఫ్/భాగం, (పిటిఐఎన్ నం. 32777200107) గల గృహం యావదాస్తి. సరిహద్దులు (తనఖా/అమ్మకపు పత్రం ప్రకారం): తూర్పు: రోడ్డు, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: శంకర్ ఇల్లు, దక్షిణం: సుశీల & శంకర్ ఇల్లు.

(60) రోజులలో పైన తెలిపిన బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనట్లయితే, సదరు చట్టములోని నిబంధనల క్రింద పై సెక్యూర్డ్ ఆస్తులను అమలు చేయుటకు దిగువసంతకందారు ముందుకు సాగెదరు. చట్టములోని సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం, లీజు లేదా ఇతరత్ర రూపములో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులలో దేనినైనా బదిలీచేయుట లేదా విక్రయించుట నుండి మీరు నిషేధించబడినారు. ఈ నిబంధనను ఉల్లంఘించినచో చట్టం క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీస్ కాపీ రుణగ్రహీత(లు) కోరినట్లయితే దిగువంతకందారు వద్ద లభ్యమగును, వాటిని ఏదేని పని దినమున వద్ద కార్యాలయ వేళలల్లో దిగువ సంతకందారు నుండి సేకరించుకోవచ్చును.

ప్రదేశం: తెలంగాణ
తేదీ: 28.06.2025

సం/- అధీకృత అధికారి.
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# మాదిగ ఆత్మీయ సమ్మేళనం వాల్ పోస్టర్‌ను విడుదల చేసిన మాదిగ నాయకులు

**జమ్మికుంట, జూన్ 27 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో మాదిగ ఆత్మీయ సమ్మేళనం వాల్ పోస్టర్ ను మాదిగ సంఘం నాయకులు అంబాల రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన జమ్మికుంట వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం చేతుల మీదుగా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాదిగ సంఘం నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ మాదిగ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట ఇల్లందకుంట వీణవంక మాదిగ కుటుంబ సభ్యులు మేధావులు ప్రజాప్రతినిధులు సోదర సోదరీమణులు విద్యార్థులు కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున వచ్చి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘము నాయకులు ఆకనపల్లి భద్రయ్య పాతకాల ప్రవీణ్ లింగంపల్లి అన్వేష్ మోరే ప్రశాంత్ ఇమ్మడి రాజు రాచపల్లి రాజ్ కుమార్ సప్పి రజినీకార్ మారపల్లి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## సంపాదకీయం

### ప్రజల ఎజెండాను
# విస్మరిస్తున్న పాలకులు !

ప్రజల ఆకాంక్షలకోసం పోరాడుతాం...ప్రజల సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేస్తామని ఏర్పడ్డ ప్రాంతీయ పార్టీలు లక్ష్యాలను విస్మరించాయి. అధికారం రాకముందు ఒకలా, వచ్చిన తరవాత మరోలా వ్యవహరించి ప్రజలకు గుదిబండగా మారాయి. అధికారాన్ని కుటుంబ వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీతంగా అవినీతికి పాల్పడ్డాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళ్లుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల అవినీతి వ్యవహారాలే అని చెప్పు కోవాల్సిందే. ఈ క్రమంలో బిజెపి తన విధానాలు మార్చుకుంటే తప్ప మరింతగా నిలబడలేదు. ప్రజల్లో ఆందరణ పొందలేదు. ఉమ్మడి ఎపిలో బిఆర్ఎస్, వైకాపాలు ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపాయి. కానీ అప్పులు చేసి రాష్ట్రాలను కుప్ప చేసి వెళ్లాయి. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ కూడా అప్పులపైనే కాలం వెళ్లదీస్తోంది. అప్పులు చేయకుండా ముందుకు అడుగు వేయలేని దుస్థితిలో రాష్ట్రాలు ఉన్నాయి. ఉచిత పథకాలు, పందేరాలతో రోజురోజుకు ఆర్థిక వ్యవస్థ క్షీణిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇదే పాలనగా, ఇదే అభివృద్ధిగా చూపుతున్నారు. మోడీ అవినీతి పాలన అంటూ బిజెపి ప్రచారం చేసుకుంటున్నా...ప్రజలకు ఒనగూరుతున్న ప్రయోజనాలు కానరావడం లేదు. నిత్యావసర ధరలు, నిరుద్యోగంపై చర్చించే దమ్ము లేదు. ఎన్‌డిఎ భాగస్వామ్య పార్టీలు ఇప్పుడు బలపడ్డా వారు కూడా మోడీ భజనలో తరించిపోతున్నారు. చంద్రబాబు, నితీశ్ కుమార్ ఈ కోవలోకి చెందినవారుగా చూడాలి. ఇకపోతే మోడీ తీసుకున్న కాంగ్రెస్ ముక్త భారత్ నినాదాం పేలవంగా మారింది. ప్రజలు మోడీ పిలుపునకు పెద్దగా స్పందించడం లేదు. ఎమర్జెన్సీ గురించి ఇంకా మాట్లాడాల్సిన అవసరం లేదు. అయితే ఆనాటి చీకటి రోజులు అంటూ ఉపన్యాసాలు గుప్పిస్తున్నారు. అందుకే మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ వైపు కొందరు మొగ్గు చూపారు. దీంతో ఆ పార్టీ బలమైన విపక్షంగా ఎదగింది. పథకాలు, ప్రజల ప్రయోజనాలు పట్టించుకుంటే కాంగ్రెస్ ఎదిగే అవకాశం లేకుండా పోయేది. కేవలం మోడీ హామీలు నినాదాలుగా మారుతున్నాయి. విధానాలు అటకెక్కుతున్నాయి. బిజెపి కన్నా కాంగ్రెస్ మేలన్న వాదన మెల్లగా బలోపేతం కావడానికి పరిస్తితులే కారణమని గుర్తించాలి. ఎన్‌డిఎ మిత్రపక్షాల అండతో మోడీ గద్దెనెక్కారు. అయినా మోడీ తన విధానాలు మార్చుకోవడం లేదు. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలు తేడా వస్తే మోడీని గద్దె దింపడానికి వెనకాడరని గుర్తించాలి. చంద్రబాబు గతంలో అలిగి కాంగ్రెస్ జెండా పట్టుకున్నారు. ఇలాంటి ఉదాహరణలు చాలా ఉన్నాయి. అందువల్ల మోడీ క్షేత్రస్థాయి సమస్యలపై దృష్టి సారించాలి. ఉదాహరణకు హైదరాబాద్ మెట్రో విస్తరణ, కంటోన్మెంట్‌లో రోడ్ల విస్తరణ వంటి విషయాల్లో ప్రజల అవసరాలను చూడాలి. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని ప్రజల సమస్యలను విస్మరిస్తే బిజెపికి కీడు జరగగలదు. స్థాని క బిజెపి నేతలు కూడా అభివృద్ధికి సంబంధించి పనుల విషయంలో కీలకంగా ఉండాలి. కేవలం డబుల్ ఇంజిన్ సర్కారే శరణ్యమని కబుర్లు చెప్పడం మానుకోవాలి. మరోవైపు ప్రాంతీయ పార్టీలకు దర్యాప్తు సంస్థల పనితీరు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. కేజ్రీవాల్ తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్న వేళ గుజరాత్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఓ స్థానం గెలవడం ఆశ్చర్యం కలిగించక మానదు. ప్రస్తు పరిస్థితుల్లో ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. లేదా ప్రాంతీయ పార్టీలన్నీ కాంగ్రెస్ గొడుగు కిందకు చేరి బలంగా మారుతాయి. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్ లో టిడిపి, జనసేన కారణంగగా బిజెపి నిలదొక్కుకో గలిగింది. సొంతంగా ఇప్పుడు పోటీ చేసినా ఆ పార్టీకి ఒక్కసీటు కూడా రాదు. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారే మోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్‌ను దెబ్బతీసారు. ఈ క్రమంలో ప్రజలకు మేలు చేసే విధంగా పాలనా తీరు మారాల్సి ఉంది. ప్రంతీయ పార్టీలకయినా, కాంగ్రెస్, బిజెపిలకయినా ఇదే వర్తిస్తుంది. ఇది గమనించని రోజు ఏ పార్టీ అయినా ప్రజాగ్రహానికి గురికాక తప్పదు.

### అన్నపూర్ణ క్యాంటీన్...
# బిఆర్ఎస్ పథకమా ?

- ఇప్పుడు ఇందిర పేరును పెట్టడంలో ఆంతర్యం
- కాంగ్రెస్ తీరుపై సర్వత్రా విమర్శలు




**హైదరాబాద్ :** ప్రజలకు ఏం చేస్తే మేలు జరు గుతుందో అన్న ఆలోచన మాని పేర్లను మార్చే పనిలో పాలకులు పడ్డారు. గతంలో ఎపిలో ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరును వైఎస్ రాజశేఖర్ రెడ్డి యూనివర్సిటీ జగన్ మార్చారు. కడను వైఎస్ఆర్‌గా మార్చారు. ఇప్పుడు తెలం గాణలో అవసరం లేకున్నా కొన్న పేర్లు మార్చ డంపై ప్రజలు ఛీదరించుకుం టున్నారు. హైద రాబాద్ నగరంలోని రూ.5 అన్నపూర్ణ భోజన కేంద్రాలకు త్వరలోనే కొత్త రూపు రాబోతోంది. జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఇటీవల తీసుకున్న కీలక నిర్ణయం మేరకు, ఇవి ఇకపై 'ఇందిరా క్యాంటీన్లు'గా పిలుస్తారు. అన్నపూర్ణ అన్నది ఎంతోమంచి పేరు. దీనిని తొలగించి ఇందిర అని తగిలిం చడం బుద్ధి తక్కువ పని తప్ప మరోటి కాదు. ఇలా మర్చామని ఎవరూ కోరలేదు. కెబిఆర్ పార్క పేరును మార్చాలని ఎప్పటినుంచో డిమాండ్ ఉంది. దానిని పట్టించుకోలేదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో, ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సమయంలో ఈ భోజన కేంద్రాలు ప్రారంభమయ్యాయి. అప్పటినుంచి 'అన్నపూర్ణ' పేరుతో ప్రజలకు వినియోగంలో ఉన్నాయి. అప్పుడున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే. తర్వాత వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ కేంద్రాల సంఖ్యను విస్తరించినప్పటికీ, పేరును మాత్రం మార్పు చేయలేదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం, ఈ కేంద్రాలకు ఇందిరా గాంధీ పేరిట 'ఇందిరా క్యాంటీన్లు'గా పునర్నామకరణ చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం మధ్యాహ్న భోజనానికి మాత్రమే ఈ కేంద్రాలు సేవలందిస్తున్నాయి. త్వరలోనే ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను కూడా రూ.5కే అందించేలా చర్యలు చేపడుతున్నారు. భోజన కేంద్రాల మెనూనూ తిరిగి డిజైన్ చేస్తున్నారు. ప్రతి ప్లేట్‌లో 400 గ్రాముల అన్నం, 120 గ్రాముల సాంబార్, 100 గ్రాముల కూరగాయ కూర, 15 గ్రాముల ఊరగాయను సమతుల్యంగా చేర్చేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇకపై ఈ కేంద్రాలను తాత్కాలిక షెడ్‌ల నుంచి శాశ్వత కట్టడాలుగా మార్చే పనులు చేపట్టనున్నారు. ప్రస్తుతం చాలా కేంద్రాలు తుప్పుపట్టిన షెడ్‌ల్లో, శిథిలావస్థలో ఉన్న గదుల్లో నిర్వహించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ ఒక కమిటీని ఏర్పాటు చేసి నివేదిక తీసుకుంది. అందులో పేర్కొన్న సూచనల ఆధారంగా పునః నిర్మాణ చర్యలు చేపట్టనున్నారు. భవిష్యత్తులో కొత్త క్యాంటీన్లను కూడా ప్రారంభించాలన్న ఆలోచనతో ఉంది. ఇప్పటివరకు ఈ అన్నపూర్ణ కేంద్రాల ద్వారా దాదాపు 10 కోట్ల భోజనాలు పేదలకు అందించినట్లు అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో ఆకలితో ఉన్న ప్రజలకు ఈ క్యాంటీన్లు పెద్ద ఆశ్రయంగా నిలిచినట్లు గుర్తు చేశారు. అయితే హఠాత్తుగా పేరు మార్చాలన్న తీరు మాత్రం విమర్శలకు గురవుతోంది. ఇదో పనికిమాలిన చర్యగానే అందరూ ఖండించాలి.

### బీమా చైతన్యం...
# భవితకు ఆత్మ విశ్వాసం

ప్రతి సంవత్సరం జూన్ 28న నేషనల్ ఇన్సూరెన్స్ అవేర్‌నెస్ డేను పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా బీమా రంగంపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి. ఈ ప్రత్యేక దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం ప్రజల్లో బీమా యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పడం, భవిష్యత్తు ఆర్థిక భద్రత కోసం బీమా అవసరాన్ని తెలియ జేయడం. అనిశ్చితతలతో నిండిన ఆధునిక జీవన విధానంలో బీమా ఒక ఆర్థిక సాధనంగా కాకుండా, కుటుంబాన్ని కాపాడే రక్షణ కవచంగా, మనసుకు భరోసానిచ్చే ఆశాజ్యోతిగా మారింది. బీమా అనేది భవిష్యత్తులో సంభవించే నష్టాలను, ప్రమాదాలను ఎదుర్కొనడానికి ఆర్థిక భద్రతను కల్పించే విధానము. బీమా పాలసీ తీసుకున్న వ్యక్తి నిర్దిష్టమైన మొత్తం ప్రీమియంగా చెల్లిస్తే, ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ఒప్పందంలోని నిబంధనల ప్రకారం బీమా సంస్థ ఆర్థిక పరిహారం అందిస్తుంది. ఇది వ్యక్తిగత స్థాయిలోనే కాదు, కుటుంబం, వ్యవసాయం, వాహనం, ఆస్తి వంటి అనేక రంగాల్లో రక్షణ కల్పిస్తుంది. ఒకవేళ ఆర్థిక నష్టం జరిగినా, అది వ్యక్తి జీవన ప్రమాణాన్ని పూర్తిగా కూల్చి వేయకుండా అడ్డుకుంటుంది. బీమాపై సరైన అవగాహన లేని ప్రజల శాతం భారత దేశంలో ఇంకా అధికంగానే ఉంది. కొందరికి ఇది అవసరం లేదనిపిస్తుంది, మరికొందరికి ఖర్చు లాగా అనిపిస్తుంది. కొంతమంది బీమా పాలసీ తీసుకున్నా, దాని ప్రయోజనాలు ఎలా పొందాలో తెలియదు. ఈ నేపథ్యంలో బీమా అవగాహన దినోత్సవం అత్యంత ప్రాధాన్యంతో కూడుకున్నదిగా నిలుస్తోంది. ఈ రోజును పురస్కరించుకుని ప్రజలకు బీమా రకాలు, వాటి ప్రయోజనాలు, ఎలా దరఖాస్తు చేసుకోవాలో, ఎలా నష్టపరిహారం పొందాలో వంటి అంశాలపై వివరంగా తెలియ జేయడం జరుగుతుంది. మన జీవితాల్లో అనేక అప్రమత్తతలు ఉండవలసిన అవసరం ఉంది. అనారోగ్యం, ప్రమాదం, పంట నష్టం, వాహన ప్రమాదం, ప్రకృతి విపత్తులు వంటి అనేక సంఘటనలు మనకు ఎదురవుతుంటాయి. ఇవి వచ్చినప్పుడు పెద్ద మొత్తంలో ఆర్థిక భారం ఎదురవుతుంది. అలాంటి సమయంలో బీమా ఉండటం వల్ల ఆ భారాన్ని స్వల్పంగా చేయవచ్చు. ఉదాహరణకు, ఓ చిన్న ఆరోగ్య సమస్యకు ఆసుపత్రి ఖర్చు లక్షల్లో చేరుతున్న తరుణంలో ఆరోగ్య బీమా ఉండటం ఎంతో ఉపశమనంగా మారుతుంది. అలాగే, కుటుంబ పోషకుడు అకస్మాత్తుగా మృతి చెందితే జీవిత బీమా వల్ల కుటుంబానికి ఆర్థికంగా



కుంగిపోకుండా ముందుకు సాగేందుకు తోడ్పడుతుంది. బీమా సేవల పరిధి రోజు రోజుకూ విస్తరిస్తున్నప్పటికీ, అందుబాటులో ఉన్న అన్ని రకాల బీమాలను ప్రజలు తెలుసుకోవడం ముఖ్యం. జీవిత బీమా, ఆరోగ్య బీమా, వాహన బీమా, గృహ బీమా, ప్రయాణ బీమా, పంట బీమా వంటి అనేక బీమా రకాలున్నాయి. ప్రతి ఒక్కటి ప్రత్యేక అవసరాలను తీర్చేందుకు రూపొందించ బడ్డది. ప్రతి వ్యక్తి తన అవసరాన్ని బట్టి సరైన పాలసీ ఎంచుకోవాలి. ఇది కేవలం బీమా సంస్థల పక్కనుండి వెళ్లిపోవడం కాదుబీ భవిష్యత్తు కోసం ముందస్తుగా వేసే భద్రతా అడుగు. బీమా రంగం భారత దేశంలో రెండు శతాబ్దాలకు పైగా చరిత్ర కలిగి ఉంది. 1818లో ప్రారంభమైన ఈ రంగం 1956లో జీవ సంస్థలన్నింటినీ ఏకీకృతంగా "భారత జీవిత బీమా సంస్థ"గా కలపడం ద్వారా పునర్ వ్యవస్థీకృతమైంది. 1999లో బీమా నియంత్రణ అభివృద్ధి సంస్థ ఏర్పడి, ప్రైవేటు సంస్థలకు అవకాశం కల్పించడంతో బీమా మరింత విస్తృతమైంది. ప్రస్తుతం భారత జీవ బీమా సంస్థ, హెచ్.డి.ఎఫ్.సీ జీవ బీమా, ఎస్.బి.ఐ జీవ బీమా, ఐ.సి.ఐ.సి.ఐ ప్రమాద బీమా, న్యూ ఇండియా అష్యూరెన్స్ వంటి సంస్థలు ప్రజలకు విశ్వసనీయంగా సేవలందిస్తున్నాయి. ప్రభుత్వం కూడా సామాన్యులకు బీమా అందుబాటులో ఉండేలా అనేక ప్రజా పథకాలను అమలు చేస్తోంది. అందులో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకం, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలు ప్రజలకు తక్కువ ఖర్చుతో గరిష్ట ప్రయోజనం అందించేలా రూపొందించ బడ్డాయి. ఇవి ప్రత్యేకించి నిరుపేదలకు, అసంఘటిత రంగాల్లో పనిచేసే వారికి, గ్రామీణ జనాభాకు అండగా నిలుస్తున్నాయి. ఇన్నాళ్లు సంప్రదాయ పద్ధతుల్లో కొనుగోలు చేసిన బీమా ఇప్పుడు తంత్ర జ్ఞాన ఆధారిత రూపాన్ని సంతరించుకుంది. ఆధార్ ఆధారిత ధృవీకరణతో, చేతి ఫోనులో నుంచే పాలసీలు కొనుగోలు చేయడం, నష్టపరిహారం పొందడం సులభమైంది. పాలసీ బజార్, డిజిట్, ఆకో వంటి మాధ్యమాల ద్వారా బీమా తీసుకోవడం ఎంతో వేగవంతమైన ప్రక్రియగా మారింది. ఇవి కొత్త తరానికి వినూత్నమైన అవకాశం. బీమా ఉండటం ఎంత ముఖ్యమో, దానిని సక్రమంగా ఉపయోగించుకోవడమూ అంతే ముఖ్యం. పాలసీ నిబంధనలు పూర్తిగా చదవడం, అవసరమైన ఆధారాలు సమకూర్చు కోవడం, ప్రమాదం జరిగిన వెంటనే సంస్థకు సమాచారం ఇవ్వడం వంటి అంశాలు ప్రతీ పాలసీ దారుడికి తెలియాలి. అప్పుడే నష్ట పరిహారం పొందే ప్రక్రియలో ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిగా ప్రయోజనం పొందవచ్చు. ఈ నేషనల్ ఇన్సూరెన్స్ అవేర్‌నెస్ డే మనకు ఒక స్పష్టమైన సందేశం ఇస్తోంది బీమా ఉండటం అనేది శుభ సూచకం. అది భయానికి కాదు, భరోసాకు సంకేతం. అది వ్యయానికి కాదు, సంక్షేమానికి సూచిక. మన జీవితంలో ఒక్క అవకాశం తప్పితే జీవితం మారిపోతుంది. అలాంటి సంధిలో బీమా మన కుటుంబానికి నమ్మకమైన నీడలాంటిది. ఈరోజు మనకు ఆదర్శనంగా ఉండాలి. మన కుటుంబం భవిష్యత్తు కోసం, మన పిల్లల భద్రత కోసం, అనుకోని సంఘటనల్లో ఆర్థిక పరంగా వెనుక పడకుండా ఉండేందుకు బీమా తీసుకోవడం మంచి నిర్ణయం. ప్రతి ఒక్కరూ కనీసం ఒక జీవ బీమా లేదా ఆరోగ్య బీమా పాలసీతో తమ భవిష్యత్తును భద్ర పర్చుకోవాలి. అదే నిజమైన తెలివైన నిర్ణయం. బీమా లేదు అంటే భద్రతా లేదు. బీమా ఉన్న చోటే భరోసా ఉంటుంది. కనుక ఈరోజే బీమా గురించి తెలుసుకోండి. మీ అవసరానికి తగిన పాలసీ ఎంచుకోండి. మీ జీవితాన్ని, మీ కుటుంబాన్ని సురక్షితంగా, సంతోషంగా గడపండి.

**రామ కిష్టయ్య సంగన భట్ల.. 9440595494**

# విమాన ప్రమాద బాధితులకు సాయం

న్యూఢిల్లీ:ఎయిరిండియా విమానం ఏఐ 171 ప్రమాద బాధితులకు ఆర్థికసాయం అందించేలా ఓ ట్రస్ట్‌ను ఏర్పాటుచేయాలని టాటా సన్స్ బోర్డును అనుమతి కోరింది. గురువారం జరిగిన కీలక సమావేశంలో ఈ ప్రతిపాదన తీసుకొచ్చినందుకు టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ సభ్యులను అభినందించినట్లు ఓ ఆంగ్ల పత్రిక కథనంలో వెల్లడించింది. ఈ సమావేశానికి టాటా ట్రస్ట్ నామినీలు నోయల్ టాటా, వేణు శ్రీనివాసన్, విజయ్‌సింగ్ హాజరయ్యారు. ఈ ట్రస్ట్‌కు రూ.500 కోట్లు కేటాయించేలా అనుమతులు కోరింది. ఈ విమాన దుర్ఘటనను టాటా సంస్థ చాలా సీరియస్‌గా తీసుకొంది. ఎయిరిండియా రోజువారీ కార్యకలాపాల పర్యవేక్షణ బాధ్యతను నేరుగా టాటాసన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తన చేతుల్లోకి తీసుకొన్నట్లు వార్తలొస్తున్నాయి. సంస్థకు ఈ దుర్ఘటన పెనుసవాలుగా మారడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వంతో సంబంధాలు, ప్రయాణికుల భద్రతను అంచనా వేయడం, విమానాల నిర్వహణ, సిబ్బంది సంక్షేమం వంటివి ఆయన పరిధిలోకి రానున్నాయి. తమ సంస్థలు కష్టాల్లో ఉన్నప్పుడు ఛైర్మన్లు స్వయంగా రంగంలోకి దిగి వాటిని ఎదుర్కోవడం టాటా గ్రూపులో ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం. 1989లో టాటాస్టీల్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకొని దాదాపు 50 మంది చనిపోయారు. నాడు జేఆర్‌డీ టాటా స్వయంగా రంగంలోకి దిగి ఈ సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. ఇక టాటా ÷నాన్స్ కుంభకోణం, 26/11 తాజ్ హోటల్‌పై ఉగ్రదాడి సందర్భంగా ఆ వ్యవహారాలను నాటి ఛైర్మన్ రతన్ టాటా స్వయంగా పర్యవేక్షించారు. ఎన్.చంద్రశేఖరన్‌కు కూడా టీసీఎస్‌ను సంక్షోభాల నుంచి బయటపడేసిన రికార్డు ఉంది. ఇక తాజ్ హోటల్‌పై ఉగ్రదాడులు జరిగిన వేళ కూడా టాటా గ్రూప్ ఓ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసింది. బాధిత ఉద్యోగుల కుటుంబాలకు దీర్ఘకాలంపాటు ఆర్థిక, నైతిక మద్దతును అందించింది. వాస్తవానికి తొలుత టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్ రెండు వేర్వేరు ట్రస్ట్‌లను ఏర్పాటుచేయాలని భావించింది. వీటిల్లో ఒకటి భారతీయ బాధితుల కుటుంబాలను చూసుకొనేందుకు కాగా.. మరొకొటి విదేశీ బాధితుల కుటుంబాల కోసం. తాజాగా ట్రస్ట్‌కు కేటాయించే సొమ్ముతో 271 బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించడం, క్షతగాత్రుల వైద్య ఖర్చులు, మెడికల్ కాలేజీ పునరుద్ధరణ, సమీపంలో విమాన శకలాల కారణంగా దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించడం వంటి పనులు చేపట్టనుంది.

# రాజకీయ దురంధరుడు పాములపర్తి

సమకాలీన రాజకీయ పరిస్థితులను అవగాహన చేసుకొని తదనుగుణంగా సానుకూల వాతావరణం ఏర్పరచుకుని పరిపాలన సాగించిన వాడే సమర్థుడైన నాయకుడు కాగలడు అనేది అర్థశాస్త్ర రచయిత అయిన కౌటిల్యుడిగా పేరున్న చాణక్యుని అభిప్రాయం. ఆ అభిప్రాయాన్ని పూర్తిగా ఆకళింపు చేసుకొని, తదనుగుణంగా నడుచుకొని బలం, బలగం లేకున్నా, దేశ రాజకీయాలపై చెరగని ముద్ర వేయ గలిగారు పి.వి. నరసింహారావు. దక్షిణ భారతావని నుండి ప్రధానమంత్రి పదవిని అధిష్టించిన తొలి నేతగా, ఒకే ఒక తెలుగువానిగా, నరసింహారావు కార్యదీక్షత, దార్శనికత ద్వారా ఖ్యాతి గడించారు. "పి.వి"గా లబ్ద ప్రతిష్టులైన ఆయన బహుభాషావేత్త, రచయిత. స్నాతకోత్తర న్యాయశాస్త్ర కోవిదులు, "అపర చాణక్యుడిగా" పేరొందారు. ఆంధ్ర ప్రదేశ్ లోని వరంగల్ జిల్లా, నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో 1921 జూన్ 28 న రుక్నాబాయి, సీతారామారావు దంపతులకు పి.వి జన్మించారు. వరంగల్లు జిల్లాలోనే ప్రాథమిక విద్య మొదలు పెట్టారు. తరువాత కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన పాములపర్తి రంగారావు, రుక్మిణమ్మలు ఆయనను దత్తత తీసుకోవడంతో అప్పటినుండీ పాములపర్తి వెంకట నరసిం హారావు అయ్యారు.1938 లోనే హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు పార్టీలో చేరి నిజాము ప్రభుత్వ నిషేధాన్ని ధిక్కరిస్తూ "వందేమా తరం" గేయాన్ని పాడారు. తాను చదువుకుంటున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఆయనను బహిష్కరించారు. దాంతో ఓ మిత్రుడి సాయంతో నాగపూరు విశ్వవిద్యాలయంలో చేరి నాగపూరులో ఆ మిత్రుని ఇంట్లోనే ఉంటూ, 1940 నుండి 1944 వరకు ఎల్.ఎల్.బి చదివారు. స్వామి రామానంద తీర్థ, బూర్గుల రామకృష్ణారావుల అనుయాయిగా స్వాతంత్ర్యోద్యమం లోను, హైదరాబాదు విముక్తి పోరాటంలోను పాల్గొన్నారు. 1957 లో శాసనసభ్యుడిగా రాజకీయ జీవితం ఆరంభించిన పివి, రాష్ట్ర మంత్రిగా, ముఖ్య మంత్రిగా కేంద్ర మంత్రిగా, చివరకు ప్రధానిగా తన మేధాశక్తితో, క్రమానుగతంగా ఉన్నత పదవులను, కైవసం చేసుకున్న రాజనీతిజ్ఞులు ఆయన. కాంగ్రెస్ హయాంలో, పూర్తి సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని, తన చాకచక్యంతో చాణక్యనీతితో, పూర్తి కాలం నడిపించిన మేధావి. 1957 లో మంథని నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై, వరుసగా నాలుగు సార్లు గెలిచారు. 1962 లో మొదటిసారి రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం పొంది, 62 నుండి 64 వరకు న్యాయ సమాచార మంత్రిగా, 64 నుండి 67 వరకు దేవాదాయ, న్యాయబీ 67 లో వైద్య ఆరోగ్య 68 నుండి 71 వరకు న్యాయ, సమాచార శాఖలను నిర్వహించారు. 77లో లోకసభకు ఎన్నికైనారు. జనవరి 1980 – జూలై 1984 సంధ్ర విదేశ వ్యవహారాల మంత్రిబీ జూలై 1984 – డిసెంబర్ 1984 కేంద్ర హోం శాఖమంత్రిబీ నవంబరు 1984– ఫిబ్రవరి 1985 భారత ప్రణాళికా శాఖ మంత్రి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, జనవరి 1985– సెప్టెంబరు 1985 కేంద్ర రక్షణ శాఖమంత్రి, సెప్టెంబరు 1985 – జూన్, 1988 కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిబీ జూలై 1986 – ఫిబ్రవరి 1988 కేంద్ర



ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖమంత్రిబీ జూన్ 1988 – డిసెంబర్ 1989 విదేశ వ్యవహారాల శాఖ మంత్రిబీ 1991 మే 29 – 1996 కాంగ్రెసు పార్టీ అధ్యక్షునిగాబీ జూన్ 1991 – 1996 మే 10 వరకు ప్రధానమంత్రిగా పని చేశారు. 71 సెప్టెంబర్ నుండి 73 జనవరి వరకు ముఖ్యమంత్రిగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొ న్నారు. సీఎం పీఠం అధిష్టించగానే అసమ్మతి. ఈ విషయమై అధిష్టానంతో చర్చించేందుకు ఢిల్లీ – హైదరాబాదుల మధ్య తిరిగేందుకే ఆయనకు సమయం సరిపోయింది. పట్టణ భూ గరిష్ట చట్టాన్ని తెచ్చింది ఆయనే. ఆ తర్వాత ఆయన కార్యక్షేత్రం ఢిల్లీకి మారింది. ఏఐసిసి ప్రధాన కార్యదర్శిగా, మొదటిసారి హనుమకొండ నుండి లోకసభకు ఎన్నికైనారు. నంద్యాల ద్వారా ఉప ఎన్నికలలో, టిడిపి పోటీ లేకుండా ఐదు లక్షల పైచిలుకు మెజారిటీతో గెలుపొంది, గిన్నిస్ రికార్డు సృష్టించి, పదవ లోకసభలో అడుగిడి, పలు శాఖల మంత్రిగా విధులు నిర్వర్తించారు. రాజీవ్ హత్య కారణంగా 1991లో సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేయకుండానే, దేశ 10వ ప్రధాన మంత్రి పదవి చేపట్టారు. భారత ఆర్థిక సంస్కరణలకు బీజం వేసి కుంటుతున్న వ్యవస్థను, తిరిగి పట్టాలెక్కించిన ఘనత సొంతం చేసుకుని, "భారత ఆర్థిక సంస్కరణల పితామహుడిగా" పేరొందిన మేధావి. ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనం కోసం చేపట్టిన సంస్కరణలు, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, ఆర్థిక శాస్త్రవేత్త గా ఉన్న మన్మోహన్ సింగ్ ను, ప్రత్యేకించి పిలిచి, దేశ ఆర్థిక మంత్రిని చేయడం ఆయనకే చెల్లింది. దేశాన్ని బంగారం తాకట్టు పెట్టాల్సిన స్థితి నుండి, సూపర్ పవర్ గా తేర్చి దిద్దడానికి పునాది వేశారు. ఆర్థిక సంస్కరణల ద్వారా మార్కెట్ సరళీకరణ ఆర్థిక విధానాన్ని రూపొందించారు. సంస్కరణల 1992 లో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ కంప్యూటర్ ఆధారిత వ్యాపార పద్ధతిని ప్రారంభించారు. పంజాబ్ తీవ్రవాదాన్ని అణచి వేసింది ఆయన ప్రభుత్వమే. కాశ్మీర్ తీవ్రవాదులు ప్రముఖులను అపహరించినప్పుడు, వారి డిమాండ్లను లెక్క పెట్టక బందీలను విడిపించిన ఘనత ఆయనదే. ఇజ్రాయెల్ తో దౌత్య సంబంధాలు, తీవ్రవాదానికి పాకిస్థాన్ ఇస్తున్న ప్రోత్సాహాన్ని బయటపెట్టి, ఆగ్నేయాసియా దేశాలతో సత్సంబంధాలు కలిగి ఉండడం, పివి ప్రభుత్వం సాధించిన విజయమే.1998లో వాజపేయి ప్రభుత్వం జరిపిన అణుపరీక్షల కార్యక్రమాన్ని మొదలు పెట్టింది పీవీ ప్రభుత్వమే. ఆయన కాలంలోనే బాంబు తయారయింది. ఈ విషయాన్ని స్వయంగా వాజపేయే ప్రకటించారు. రాష్ట్ర విద్యా మంత్రిగా రెసిడెన్షియల్ పాఠశాలల వ్యవస్థ, కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రిగా నవోదయ విద్యాలయాలకు రూపకర్త అయినారు. 1973లో సీఎంగా భూస్వామ్య వ్యవస్థ నిర్మూలనకు నడుం బిగించి, భూ గరిష్ట పరిమితి, పట్టణ పరిమితి చట్టాన్ని అమలు చేసిందీ పి.వి.నే. ప్రధానిగా ఆయన హయాంలో 1992 డిసెంబర్ 6 న అయోధ్యలో బాబరీ మసీదును కూలగొట్టిన సంఘటనలో పీవి వైఖరి వివాదాస్పదమైంది. ప్రధానిగా ఐదేళ్ళ పదవీకాలంలో అనేక అవినీతి ఆరోపణలను పివి ఎదుర్కొన్నారు. చివరి కేసులన్నీ వీగిపోయాయి. బహుభాషా పండితులు, 17 భాషలలో అలవోకగా మాట్లాడ గలిగిన మేధావి. 1940 లో తన సోదరులతో కలిసి కాకతీయ పత్రికలో ఎన్నో వ్యాసాలు రాశారు. 1948 నుండి 51 వరకు కాకతీయ పత్రిక "సంపాదకునిగా" పని చేశారు. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ విరచిత వేయి పడగలను, "సహస్ర ఫణ్" పేరుతో, హిందీ అనువాదం చేసి జ్ఞానపీఠ అవార్డు పొందారు. 1968–74 మధ్య తెలుగు సాహిత్య అకాడమీ చైర్మన్ గా ఉన్నారు. ఆయన రచనల్లో ప్రఖ్యాతి చెందినది "ఇన్‌సైడర్" అనే ఆత్మకథ. లోపలి మనిషిగా ఇది తెలుగులోకి అనువాద మయింది. 1983 లో స్పానిష్ భాషలో ప్రసంగించి, అలీన దేశాల శిఖరాగ్ర సమావేశంలో, క్యూబా అధ్యక్షులు ఫిడేల్ ను అబ్బుర పరిచిన గొప్పతనం ఆయనది. నిరాడంబరుడు, తన పిల్లలను సైతం ప్రధాని కార్యాలయానికి దూరంగా ఉంచిన నిజాయతీ పరులు. చివరిదశలో కోర్టుల చుట్టూ తిరగడానికి సొంత ఆస్తులను అమ్ముకున్న వ్యక్తి. నిజాం వ్యతిరేక పోరాట యుద్ధ తంత్ర నిపుణునిగా చివరకు స్వతంత్ర్య సముపార్జన దినం నాడు, 1947 ఆగస్టు 15 న కూడా అటవీ క్షేత్రంలో పోరాట క్రమంలోనే ఉన్న పోరాట యోధుడు. 2004 డిసెంబర్ 23 న తుది శ్వాస వదిలారాయన. పి.వి. స్మృత్యర్థం హైదరాబాదులో భారత దేశంలోనే అతిపెద్ద ఫ్లై ఓవర్ కు పి.వి. నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వే అని పేరుపెట్టారు. శంషాబాద్ విమానాశ్రయం ప్రయాణీకులను దృష్టిలో ఉంచుకొని దీనిని నిర్మించి,19.10.2009 న ప్రారంభించారు. పివికి భారత రత్న అవార్డు ఇవ్వాలని సీఎం కేసిఆర్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తునే ఉన్నారు. శత జయంతి ఉత్సవాలను ఏడాదిపాటు నిర్వహించాలని కేసిఆర్ నిర్ణయించి, సీనియర్ నేత కేశవరావు అధ్యక్షతన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, అనురించడం ద్వారా కేసిఆర్, తెలుగు జాతి మహోన్నత వ్యక్తికి తగిన గౌరవం ఇవ్వడం ముదావహం.

**రామ కిష్టయ్య సంగనభట్ల... 9440595494**

# విజయవాడలో మరో భారీ మోసం

## వడ్డీల ఆశ చూపి 1200 మందికి బురిడీ




**విజయవాడ, (నినాదం):** ప్రజల నమ్మకమే పెట్టుబడిగా కొందరు వ్యక్తులు, సంస్థలు తమ వ్యాపారాలకు ఆధారంగా చేసుకుంటున్నారు. అధిక లాభాల పేరుతో ప్రజల వద్ద నుంచి భారీగా డబ్బు సేకరించి.. అనంతరం సంస్థను మూసివేయడం వంటి మోసాలు ఇప్పుడు మళ్లీ బయటపడుతున్నాయి. తాజా ఉదాహరణ విజయవాడలో చోటుచేసుకుంది. అధిక ట్రేడింగ్ పేరుతో ఓ కంపెనీ అధిక వడ్డీ లాభాలు అందిస్తామని హామీ ఇచ్చింది. లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే నెలకు రూ. 6,000 లాభంగా వస్తుందని ప్రచారం చేసింది. దీనితో ఆకర్షితులైన ప్రజలు పెద్దఎత్తున సంస్థలో డబ్బు పెట్టడం ప్రారంభించారు. అయితే సంస్థ కార్యకలాపాలపై అనుమానాలు వ్యక్తమవుతుండగా, హైదరాబాద్‌కు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ విజయవాడ పోలీసులను ఆశ్రయించాడు. దీనితో మొత్తం వ్యవహారంపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు, సంస్థ నిర్వాహకుడు అజిత్‌తో పాటు మరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ సంస్థలో దాదాపు 1200 మందికి పైగా పెట్టుబడి పెట్టగా.. మొత్తం రూ. 300 కోట్లు వరకు సేకరించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నారు.

## తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక



తిరుమల: తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక సమర్పించింది. దర్యాప్తులో బయటపడిన పలు అంశాలతో రెండోసారి సీల్డ్ కవర్‌లో సర్వోన్నత న్యాయస్థానానికి నివేదిక ఇచ్చింది. వివిధ కోర్టుల్లో నిందితులు వేసిన పిటిషన్ల వివరాలు, విచారణ పురోగతిని సిట్ నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. దర్యాప్తుకు నిందితులు కల్పిస్తున్న అడ్డంకులు, సాక్షులను నిందితులు బెదిరింపులను కూడా నివేదికలో పొందుపర్చినట్లు తెలుస్తోంది.

## ఎలక్ట్రిక్ బైక్ పేలి మహిళ మృతి



**యర్రగొండపాలెం:** కడప జిల్లాలో ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనం పేలింది. ఈ ఘటనలో మహిళ మృతి చెందింది. యర్రగొండపాలెం మండలం పొట్టిగుల్లలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్కూటీకి ఛార్జింగ్ అవుతుండగా పేలుడు చోటుచేసుకుంది. దీంతో పక్కనే నిద్రిస్తున్న మహిళ తీవ్రగాయాలతో ప్రాణాలు కోల్పోయింది. మృతురాలిని వెంకట లక్ష్మమ్మ (62)గా గుర్తించారు.

## రోడ్డు ప్రమాదం.. ప్రభుత్వ ఐటీఐ కళాశాల సీనియర్ అసిస్టెంట్ మృతి




**కృష్ణాజిల్లా:** పామర్రు నియోజకవర్గం, పామర్రు మండలంలో ఇవాళ(శుక్రవారం) జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన వెలుగు చూసింది. బల్లిపర్రు లాకుల వద్ద వెనక నుంచి బైక్‌ను బొలేరో వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో పెనమలూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల సీనియర్ అసిస్టెంట్ గుడివాడ రత్నాకర్(38) అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాద ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## విశాఖ ఉక్కుకర్మాగారంలో మూడో బ్లాస్ట్ ఫర్నేస్ పునఃప్రారంభం



విశాఖ : విశాఖపట్నం ఉక్కు కర్మాగారంలో మూడో బ్లాస్ట్ ఫర్నేస్‌ను పునఃప్రారంభించారు. ఉక్కు శాఖ జాయింట్ సెక్రటరీ, ఐపీఎస్ అధికారి దయా నిధాన్ పాండే, ఇంఛార్జి ఛైర్మన్ ఏకే సక్సేనా కలిసి పునఃప్రారంభించారు. ఈ బ్లాస్ట్ ఫర్నేస్‌ను ప్రారంభించడం వల్ల ప్రస్తుతం ఉన్న రెండింటితో కలిపి రోజుకు 21,000 టన్నుల హాట్ మెటల్ (పిగ్ ఐరన్) ఉత్పత్తి జరుగుతుందని అధికారులు తెలిపారు. మార్చి నుంచి మే వరకు ఆపరేషనల్ ప్రాఫిట్ రావడంతో ఇప్పటినుంచి విశాఖ ఉక్కుకు నికర లాభాలు వస్తాయని ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## శ్రీకాకుళంలో పాలీఇథిలిన్ పరిశ్రమ..

### భూములను పరిశీలించిన అమెరికా బృందం



**(శ్రీకాకుళం,(నినాదం):** ఏపీలో పాలీఇథిలిన్, పాలీప్రొపిలీన్ పరిశ్రమ పెట్టేందుకు అమెరికాకు చెందిన ఎగ్జాంబిల్ సంస్థ ముందుకొచ్చింది. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు సమీపంలో ఈ పరిశ్రమ పెట్టే యోచనలో ఉంది. ఈ నేపథ్యంలో సంస్థ బృందం శుక్రవారం ఆ భూములను పరిశీలించింది. ఎగ్జాంబిల్ సంస్థ ప్రతినిధులకు టెక్కలి ఆర్డీవో స్థానిక పరిస్థితులను వివరించారు.

# వైసీపీలోకి టీడీపీ సీనియర్ నేత.. స్పందించిన మాజీ మంత్రి



**అనంతపురం,(నినాదం):** వైసీపీలోకి ఓ టీడీపీ సీనియర్ నేత చేరనున్నారని వార్తలు వైరల్ అవతున్నాయి. టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావు వైసీపీలో చేరనున్నారనే ప్రచారం పై ఆయన ఇవాళ(శుక్రవారం) స్పందించారు. తాను పార్టీ మారుతానంటూ జరుగుతున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి.. ఆ ప్రచారం వైసీపీ కుట్రగా అనుమానించారు. ఈ తరుణంలో వైసీపీ పై టీడీపీ నేత దేవినేని తీవ్ర విమర్శలు గుప్పించారు. 11 సీట్లతో ప్రజలు బుద్ధి చెప్పిన ఫేక్ ప్రచారం ఇంకా మానలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసం ఇంతలా దిగజారాలా? జగన్ అంటూ ఉమా మహేశ్వరరావు ప్రశ్నించారు. ఈ క్రమంలో మాజీ సీఎం వైఎస్ జగన్ ఎన్ని కుట్రలు చేసినా కూటమి ప్రభుత్వం 15 ఏళ్లు కలిసే ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి ఏడాదే "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ" అమలు చేస్తుంటే వైఎస్ జగన్ తట్టుకోలేకపోతున్నారు. ఐదేళ్ల విధ్వంసం, అరాచక పాలనలో చేసిన అవినీతి, తప్పులు బయట పడుతుంటే.. వైసీపీ కార్యకర్తలు, నాయకుల్ని ఉసిగొల్పి శాంతి భద్రతలకు విఘాతం కల్పించాలని చేసే దుర్మార్గాలను కూటమి ప్రభుత్వం కట్టడి చేస్తుందని ఆయన తెలిపారు.

# చోరీకి గురైన 1216 సెల్‌ఫోన్లు బాధితులకు అందజేత: ఎస్పీ జగదీష్




**అనంతపురం,(నినాదం):** చోరీకి గురైన 1216 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని బాధితులకు అందించినట్టు అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు. వీటి విలువ దాదాపు రూ.3.03 కోట్లు ఉంటుందని వివరించారు. శుక్రవారం అనంతపురం పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా పోలీస్‌శాఖ మొబైల్ రికవరీ మేళా నిర్వహించారు. మొబైల్ ఫోన్లు తస్కరించే వారిపై ప్రత్యేక నిఘా వేసిన పోలీసులు.. చాట్ బాట్ సాయంతో ఫోన్లను స్వాధీనం చేసుకుంటున్నట్టు తెలిపారు. సెల్ ఫోన్ చోరీకి గురైనా, మిస్ అయినా చాట్‌బాట్‌లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న %జజు×=% ద్వారా నమోదు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రజలు పోగొట్టుకున్న సెల్ ఫోన్లు బాధితులకు అందించేందుకు కృషి చేసిన జిల్లా పోలీస్ సైబర్ విభాగం సీఐ షేక్ జాకీర్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# సీమౌత్ పునరుద్ధరణను పరిశీలించిన కలెక్టర్




బాపట్ల,(నినాదం): సముద్ర ముఖద్వారం ( సీమౌత్) తీర ప్రాంతంలో మత్స్యకారుల అవసరాలకు అనుగుణంగా జెట్టి నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల నిధులు మంజూరు చేసినట్లు కలెక్టర్ జె.వెంకట మురళి ప్రకటించారు. రానున్న ఆరు నెలల లోపు జట్టి నిర్మాణం అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని, ద్వారా మత్స్యకారులకు పడవలు నిలుపుటకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. శుక్రవారం ఉదయం బాపట్ల మండలం అడవి పంచాయతీలోని ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ సముద్ర ముఖద్వారం పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. బుర్ల వెంకట్రావు స్ట్రైట్ కట్ కాలువ పూడ్చివేతకు వినియోగించిన కొండ రాళ్ళ వెలికితీత మూడవరోజు పనులను పరిశీలన అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడారు.

వివాదానికి కారణమైన భూమి పై కమిటీ ఏర్పాటు చేయడమైనదని, కమిటీలో మత్స్యకార గ్రామ పెద్దలు ఆరు మంది సభ్యులుగా ఉన్నారని, పలుమార్లు సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన అనంతరం నివేదిక అందిన తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. గతంలో మామిడియ్య అనే వ్యక్తి నాకు ప్రభుత్వం నుంచి పనులు మంజూరు అయ్యాయని చీటింగ్ చేసి వర్క్ పర్మిట్ గాని కాంట్రాక్ట్ గాని ఏమీ లేకుండానే సుమారు 500 ట్రక్కుల ఇసుక అక్రమం గా తవ్వి తరలించాడని వచ్చిన ఆరోపణలపై కూడా ఈ కమిటీ విచారణ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట బాపట్ల ఆర్డీవో శ్రీమతి పి.గ్లోరియా, బాపట్ల తహసీల్దార్, పంచాయతీరాజ్, రెవెన్యూ సిబ్బందితో పాటు వీఆర్వోలు సర్వేయర్లు పాల్గొన్నారు.

**కలెక్టర్ తీరుపై పలు అనుమానాలు:**

రిసార్ట్స్ నిర్మాణం చేపట్టి, సముద్ర ముఖ ద్వారం (సీ మౌత్), షెల్టర్ బెడ్స్ అయిన ఇసుక దిబ్బలను ధ్వంసం చేసి కోస్టల్ రెగ్యులేషన్ జోన్ నిబంధనలను ఉల్లంఘించి జరిగిన చట్టవ్యతిరేక చర్యలలో శ్రీ భ్రమరా ఇన్ఫ్రా, బుర్ల వెంకట్రావుల ప్రలోభాలకు లొంగి అధికార దుర్వినియోగానికి పాల్పడిన రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ తదితర ప్రభుత్వ శాఖల అధికారుల పై తక్షణ చర్యలు లేకుండా, అదే అధికారులతో విచారణకు ఆదేశించిడం, సి.ఆర్.జెడ్ నిబంధనలు ఉల్లంఘించి నిర్మించిన రిసార్ట్స్, రోడ్డు నిర్మాణాల గురించి ప్రస్తావించకపోవడం తదితర అంశాలపై కలెక్టర్ తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మత్స్యకారులకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో ప్రభుత్వం అమలు చేయని పక్షంలో రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి, శ్రీ భ్రమర ఇన్ఫ్రా గల్లా రామచంద్ర రావు, బుర్ల వెంకట్రావు, వారితో కుమ్మక్కై సహకరించిన అధికారులపై చర్యలు తీసుకునే విధంగా పోరాడుతామని హైకోర్టు న్యాయవాది, ఆంధ్రప్రదేశ్ ఫిషర్ మెన్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సైకం రాజశేఖర్ హెచ్చరించారు.

## అవినీతికి రాజధాని అమరావతి.. కేంద్ర మాజీ మంత్రి



**అమరావతి** అవినీతికి రాజధాని అని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ అన్నారు. గుంటూరు లో ప్రెస్ కాన్ఫిరెన్స్ నిర్వహించిన ఆయన అమరావతి కార్పొరేట్ల రాజధాని వ్యాఖ్యానించారు. దేవతల రాజధాని అని చంద్రబాబు నాయుడు అంటారని, తాను అమరావతి అంతా తిరిగానని, ఒక్క దేవత కానీ, ఒక్క గుడి కానీ కనిపించలేదని చెప్పారు. 23 జిల్లాల వాళ్లు అమరావతిని ఇష్టపడడం లేదన్నారు. తాను అమరావతికి వ్యతిరేకం కాదని, న్యూట్రల్‌గా ఉంటానని చెప్పారు. తిరుపతిలో ఒక రాయలసీమ నాయకుడు వచ్చి ఉద్యమాన్ని చేపడుతామని అన్నాడని తెలిపారు. రాయలసీమ బిడ్డైన చంద్రబాబుపై ఆ ప్రాంత ప్రజలు ఎదురు తిరుగుతున్నారన్నారు. భువనేశ్వర్, బెంగళూరు, చెన్నైలో రాజధాని ఉందని, కానీ వేల ఎకరాలు భూముల తీసుకోలేదన్నారు. అమరావతి కోసం 30 వేలు ఎకరాలుపైగా రైతుల నుంచి తీసుకున్నారని, కూటమి ప్రభుత్వం. ఇప్పటివరకు రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని విమర్శించారు. మూరెడు మట్టి తీస్తే చారెడు నీళ్లు వస్తున్నాయని, అమరావతిలో 50 ఎంత స్థల భవనాలను కట్టాలంటే పదింతలు నిర్మాణ ఖర్చు పెరుగుతదని చింతామోహన్ వ్యాఖ్యానించారు. చంద్రబాబు హయాంలో నాలుగైదు బిల్డింగులు కట్టినా, ఆపై వచ్చే వాళ్ళు మరో ప్రాంతం అనరని గ్యారెంటీ ఏంటని చింతమోహన్ ప్రశ్నించారు.

# హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
www.hindujahousingfinanace.com, CIN U65922TN2015PLC10093,

**అనుబంధము-IV** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం: | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | **1. శ్రీ దోసపాటి శివ బాబు ... రుణగ్రహీత, 2. శ్రీమతి దోసపాటి శివ కన్య, 3. శ్రీ దోసపాటి శంకర్ రావ్ ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం:** డి.నెం. 1-198-1, నధిరాజు తోట, బాపట్ల, గుంటూరు-522101. **రుణ నెం. AP/ONG/ONGL/A000000453.** | 26/02/2025 & రూ. 19,85,127 /- | 24.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** నరసరావుపేట-ఆర్‌డి, బాపట్ల-ఎస్‌ఆర్, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల ఆర్‌ఓ, నధిరాజు తోట పంచాయతీ, తూర్పు బాపట్ల గ్రామం, డి.నెం. 815-1, 1-96 1-96 సెంట్ల విస్తీర్ణం లేదా 4814 చ॥లింకుల స్థలం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పంచాయతీ బజార్-ఈ వైపు 93 లింకులు, దక్షిణం: నల్లమోతు రాధా కృష్ణ యొక్క మిగిలిన స్థలం-ఈ వైపు 73 లింకులు, తూర్పు: నల్లమోలు శంకర్ రావ్ యొక్క స్థలం-ఈ వైపు 60 లింకులు, పడమర: 4 లింకుల వెడల్పు ప్యాసేజ్-ఈ వైపు 56 లింకులు. | | |
| 2. | **1. శ్రీ సుర్ని శ్రీనివాస రెడ్డి ...రుణగ్రహీత, 2. శ్రీమతి సుర్ని రాజేశ్వరి ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** డి.నెం. 2-41, రాజు బంగారు పాలెం, చిన్నగంజం, ప్రభుత్వ స్కూల్ దగ్గర, ప్రకాశం జిల్లా-523135, **రుణ నెం. AP/ONG/ONGL/A000000300** | 31/01/2025 & రూ. 10,25,350/- | 24.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** జిల్లా రిజిస్ట్రార్ ఒంగోలు మరియు అమ్మనబ్రోలు సబ్ రిజిస్ట్రార్ పరిధిలో బాపట్ల జిల్లా, చినగంజం మం॥ మరియు గ్రా॥, రాజు బంగారుపాలెం వద్ద సర్వే నెం. 290-8లో 435.6 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి డోర్ నెం. 4-212 (అసెస్‌మెంట్ నెం. 761) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: అసోడి రామలింగా రెడ్డి యొక్క సరిహద్దు, దక్షిణం: అట్ల లక్ష్మీనారాయణ ఆస్తి యొక్క సరిహద్దు, తూర్పు: పంచాయతీ బజార్ యొక్క సరిహద్దు, పడమర: పంచాయతీ బజార్ యొక్క సరిహద్దు. | | |
| 3. | **1. శ్రీ గొళ్ళమూడి పద్మారావ్ తండ్రి సామ్సన్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి గొళ్ళమూడి యేసుమ్మ భర్త సామ్సన్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** డోర్ నెం. 5-9, మర్రిపూడి, అప్పికట్ల, ప్రభుత్వ పాఠశాల దగ్గర, గుంటూరు జిల్లా - 522310, **రుణ నెం. AP/ONG/ONGL/A000000147.** | 31/01/2025 & రూ. 7,82,937/- | 24.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** బాపట్ల సబ్ రిజిస్ట్రార్ పరిధిలో బాపట్ల జిల్లా మరియు మం॥, మర్రిపూడి గ్రామ పంచాయతీ, ఈతేరు గ్రా॥, సర్వే నెం. 7/7లో 217.8 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి డోర్ నెం. 5/9 (అసెస్‌మెంట్ నెం. 278) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: జలధి సామయోలు ఇంటి సరిహద్దు, దక్షిణం: పంచాయతీ రోడ్డు సరిహద్దు, తూర్పు: గుమ్మడి అంజమ్మ ఇంటి సరిహద్దు, పడమర: జలధి ఆనంద రావ్ ఇంటి సరిహద్దు. మళ్లీ దక్షిణం: జలధి ఆనందరావు ఇంటి సరిహద్దు, మళ్లీ ఉత్తరం: గుమ్మడి అంకయ్య ఇంటి సరిహద్దు. | | |
| 4. | **1. శ్రీ బచ్చలకూరి చిన్న కొండయ్య ...రుణగ్రహీత, 2. శ్రీమతి బచ్చలకూరి రుతు ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** ఇం.నెం. 1-188, నతనంపల్లి, తార్లుపాడు, మెయిన్ రోడ్ దగ్గర - 523371, **రుణ నెం. AP/ONG/ONGL/A000000349** | 31/01/2025 & రూ. 6,10,917/- | 25.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఒంగోలు జిల్లా రిజిస్ట్రార్ మరియు పొదిలి రిధిలో సబ్ రిజిస్ట్రార్ పరిధిలో ఆంధ్రప్రదేశ్, తార్లుపాడు మం॥, నతనంపల్లి గ్రా॥, మంగళకుంట వద్ద సర్వే నెం. 92/1లో 210.33 చ॥గ॥ల విస్తీర్ణములోని గృహము ఇంటి నెం. 1-188 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: గ్రామ పంచాయతీ సిమెంట్ రోడ్డు, దక్షిణం: బత్తుల అంజమ్మ ఎసిసి షెడ్, తూర్పు: కొట్టు వెంకటేశ్వర్లు యొక్క ఇల్లు, పడమర: కొట్టు సుబ్బా రావ్ యొక్క ఇల్లు. | | |
| 5. | **1. శ్రీ కట్ల ప్రతాప్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి కట్ల మంగ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** డోర్ నెం. 8-50, ఈతముకల గ్రా॥, కొత్తపట్నం మం॥, ప్రకాశం జిల్లా, ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర, పిన్ - 523280, **రుణ నెం. AP/ONG/ONGL/A000000062** | 26/02/2025 & రూ. 10,09,951/- | 26.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ప్రకాశం జిల్లా, ఒంగోలు ఎస్‌డి, ఈతముకల గ్రా॥ మరియు పంచాయతీ, కొత్తపట్నం మం॥, ప్రకాశం జిల్లాలోని సర్వే నెం. 710/2డిలో 0.06 సెంట్లు లేదా 290.4/9 చ॥గ॥ల విస్తీర్ణములోని స్లాబ్ లెవల్ ఆర్‌సిసి నిర్మాణ గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కట్ల అంకయ్య యొక్క స్థలం, దక్షిణం: ప్యాసేజ్, తూర్పు: ప్యాసేజ్, పడమర: రోడ్డు (పంచాయతీ రోడ్డు). ఈ సరిహద్దుల్లో 290.4/9 చ॥గ॥లు లేదా 243.936 చ॥మీ॥ల స్థలం, ఇక్కడ 990 చ॥అ॥ల స్లాబ్ లెవల్ ఆర్‌సిసి నిర్మాణం అన్ని ఫిక్చర్లు మరియు సౌలభ్య హక్కులతో సహా. | | |
| 6. | **1. శ్రీ కేసనపల్లి అశోక్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి కేసనపల్లి మేరిరాణి ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** డోర్ నెం. 3-88, నమశివాయపురం, కురిచేడు, ప్రకాశం జిల్లా - 523304, **రుణ నెం. AP/ONG/ONGL/A000000014** | 31/01/2025 & రూ. 9,55,449/- | 25.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** దర్శి సబ్ రిజిస్ట్రార్ మరియు ఒంగోలు జిల్లా రిజిస్ట్రార్ పరిధిలో ఆంధ్రప్రదేశ్ - 523304, కురిచేడు మం॥, నమశివాయపురం, 142.2 చ॥గ॥లు లేదా 121.40 చ॥మీ॥ల విస్తీర్ణములోని గృహము డోర్ నెం. 3-88 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కేసనపల్లి పిచ్చమ్మ ఆస్తి, దక్షిణం: సిమెంట్ రోడ్డు, తూర్పు: సిమెంట్ రోడ్డు, పడమర: సిమెంట్ రోడ్డు. | | |
| 7. | **1. శ్రీ కేసనపల్లి నాగరాజు తండ్రి నాగయ్య ...రుణగ్రహీత, 2. శ్రీమతి కేసనపల్లి సౌజన్య భర్త నాగరాజు ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** డోర్ నెం. 3-78, నమశివాయపురం, కురిచేడు, ప్రకాశం జిల్లా - 523304, **రుణ నెం. AP/ONG/ONGL/A000000185** | 26/02/2025 & రూ. 7,08,451/- | 25.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఇండియా - 523304, ఆంధ్రప్రదేశ్, దర్శి ఎస్‌ఆర్‌ఓ పరిధిలో అంగన్వాడి పాఠశాల దగ్గర, ప్రకాశం జిల్లా, కురిచేడు మం॥, నమశివాయపురం గ్రా॥, ఎస్‌ఆర్ నెం. 320-1, 182 చ॥గ॥ల విస్తీర్ణములోని గృహము డి.నెం. 3-78 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కేసనపల్లి వెంకటమ్మ యొక్క స్థలం, దక్షిణం: కేసనపల్లి గాలయ్య యొక్క స్థలం, తూర్పు: కేసనపల్లి పిచ్చయ్య యొక్క స్థలం, పడమర: పంచాయతీ రోడ్డు. | | |
| 8. | **1. శ్రీ కేసనపల్లి సామ్సన్ తండ్రి రామయ్య ...రుణగ్రహీత, 2. శ్రీమతి కేసనపల్లి యేసమ్మ భర్త సామ్సన్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** డోర్ నెం. 1-82, శంకరాపురం, ముండ్లమూరు మం॥, చెక్‌పోస్ట్ దగ్గర, ప్రకాశం జిల్లా - 523265, **రుణ నెం. AP/ONG/ONGL/A000000108** | 31/01/2025 & రూ. 6,98,568/- | 26.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఒంగోలు జిల్లా రిజిస్ట్రార్ మరియు దర్శి సబ్ రిజిస్ట్రార్ పరిధిలో ఆంధ్రప్రదేశ్-523265, ప్రకాశం జిల్లా, ముండ్లమూరు మం॥, శంకరాపురం గ్రా॥ వద్ద సర్వే నెం. 43/6లో 156 చ॥గ॥ల విస్తీర్ణములో గల గృహము డోర్ నెం. 1-82 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కేసనపల్లి నజరేష్, దక్షిణం: ముట్లూర్ చిన్న కోటేష్, తూర్పు: అనపర్తి శ్రీను, పడమర: సిమెంట్ రోడ్డు. | | |
| 9. | **1. శ్రీ కేసనపల్లి సామ్సన్ తండ్రి చిన్న యలమంధ ...రుణగ్రహీత, 2. శ్రీమతి కేసనపల్లి రాములమ్మభర్త సామ్సన్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** డోర్ నెం. 3-114, నమశివాయపురం, కురిచేడు, ప్రభుత్వ పాఠశాల దగ్గర, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్ - 523304, **రుణ నెం. AP/ONG/ONGL/A000000012** | 31/01/2025 & రూ. 9,64,184/- | 25.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఒంగోలు జిల్లా రిజిస్ట్రార్ మరియు దర్శి ఎస్‌ఆర్‌ఓ పరిధిలో ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లా, కురిచేడు మం॥, నమశివాయపురం గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెం. 320/1లో 242 చ॥గ॥ల విస్తీర్ణములో గల డోర్ నెం. 3-114 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కేసనపల్లి నరసారావ్, దక్షిణం: సిమెంట్ రోడ్డు, తూర్పు: కేసనపల్లి కోటేశ్వర రావ్, పడమర: సిమెంట్ రోడ్డు. | | |
| 10 | **1. శ్రీ మాకాని మురళి తండ్రి రామకృష్ణ రావ్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి మాకాని కవిత భర్త మురళి ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** డోర్ నెం. 108, సర్వే నెం. 668, జాలమ్మ చెట్టు దగ్గర, ఈతముక్కల గ్రా॥, కొత్తపట్నం మం॥, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523280. **రుణ నెం. AP/ONG/ONGL/A000000080** | 26/02/2025 & రూ. 7,85,650/- | 26.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఒంగోలు, ఎస్‌ఆర్‌ఓ పరిధిలో జాలమ్మ చెట్టు దగ్గర, ఆంధ్రప్రదేశ్-523280, ప్రకాశం జిల్లా, కొత్తపట్నం మం॥, ఈతముక్కల గ్రా॥, సర్వే నెం. 668, అసెస్‌మెంట్ నెం. 1464, ఇంటి డోర్ నెం. 108 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: మాకాని రామకృష్ణరావ్ యొక్క స్థలం & ఇతరులు, దక్షిణం: పంచాయతీ రోడ్డు, తూర్పు: మాకాని రామకృష్ణ రావ్ యొక్క స్థలం మరియు ఇతరులు, పడమర: పంచాయతీ రోడ్డు. | | |
| 11 | **1. శ్రీ మునగాల వెంకటేశ్వర్లు ...రుణగ్రహీత, 2. శ్రీమతి మునగాల రామ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** డోర్ నెం. 1-2ఎ, పోలే పల్లి గ్రా॥, దొనకొండ మం॥, ప్రకాశం జిల్లా-523305. **రుణ నెం. AP/ONG/ONGL/A000000221** | 26/02/2025 & రూ. 9,51,238/- | 25.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ప్రకాశం జిల్లా, ఒంగోలు ఆర్‌డి, దర్శి ఎస్‌డి, పోలేపల్లి గ్రా॥, దొనకొండ మం॥, ప్రకాశం జిల్లా, ప్రస్తుతం పోలేపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 225/1లో 130.6 చ॥గ॥ల విస్తీర్ణములోని స్థలం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: గూగు నరసమ్మ యొక్క ఇల్లు, దక్షిణం: లోపలికి మరియు బయటికి వెళ్ళడానికి సిమెంట్ రోడ్డు, తూర్పు: ఉప్పలపాటి బాలయ్య యొక్క ఇల్లు, పడమర: ముడమంచు పెద్ద వెంకటేశ్వర్లు యొక్క ఇల్లు. సరిహద్దుల్లో 130.6 చ॥గ॥ల విస్తీర్ణంలో, అన్ని ప్యాసేజ్ మరియు ఈజీమెంట్ హక్కులతో కూడిన స్థలం. | | |
| 12 | **1. శ్రీ నూనె శోభన్ బాబు తండ్రి దేవయ్య ...రుణగ్రహీత, 2. శ్రీమతి నూనె యేసమ్మ భర్త దేవయ్య ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** డోర్ నెం. 4-80, చండవరం, దొనకొండ మం॥, రైస్ మిల్ దగ్గర, ప్రకాశం జిల్లా - 523305. **రుణ నెం. AP/ONG/ONGL/A000000282.** | 31/01/2025 & రూ. 5,42,506/- | 25.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఒంగోలు జిల్లా రిజిస్ట్రార్ మరియు దర్శి సబ్ రిజిస్ట్రార్ పరిధిలో ప్రకాశం, దొనకొండ మం॥, చండవరం గ్రా॥, సర్వే నెం. 180లోని ఇంటి డి.నెం. 4-80బి (అసెస్‌మెంట్ నెం. 1137) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్యాసేజ్ సిమెంట్ రోడ్డు, దక్షిణం: ద్వారకచర్ల చిన్న బ్రహ్మయ్య కు చెందిన భూమి, తూర్పు: ద్వారకచర్ల సుబ్బా రెడ్డి కి చెందిన ఇల్లు, పడమర: నూనె విస్లన్ కు చెందిన భూమి. | | |
| 13 | **1. శ్రీ పసుమర్తి అంకమ్మ ...రుణగ్రహీత, 2. శ్రీమతి పసుమర్తి బ్రహ్మయ్య తండ్రి ప్రసాద్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** పసుమర్తి పాలెం, అద్దంకి మం॥, ప్రభుత్వ కాలేజి దగ్గర, బాపట్ల కొత్త జిల్లా, పాత ప్రకాశం జిల్లా - 523201. **రుణ నెం. AP/ONG/ONGL/A000000079.** | 31/01/2025 & రూ. 10,29,732/- | 26.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** అద్దంకి సబ్ రిజిస్ట్రీ మరియు బాపట్ల జిల్లా రిజిస్ట్రార్ పరిధిలో అద్దంకి మం॥, అద్దంకి, పసుమర్తి పాలెం వద్ద సర్వే నెం. 1112/1ఎ1ఎలో 200.19 చ॥గ॥ల విస్తీర్ణము గల ఇంటి డోర్ నెం. 36-136 (35-15 పాతది) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షిణం: పసుమర్తి అక్కయ్య, తూర్పు: కత్తి సుబ్బా రావ్, పడమర: రోడ్డు. | | |
| 14 | **1. శ్రీమతి పీక ద్రాక్షపల్లి భర్త పీక నారాయణ రావ్ ...రుణగ్రహీత, 2. శ్రీ పీక నారాయణ రావ్ తండ్రి పీక కోటయ్య ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** డోర్ నెం. 6-35, నాగలుప్పలపాడు గ్రా॥ & మం॥, ప్రకాశం జిల్లా - 523183. **రుణ నెం. AP/ONG/ONGL/A000000056** | 31/01/2025 & రూ. 7,24,851/- | 26.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** అమన్‌బ్రోలు ఎస్‌ఆర్‌ఓ పరిధిలో ఆంధ్రప్రదేశ్-523183, ప్రకాశం జిల్లా, నాగులుప్పలపాడు గ్రా॥ & మం॥ వద్ద సర్వే నెం. 471లో 222.6 చ॥గ॥ల విస్తీర్ణము గల ఇంటి డి.నెం. 6-35/ఎ (అసెస్‌మెంట్ నెం. 1131) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఆడె వెంకటేశ్వర్లు కు చెందిన ఇంటి స్థలం, దక్షిణం: పీక జాన్ కు చెందిన ఇంటి స్థలం, తూర్పు: పంచాయతీ రోడ్డు, పడమర: పంచాయతీ రోడ్డు. | | |
| 15 | **1. శ్రీ సిరిపల్లి రాజు తండ్రి నరసింహా రావ్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి సిరిపల్లి శివ కుమారి ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** డోర్ నెం. 6-37, కంభాలపాడు, పొదిలి, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్, మెయిన్ రోడ్ దగ్గర, ఆంధ్రప్రదేశ్, ఇండియా-523240. **రుణ నెం. AP/ONG/ONGL/A000000297.** | 31/01/2025 & రూ. 7,36,439/- | 25.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఒంగోలు జిల్లా రిజిస్ట్రార్ మరియు పొదిలి సబ్ రిజిస్ట్రార్ పరిధిలో ప్రకాశం జిల్లా, పొదిలి టౌన్ & మం॥, కంభాలపాడు గ్రా॥ వద్ద సర్వే నెం. 303-2లో 155.55 చ॥గ॥ల విస్తీర్ణము గల ఇంటి డోర్ నెం. 6-37 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిరిపల్లి నరసింహ రావ్ కు చెందిన భూమి, దక్షిణం: పంచాయతీ రోడ్డు, తూర్పు: ప్యాసేజ్ గల్లి, పడమర: కోయిలకుంట్ల బాల గురవయ్య కు చెందిన ఇల్లు. | | |
| 16 | **1. శ్రీ సిరిపల్లి వెంకటేశ్వర్లు తండ్రి పెద్ద వెంకటేశ్వర్లు ...రుణగ్రహీత, 2. శ్రీమతి సిరిపల్లి రమణ భర్త వెంకటేశ్వర్లు ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** డోర్ నెం. 5/132, కంభాలపాడు, పొదిలి టౌన్, అంబేద్కర్ విగ్రహం దగ్గర, ప్రకాశం జిల్లా-523240. **రుణ నెం. AP/ONG/ONGL/A000000171** | 31/01/2025 & రూ. 6,59,568/- | 25.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** పొదిలి సబ్ రిజిస్ట్రార్ పరిధిలో ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లా, పొదిలి టౌన్ & మం॥, కంభాలపాడు గ్రా॥ వద్ద సర్వే నెం. 303-2లో 126.66 చ॥గ॥ల విస్తీర్ణము గల ఇంటి డోర్ నెం. 5/132 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కొట్టు వెంకటేశ్వర్లు యొక్క ఇల్లు, దక్షిణం: పంచాయతీ రోడ్డు, తూర్పు: పంచాయతీ రోడ్డు, పడమర: కోయిలకుంట్ల బాల గురవయ్య కు చెందిన భూమి. | | |
| 17 | **1. శ్రీ సయ్యద్ అల్లాబక్షు ...రుణగ్రహీత, 2. శ్రీమతి పటాన్ సలీమ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** డోర్ నెం. 2-393/4, 5వ లేన్, బిలాల్ నగర్, ప్రభుత్వ స్కూల్ దగ్గర, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001. **రుణ నెం. AP/ONG/ONGL/A000000156** | 31/01/2025 & రూ. 14,57,371/- | 26.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ప్రకాశం జిల్లా, ఒంగోలు ఎస్ఆర్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, బిలాల నగర్, 5వ లైన్, ఒంగోలు రూరల్ గ్రా॥, ఎస్.నెం. 117, ప్లాట్ నెం. 50, 225.2 చ॥గ॥లు లేదా 189.18 చ॥మీ॥లు గల ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ భవనము డోర్ నెం. 2-393-4, అసెస్‌మెంట్ నెం. 1035019963 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 20 అడుగుల వెడల్పు రోడ్డు, ఈ వైపు 41 అడుగులు, దక్షిణం: మస్తాని మరియు బేతున్, ఖాదర్ బాష ల యొక్క ప్లాట్ నెం. 49, ఈ వైపు 40.6 అడుగులు, తూర్పు: మొహమ్మద్‌ఖాన్ యొక్క ప్లాట్‌నెం. 57, ఈ వైపు 50 అడుగులు, పడమర: అల్లావుద్దీన్ యొక్క ప్లాట్ నెం. 37, ఈ వైపు 49.6 అడుగులు. | | |
| 18 | **1. శ్రీ కోల దస్తగిరి ...రుణగ్రహీత, 2. శ్రీమతి కోల ఆదిలక్ష్మి ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** డోర్ నెం. 2-148, శంకరాపురం, ముండ్లమూరు మం॥, ప్రకాశం జిల్లా, పిన్ - 523265. **రుణ నెం. AP/ONG/ONGL/A000000009.** | 24/02/2025 &రూ. 9,04,982 /- | 26.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ప్రకాశం జిల్లా, ఒంగోలు ఆర్‌డి, ఎస్‌ఆర్‌ఓ దర్శి, ముండ్లమూర్ మం॥, శంకరాపురం గ్రా॥, సర్వే నెం. 82/3లో 86.8 చ॥గ॥లు లేదా 80.94 చ॥మీ॥ల విస్తీర్ణము గల 650 చ॥అ॥ల ఆర్‌సిసి భవనము గల గ్రౌండ్ ఫ్లోర్‌లోని డోర్ నెం. 2-148, అసెస్‌మెంట్ నెం. 567 యావదాస్తి, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా. సరిహద్దులు: ఉత్తరం: సిమెంట్ రోడ్డు - 24.5 అడుగులు, దక్షిణం: బొజ్జ చిన్న అంజయ్య కు చెందిన ఇల్లు - 24.5 అడుగులు, తూర్పు: సిమెంట్ రోడ్డు - 35.5 అడుగులు, పడమర: షేక్ శ్రీను బాష కు చెందిన ఇల్లు - 35.5 అడుగులు. | | |
| 19 | **1. శ్రీమతి చేపూరి లక్ష్మి ...రుణగ్రహీత, 2. శ్రీ చేపూరి కామేశ్వరావ్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** డోర్ నెం. 14-88, పోతురాజు గుండి, ఎఆర్ కిడ్స్ స్కూల్ దగ్గర, అద్దంకి, మం॥, ప్రకాశం జిల్లా-523201. **రుణ నెం. AP/ONG/ONGL/A000000051** | 26/02/2025 & రూ. 12,86,811 /- | 26.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** బాపట్ల జిల్లా, ఆద్దకం ఎస్ఆర్, నార్త్ అద్దంకి గ్రా॥ పంచాయతీ, అద్దంకి గ్రా॥, ఎస్. నెం. 1091, ఎ. 5-10 సెంట్ల విస్తీర్ణము, ఆస్తి సరిహద్దులు: తూర్పు: వెంపర్ల వీరేశ్వర రావ్ యొక్క ఆస్తి, దక్షిణం: తక్కూరి అన్నపూర్ణమ్మ యొక్క ఆస్తి, తూర్పు: 18 అడుగుల వెడల్పు బజార్, పడమర: 18 అడుగుల వెడల్పు బజార్. ఈ సరిహద్దులలో 194 చ॥గ॥లు లేదా 182.87 చ॥మీ॥7ల స్థలం ఉంది, ఇక్కడ 750 చ॥అ॥ల విస్తీర్ణంలో, ఆర్‌సిసి భవనం డి.నెం. 14/120, అసెస్‌మెంట్ నెం. 1147005539, అన్ని ఫిక్చర్లు మరియు ఈజీమెంట్ హక్కులతో సహా. | | |
| 20 | **1. శ్రీమతి గుడిపాటి సునీత భర్త నర్సయ్య ...రుణగ్రహీత, 2. శ్రీ గుడిపాటి నర్సయ్య తండ్రి లాజర్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** డోర్ నెం. 5-69, కంభాలపాడు గ్రా॥, పొదిలి మం॥, ప్రకాశం, పిన్ - 523240. **రుణ నెం. AP/ONG/ONGL/A000000188** | 26/02/2025 & రూ. 6,45,757/- | 25.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఇండియా - 523240, ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లా, పొదిలి మం॥, కంభాలపాడు గ్రా॥ వద్ద సర్వే నెం. 303-2లో 121 చ॥గ॥ల విస్తీర్ణము గల ఇండి డి.నెం. 5-69 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: గుడిపాలి సలోమి యొక్క భూమి, దక్షిణం: కావూరి యోహోన్ యొక్క ఇల్లు, తూర్పు: పంచాయతీ రోడ్డు, పడమర: గాలిముట్టి సతానియేలు. | | |
| 21 | **1. శ్రీ ఎన్. నాగార్జున రావ్ తండ్రి ఎన్. సర్వేశ్వర రావ్ ...రుణగ్రహీత, 2. శ్రీ ఎన్. సర్వేశ్వర రావ్ తండ్రి ఎన్. జగన్నాధరావ్ ...సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి సి. జ్యోతి భాయి భర్త ఎన్. నాగేశ్వర రావ్ ...సహ-రుణగ్రహీత, నివాసం:** ఇం.నెం. 29-123-1, మేలుపట్ల, పుంగనూరు, చిత్తూరు జిల్లా-517247. **రుణ నెం. AP-NLR-NLOR-A000000512** | 09-02-2025 & రూ. 43,47,546/- | 27.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఐటం నెం. 1: డాక్యుమెంట్ నెం. 5001/2021 క్రింద కవర్ చేయబడిన ఆస్తి - ఆస్తి యొక్క షెడ్యూల్:** చిత్తూరు జిల్లా, పుంగనూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, పుంగనూర్ మం॥, మేలుపట్ల సర్వే గ్రూప్, పుంగనూర్ మున్సిపాలిటీ, పుంగనూర్ టౌన్, 26వ బ్లాక్, వాటర్ చార్జ్ హెచ్.ఎస్.సి. 5234404000717, సర్వే నెం. 102/2లో కూల్చివేసిన ఇంటి డోర్ నెం. 29-163/1, అసెస్‌మెంట్ నెం. 1010007542 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎన్. దశరధరావ్ యొక్క ఇల్లు, దక్షిణం: శంకర్ రెడ్డి ఖాళీ స్థలం, పడమర: కృష్ణా రెడ్డి యొక్క ఇల్లు, ఉత్తరం: హక్కుదారుని స్థలం ఈ సరిహద్దుల కొలతలలో తూర్పు-పడమర: 27 అడుగులు లేదా 08.229 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 35 అడుగులు లేదా 10.668 మీటర్లు, దానికి సమానమైన 945 చ॥అ॥లు లేదా 105 చ॥గ॥లు మరియు అన్ని ఈజ్‌మెంట్ హక్కులు మరియు దానికి అనుబంధంగా. **ఐటం నెం. 2: డాక్యుమెంట్ నెం. 1962/2020 క్రింద కవర్ చేయబడిన ఆస్తి - ఆస్తి యొక్క షెడ్యూల్:** చిత్తూరు జిల్లా, పుంగనూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, పుంగనూర్ మం॥, మేలుపట్ల సర్వే గ్రూప్, పుంగనూర్ మున్సిపాలిటీ, పుంగనూర్ టౌన్, 29వ బ్లాక్, వాటర్ చార్జ్ హెచ్.ఎస్.సి. 5234404000190, సర్వే నెం. 102/2లోని ఇంటి డోర్ నెం. 29-165,అసెస్‌మెంట్ నెం. 1010007657 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎన్. దశరధరావ్ యొక్క ప్రహరీ గోడ, దక్షిణం: రత్న బాయి యొక్క ఇల్లు, పడమర: జి. జయమ్మ యొక్క ఇల్లు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు. ఈ సరిహద్దుల కొలతలలో తూర్పు-పడమర: 25 అడుగులు లేదా 7.625 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 35 అడుగులు లేదా 7.625 మీటర్లు, దానికి సమానమైన 69.55 చ॥అ॥లు లేదా 105 చ॥గ॥లు, స్థలం యొక్క విస్తీర్ణం తూర్పు-పడమర: 25 అడుగులు, ఉత్తరం-దక్షిణం: 35 అడుగులు, దానికి సమానమైన 625 చ॥అ॥లు, పైకప్పు గల ఇల్లు, అన్ని సౌలభ్య హక్కులు మరియు అనుబంధంతో. ఈ విధంగా పైన పేర్కొన్న రెండు ఐటములు లేదా ఒక భూమి మొత్తం 174.50 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉంటుంది, దీనిలో 20.57 చ॥గ॥ల విస్తీర్ణం లేదా 24.60 చ॥గ॥ల విస్తీర్ణం, పుంగనూరు మునిసిపాలిటీ కమిషనర్ జారీ చేసిన పర్మిట్ నెం: 1010/0121/B/PNGR/MTL/2021, తేదీ: 12-01-2022 ప్రకారం ఆమోదించబడిన ప్రణాళికలో రోడ్డు ప్రభావిత ప్రాంతంగా చూపబడింది, తద్వారా మిగిలినది 149.90 చ॥గ॥ల విస్తీర్ణం, (174.50 చ॥గ॥లు -24.60 చ॥గ॥లు) స్థలం మాత్రమే. | | |
| 22 | **1. శ్రీ పమంజి మధుసూధన్ తండ్రి పి. మార్కేండేయ ...రుణగ్రహీత, 2. శ్రీమతి పమంజి మార్కేండేయ తండ్రి పి. మస్తానయ్య ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** 1-2-208, వార్డు నెం. 6, కొల్లమిట్ట, సుళ్ళూరపేట, నెల్లూరు జిల్లా, పిన్-524121. **రుణ నెం. AP-NLR-NLOR-A000000176.** | 20-01-2025 & రూ. 15,53,440/- | 26.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, సుల్లూర్‌పేట్ సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, సుల్లూర్‌పేట రెవెన్యూ మం॥, సుల్లూర్‌పేట్ గ్రామ పంచాయతీ, ప్రస్తుతం సుల్లూర్‌పేట మున్సిపాలిటీ, సుల్లూర్‌పేట్ మజర, యర్రబాలెం అలియాస్ కొల్లమిట్ట గ్రా॥, సర్వే నెం. 75-1, ఎ. 7.30 సెంట్లు లేదా 2.956 హెక్టార్ల యొక్క భూమి, ఖాళీ స్థలం కొలతలు గల పాత డోర్ నెం. 6-267/3, కొత్త డోర్ నెం. 1-2-108, అసెస్‌మెంట్ నెం. 1152001280 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 12 వెడల్పు ప్యాసేజ్ స్థలం, పడమర: కార్యనిర్వాహకుడి యొక్క ఖాళీ స్థలం (దేవతియుగంధర్ రెడ్డి), ఉత్తరం: 9 అడుగుల వెడల్పు ప్యాసేజ్ స్థలం, దక్షిణం: కొళ్ళ బాలయ్య యొక్క ప్రహరీ గోడ, కొలతలు:- తూర్పు వైపు -ఉత్తరం దక్షిణం - 39 1/4 అడుగులు లేదా 11.963 మీటర్లు, దక్షిణ వైపు - తూర్పు పడమర - 18 1/2 అడుగులు లేదా 5.638 మీటర్లు, పడమర వైపు - ఉత్తరం దక్షిణం- 39 1/4 అడుగులు లేదా 11.963 మీటర్లు, ఉత్తరం వైపు - తూర్పు పడమర - 18 1/2 అడుగులు లేదా 5.638 మీటర్లు. ఈ సరిహద్దులలో 726.125 చ॥అ॥లు లేదా 80.68 చ॥గ॥లు లేదా 67.448 చ॥మీ॥లు లేదా 10 అంకణాలు 6.125 చ॥అ॥ల ఖాళీ స్థలం మరియు దానికి సంబంధించిన అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 23 | **1. శ్రీ ముతరాసి నాగభూషణం తండ్రి ఎం. రామమూర్తి ...రుణగ్రహీత, 2. శ్రీమతి ఎం. జయ ప్రియ భర్త ఎం. నాగభూషణం ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం:** డి.నెం. 3-19/3, జంగాలపల్లి, పెంగరగుంట, పలమనేరు, చిత్తూరు జిల్లా, పిన్-517408. **రుణ నెం. AP/MAD/GRMK/A000000061.** | 28-11-2024 & రూ. 7,25,429/- | 27.06.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** చిత్తూరు జిల్లా, పలమనేరు సబ్ రిజిస్ట్రార్, పలమనేరు మం॥, పెంగర్‌గుంట రెవెన్యూ గ్రా॥ మరియు పంచాయతీ, జంగాలపల్లె గ్రామము, ఆర్.ఎస్. నెం. 448 పైకి, 133.33 చ॥గ॥ల విస్తీర్ణములోని స్థలంలో నిర్మించబడిన ఇంటి డోర్ నెం. 3-19/3 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: రామచంద్రయ్యకు చెందిన ఇల్లు, ఉత్తరం: ఆనంద కు చెందిన ఇల్లు, దక్షిణం: శ్రీ వినాయక స్వామి దేవాలయం మరియు రోడ్డు. విస్తీర్ణం: తూర్పు నుండి పడమర వరకు రెండు వైపులా 40 అడుగులు లేదా 12.92 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం వరకు రెండు వైపులా 30 అడుగులు లేదా 9.144 మీటర్లు, పైన పేర్కొన్న మొత్తం వైశాల్యం 133.33 చ॥గ॥ల స్థలం మరియు నిర్మించిన ఇల్లు. | | |

**తేది: 28.06.2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్** **సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

# సాంబశివరెడ్డి సేవలు మరువలేనివి

**పేద గిరిజన రైతులకు ఉచితంగా వరి విత్తనాలు ఇవ్వడం సంతోషకరం**

**వివేక రైతు సంఘం బలోపేతానికి కృషి చేస్తా: మంత్రి సీతక్క**




**మంగపేట, జూన్27 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ నాయకులు, జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి సేవలు మరువలేనివని మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క ) అన్నారు. శుక్రవారం మండలం లోని అకినేపల్లి మల్లారం గ్రామంలో వివేకా ఎఫ్పిఓ, వికాస్ అగ్రి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వరి విత్తనాల పంపిణీ కార్యక్రమానికి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ లతో కలిసి రైతులకు విత్తన కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎంత చేసినా స్వచ్ఛంద సంస్థలు రైతు ఉత్పత్తిదారుల సహకారం సమాజానికి అవసరమని సీతక్క అన్నారు. మేలైన విత్తనాలు వాడి రైతులు అధిక దిగుబడి సాధించాలని ఆకాంక్షించారు. గత దశాబ్ద కాలంగా వ్యవసాయ రంగంలో విశేష సేవలు చేస్తున్న నాసిరెడ్డి సాంబశివరెడ్డి, పచ్చిపులుసు నరేష్ సేవలను మంత్రి సీతక్క కొనియాడారు. నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి గ్రామంలో వైకుంఠధామం నిర్మాణానికి ఇరువై లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించగా మంత్రి సీతక్క శాలువాతో సన్మానించి అభినందించారు. మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ మారుమూల గ్రామంలో పెద్ద విత్తన పంపిణీ కార్యక్రమం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని సాంబశివరెడ్డిని కోరారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందించేం దుకు ఎప్పుడూ ముందుంటుందన్నారు. రైతులు మేలైన విత్తనాలు వాడి మంచి దిగుబడులు సాధించాలని సూచిం చారు. జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి మాట్లాడుతూ ములుగు జిల్లాలో ఐదు వందల మంది గిరిజన రైతులకు వెయ్యి ఎకరాలకు విత్తన కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మంగపేట మండలంలోని తిమ్మాపురం, తక్కెళ్ళగూడెం, కేశవాపురం గ్రామాలకు చెందిన గిరిజన రైతులకు విత్తన కిట్లు పంపిణీ చేశారు. సీతక్క మంత్రి హోదాలో, బలరాం నాయక్ ఎంపీ హోదాలో తొలిసారిగా అకినేపల్లి మల్లారం గ్రామానికి విచ్చేయడంతో జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు, కార్యకర్తలు గజమాల, పూల మాలలు వేసి, పూల వర్షం కురిపించి డప్పు మేళ తాళాలు, ఆదివాసి ధింసా కళాకారుల నృత్యంతో టపాసులు పేల్చి ఘన స్వాగతం పలికారు.

# 243 సైలెన్సర్లు ధ్వంసం

**సీసీటీవీ కెమెరాల ద్వారా ట్రాఫిక్ నిబంధనల పర్యవేక్షణ**

**పోలీస్ కమిషనర్ గౌస్ ఆలాం ఐపిఎస్**



కరీంనగర్, జూన్ 27(నినాదం న్యూస్): కరీంనగర్ పట్టణంలో ట్రాఫిక్ సమస్యల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు ట్రాఫిక్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో డ్రంక్ అండ్ డ్రైవ్ అమలు చేసే విధానం, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారి వాహనాలను సురక్షిత కస్టడీలోకి తీసుకోవడం, కోర్టులో హాజరుపరిచి నిందితులకు జరిమానాలు, శిక్షలు పడేలా తీసుకుంటున్న చర్యలపై ఆయన ఆరా తీశారు. అంతేకాకుండా, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిని గుర్తించి ఫోటోల ద్వారా ఈ-చలాన్‌లు విధించడం వంటి అంశాలపై కూడా చర్చించారు. మోటార్ సైకిల్ సైలెన్సర్‌లను మార్చి అధిక శబ్దాన్నిచ్చే సైలెన్సర్‌లను బిగించి శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్న వారిని గుర్తించి, శుక్రవారం నాడు పోలీస్ కమీషనర్ సమక్షంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో రోడ్డు రోలర్ సహాయంతో 243 సైలెన్సర్‌లను ధ్వంసం చేసినట్లు తెలిపారు. నగరంలో పార్కింగ్ సమస్య ఉందని, దానిని అధిగమించేందుకు మున్సిపల్ అధికారులతో చర్చించి తగిన ప్రదేశాలను గుర్తించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని కమీషనర్ వెల్లడించారు.

కరీంనగర్‌లో నేటి నుండి సీసీటీవీ కెమెరాల ద్వారా ట్రాఫిక్ నిబంధనల పర్యవేక్షణ జరుగుతోందని ఆయన చెప్పారు. ముఖ్యమైన ట్రాఫిక్ ఉల్లంఘనలైన ట్రాఫిక్ సిగ్నల్ జంపింగ్, సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్, రాంగ్-సైడ్ డ్రైవింగ్, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్ ఉపయోగించడం, ట్రిపుల్ రైడింగ్, అతివేగం/ర్యాష్ డ్రైవింగ్ వంటి నిబంధనలలో దేనినైనా ఉల్లంఘించిన వాహనదారులకు ట్రాఫిక్ చలాన్‌లు జారీ చేయబడతాయని కమీషనర్ హెచ్చరించారు. అందువల్ల, కరీంనగర్ నగర పౌరులు మరియు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించి పోలీసులకు సహకరించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# పూరిజగన్నాథ రథోత్సవానికి ఎమ్మెల్యే ధన్‌పాల్ పూజలు



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 27 (నినాదం న్యూస్) :** ఇస్కాన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పూరిజగన్నాథ రథోత్సవానికి అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొని శ్రీకృష్ణుడు,సుభద్ర, బలరాముడులకు ప్రత్యేక పూజలు నిర్వహించి గుమ్మడికాయలతో దిష్టితీసి రాథయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఇస్కాన్ ఆధ్వర్యంలో పూరి జగన్నాథ్ రాథోత్సవాన్ని తలపించేలా మన ఇందూర్ లో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పూరిజగన్నాథుని రథయాత్రకు దర్శించుకోలేని భక్తులకు ఇందూర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన రథోత్సవం స్వామిని దర్శించుకునే అదృష్టాన్ని అందించారన్నారు. శ్రీకృష్ణ తత్వాన్ని, మహా భగవత్ సమస్త మానవాళి జీవనానికి గల ప్రాముఖ్యతను గత వారం రోజులుగా భక్తులకు భా సప్తాహం ద్వారా తెలియజేశారని అన్నారు. శ్రీకృష్ణుడు సకల శుభాలను అందించి భక్తుల కష్టాలను తీర్చేటటువంటి స్వామి నకు దర్శనమిస్తారని అన్నారు. కలియుగంలో పూరిజగన్నాథుని రూపంలో స్వామి భక్తులచే పూజలు అందుకుంటున్నారని ఆ థయాత్రలో స్వామిని దర్శించుకోవడం రథసేవ చేయడం మహాభాగ్యమని అన్నారు. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో పూరిజగన్నాథుని అనుగ్రహంతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కేంద్రప్రభుత్వం హిందూ ఆలయాల పునః నిర్మాణానికి పునుకుందని అన్నారు అందులో భాగంగా పూరి జగన్నాథ్ ఆలయా అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలో జగన్నాథ్ ఆలయనిర్మాణానికి స్థలం, ఆలయ నిర్మాణానికి సహకరిస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, ప్రముఖ న్యాయవాది కృపాకర్ రెడ్డి,సిద్ధ బలరామ్,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక కేటాయించాలి

**-స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ల నిర్వహణ.**

**-ప్రతి ట్రాక్టర్‌లోడ్ ఇసుకకు రూ. 200 చెల్లించాలి**

**-సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**



**ఖమ్మం, జూన్ 27(నినాదం ):** పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక కేటాయించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరాపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా మండలాల వారీగా ఎక్కడి నుంచి ఇసుక తీసుకోవాలో ప్రభుత్వం నిర్ణయించి ఇసుక రీచ్ లను కేటాయించిందని అన్నారు. మండలాల్లో ఎక్కడైనా ఇసుక తరలించే పాయింట్ అందుబాటులో ఉంటే ఆ వివరాలను తహసిల్దార్ అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు హౌజింగ్ శాఖ ఏఇ నుంచి ఏ సమయంలో ఎన్ని ట్రాక్టర్ల ఇసుక అవసరం ఉంటుందో వివరాలతో లేఖ అందించాలని అన్నారు. ఏఇ అందించిన లేఖ ఆధారంగా తహసిల్దార్ కూపన్ జారీ చేస్తారని, కూపన్ తో 3 రోజులలో సంబంధిత మండలానికి కేటాయించిన ఇసుక రీచ్ నుండి ఇసుక తెచ్చుకోవాల్సి ఉంటుందని, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంటాయని, స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ లు నిర్వహిస్తున్నామని, ప్రతి ట్రాక్టర్ లోడ్ ఇసుకకు 200 రూపాయలు తహసిల్దార్ కార్యాలయం వద్ద చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. 200 రూపాయలలో సగం వంద రూపాయలు మహిళా సంఘాలకు, 50 రూపాయలు స్థానిక గ్రామ పంచాయతీలకు, 50 రూపాయలు గ్రామీణ అభివృద్ధి శాఖకు వెళ్తాయని అన్నారు. ఉదయం 6.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే ఇసుక రీచ్ ల నుండి ఇసుక తరలించాల్సి ఉంటుందని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక కేటాయింపుపై అధికారులకు ఉన్న పలు సందేహాలను అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు. విపత్తు నిర్వహణ కోసం అవసరమైన సామాగ్రి ఏర్పాటుకు చర్యలు:- విపత్తు నిర్వహణ కోసం అవసరమైన పరికరాలు అందుబాటులో పెట్టేందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ అన్నారు. టార్చ్ లైట్, లైఫ్ జాకెట్, స్టీకర్ స్టైక్ సెట్స్, బోట్లు, జిప్ కవర్, గజ ఈతగాళ్లను ఎంత వరకు అందుబాటులో ఉన్నాయో పరిశీలించాలని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి మండల స్థాయిలో విపత్తు నిర్వహణ కమిటీ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ఆపద మిత్ర, గజ ఈతగాళ్లతో రెగ్యులర్ గా టచ్ లో ఉండాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 24 సభ్యులతో కూడిన ఎన్.డి.ఆర్.ఎఫ్, 24 సభ్యులతో కూడిన ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను స్టేషన్ చేసి పెట్టామని అన్నారు. సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా మైనింగ్ అధికారి సాయినాథ్, ఆర్డీవోలు నరసింహా రావు, ఎల్. రాజేందర్,డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, హౌజింగ్ ఏఇ లు, అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన తెలంగాణ ఉద్యమకారులు




**ఖమ్మం,జూన్ 27(నినాదం):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తామన్న 250గజాల స్థలం 10 లక్షలు ఇంటి నిర్మాణం కి ఆర్థిక సహాయం,ఉద్యమకారులకు పెన్షన్,హెల్త్ కార్డ్ లు తదితర హామీలను వెంటనే నెరవేర్చాలని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావొస్తున్న ఇచ్చిన హామీలను నెరవేర్చడంలేదని నిరసిస్తూ వందలాది మంది తెలంగాణ ఉద్యమకారులతో ఖమ్మంలోని స్థానిక మయూరి సెంటర్ నందు రాస్తారోకో నిర్వహించారు. సోనియా గాంధీ ఇచ్చిన 6వ గ్యారెంటీని వెంటనే అమలు చేయాలని లేకపోతే వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెప్తామని ఉద్యమకారులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ .కే.వి.కృష్ణారావు, జిల్లా అధ్యక్షుడు పసుపులేటి నాసరయ్య, అర్వపల్లి విద్యాసాగర్, పగడాల నరేందర్ ,లింగనబోయిన సతీష్,జడల వెంకటేశ్వర్లు, నెల్లూరి అచ్యుతరావు,బచ్చల పద్మా చారి,పాలకుర్తి కృష్ణ,LHPS చౌహాన్, సీపీఐ పార్టీ నాయకులు సింగ్ నరసింహారావు,మేకల శ్రీనివాస్ దేవిరెడ్డి విజయ్,గాదె లక్ష్మీనారాయణ, ఎస్కే సైదా, సిహెచ్ సీతామహాలక్ష్మి,ఫోరం జిల్లా మహిళ అధ్యక్షురాలు రెడ్డబోయిన వరలక్ష్మి,తీగల సతీష్,పునుకుల కోటేశ్, బత్తిని మధు గౌడ్, బురాన్,అసిఫ్ అహ్మద్,కోడిరెక్క ఉమాశంకర్ తదితరులున్నారు.

# నిరుపేదలకు జీవితం అంకితం చేసిన బోజ్జా తారకం

**ఆర్ పి ఐ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్**



**కరీంనగర్, జూన్ 27(నినాదం న్యూస్):** సామాజిక న్యాయం కోసం.నిరుపేదలకు న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయుడు బొజ్జా తారకం అని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ అన్నారు.స్థానిక కరీంనగర్ పట్టణంలో రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బొజ్జా తారకం 86 వ జయంతి ఉత్సవాలను కుతాడి శివరాజ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ, బొజ్జా తారకం.ఉమ్మడి అంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా రిపబ్లికన్ పార్టీలో పని చేసి నిరుపేదలకు న్యాయం కోసం పోరాడారు. అంతే కాదు సుప్రీం కోర్టు. హైకోర్టు న్యాయవాదిగా పని చేసి న్యాయ వ్యవస్థలో నిరుపేదలకు న్యాయం కోసం పోరాడారు అని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి న్యాయం కోసం పోరాడారు. బొజ్జా తారకం అలోచనలో పార్టీ కార్యకర్తలు. కుల సంఘాల నాయకులు పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజేయ్, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కే.శ్రీనివాస్,సీనియర్ అడ్వకేట్ పెద్యాల అంజయ్య, నోటిరీ వర్కర్ కనుకం రామకృష్ణ,అడ్వకేట్ సుద్దాల సురేష్, ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మానుపాటి రవి,అడ్వకేట్ మానుపాటి సంపత్ కుమార్, సుంకే గంగయ్య, మహేష్, రాహుల్, అజేయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు రాలేదని మనస్థాపనతో ఆత్మహత్యయత్నం



**వైరా జోన్ 27 (నినాదం న్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగల పాడు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరి కాలేదని కొనకల్ల ఉషారాణి (35) అనే మహిళ ఎక్స్పైరీ అయిపోయిన టాబ్లెట్లు మింగి ఆత్మహత్యాయత్నాని కి పాల్పడింది. వైరా మున్సిపాలిటీలోని గండగలపాడు గ్రామంలో కొనకల్ల ఉషారాణి అనే మహిళ కుటుంబంతో గత 20 ఏళ్లుగా అద్దె ఇంట్లో నివసిస్తుంది. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని చెప్పడంతో ఇంటి స్థలాన్ని కొనుక్కుంది. ఇందిరమ్మ గ్రామ కమిటీలో ఇల్లు లేని వారికి లిస్ట్ సేకరించారు. అప్పుడు తమ పేరు నమోదు చేసి ఇండ్లు మంజూరు చేసే సమయంలో గ్రామంలోని అధికార పార్టీ నాయకుడు తమకు ఇల్లు మంజూరు చేయకుండా అడ్డుకున్నాడని ఆరోపించింది. తమకు ఇల్లు ఇప్పించాలని అధికార పార్టీ నేతను అడిగితే నీకు ఇల్లు ఇచ్చేది లేదు నీకు దిక్కున్న చోట చెప్పుకో అని అనడంతో మహిళ మనస్థాపానికి గురై. కాలం చెల్లిన ట్యాబ్లెట్లను మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. విషయం తెలుసుకున్న స్థానికులు అంబులెన్స్ లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అధికార పార్టీ నాయకులు ఇండ్లు ఉన్నవారికి ఇంద్రమ్మ ఇల్లు కేటాయించారని డబ్బులు ఇచ్చిన వారికే ఇల్లు మంజూరు చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# కాంగ్రెస్ నేతలు తమ ఆత్మాభిమానాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారు

**బీజేపీ శాసనసభ ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 27 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ నేతలు తమ ఆత్మాభిమా నాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారని, ఢిల్లీకి గులాం లాగా కాంగ్రెస్ నేతలు పని చేయాలసిందేనని బీజేపీ శాసనసభ ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇందిరా గాంధీ కేవలం ప్రధాని పదవిని కాపాడుకోవడానికి ఎమర్జెన్సీ నిర్వహిం చారని విమర్శించారు. ఇందిరా గాంధీ ఓ నియంతలా వ్యవహరించారన్నారు. ఎమర్జెన్సీలో అనేక మంది బిజెపి, ఇతర ప్రతిపక్ష నేతలను జైల్లో వేశారని తెలిపారు. తప్పుడు హామీలతో ఎన్నికల్లో గెలవడం కాంగ్రెస్ కు అలవాటేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ ది కుటుంబ పాలన, గాంధీల పేరుతో కాంగ్రెస్ నేతలు కాలం వెల్లదీస్నారని తెలిపారు. సీఎం రేవంత్ ఇప్పటి వరకు 42 సార్లు ఢిల్లీ వెళ్లినా ఇప్పటికి రాహుల్ అపాయింట్మెంట్ దొరకని పరిస్థితి నెలకొందని అన్నారు. సీఎం రేవంత్ పదవి తుమ్మితే ఉడిపోయేలా ఉందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక, సామాజిక పరిస్థితులు మెరుగుపడటం లేదని తెలిపారు. అధికారంలో ఉన్నన్ని రోజులు దండుకోవాలని సీఎం, మంత్రులు, నేతలు చూస్తున్నారని విమర్శిం చారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ నెరవేర్చలేద న్నారు. సీఎం రేవంత్ అరెస్ట్ లతో భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ప్రజల పక్షాన బీజేపీ పోరాటం చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసాల పునాదుల మీద ఏర్పడిందన్నారు. సీఎం రేవంత్ రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని ధ్వజమెత్తారు. ఎంపీ అర్వింద్ వల్లే తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు సాధ్యం అయిందని తెలిపారు.

# హెూంగార్డులకు ఉలెన్ జాకెట్స్ పంపిణీ



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 27 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా హెూంగార్డ్స్ విభాగానికి శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఉలెన్ జాకెట్స్ పంపిణీ చేశారు. వర్షాకాలం, చలికాలంలో విధుల నిర్వహణ కష్టం అవుతదన్నముందు జాగ్రత్తతో నిజామాబాదులోని 369 మంది హెూంగార్డ్స్ కు వులెన్ జాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం, చలి కాలం సమీపిస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు ఈ వులెన్ జాకెట్స్ ను సద్వినియోగం చేసుకోవాలని, విధినిర్వహణలో కూడా క్యారీ చేసి అవసర నిమిత్తం ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా హెూంగార్డ్స్ విభాగం ఇన్చార్జ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సతీష్, వెల్ఫేర్ విభాగం రిజర్వ్ ఇన్స్పెక్టర్ తిరుపతి తదితరులు ఉన్నారు.

# డివిజన్ లలో నెలకొన్న సమస్యలపై పోరాటం

**సీపీఎం నగర కార్యదర్శి సుజాత**



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 27 (నినాదం న్యూస్) :**స్థానిక సమస్యలపై సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో జనరల్ బాడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి సుజాత మాట్లాడుతూ ప్రధానంగా ప్రతి డివిజన్ లలో మురికి కాలువలు, మంచినీటి సమస్య పెన్షన్లు, రేషన్ కార్డు, లేబర్ కార్డ్స్ సమస్య తీవ్రంగా ఉందని వీటి పైన పోరాటాలు చేస్తే తప్ప సమస్యలు పరిష్కారం అయ్యే పరిస్థితి లేదన్నారు. సిపిఎం పార్టీ ఎలాంటి పిలుపునిచ్చిన ప్రజల పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, నగర కమిటీ సభ్యులు నలవాల నరసయ్య, అనిత, అనసూయ, వివిధ వార్డులలో నుండి పార్టీ సభ్యులు హాజరయ్యారు.

# అర్హులైన పేదలు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

**ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఇందిరమ్మ గ్రామ కమిటీలు**



**వైరా, జూన్ 27 (నినాదం న్యూస్)** అర్హులైన పేదలు అందరికీ ఇంది రమ్మ ఇళ్లు ఇవ్వాలని, ఇందిరమ్మ గ్రామ కమిటీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తమకు నచ్చిన వారికి ఇందిరమ్మ ఇళ్లు కేటా యిస్తున్నారని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ అన్నారు. ఇందిరమ్మ పేరుతో గ్రామ, వార్డు కమిటీల వాళ్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, గండగలపాడు గ్రామంలో ఇంది రమ్మ ఇల్లు అర్హులైన పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం వద్ద గ్రామస్తుల ఆందోళన జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సొంత ఇల్లు లేక కిరాయికి ఉంటున్న వారికి కూడా ఇళ్లు ఇవ్వలేదని, ఇందిరమ్మ కమిటీల పేరుతో వాళ్లు తమకు ఇష్టం వచ్చిన వాళ్ల పేర్లు పెట్టి లిస్టు ఇచ్చారని, ఇచ్చిన లిస్టు ఆధారంగా స్పెషల్ ఆఫీసర్లు ఎంక్వయిరీ చేసినారు. కాని గ్రామంలో ఇల్లు లేని పేదలు ఎంతమంది ఉన్నారని, వాస్తవంగా అర్హులు ఎవరు అనేది అధికారులు సర్వే చేయాల్సి ఉంటుంది. కాని అలా చేయకుండా ఇందిరమ్మ కమిటీ వాళ్లు ఇచ్చిన పేర్లు వారికే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గత ఆరు నెలల నుండి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని అరిగిపోయిన రికార్డులు లాగా పాలకవర్గాలు చెబుతూ వర్షాకాలం ఖరీఫ్ సీజన్లో ఉన్న గుడిసెలు పీకేసినారని, గ్రామీణ ప్రాంతంలో కిరాయికి ఇల్లు లేక, ఆషాడ మాసం పేరుతో ఇల్లు కట్టుకునే పరిస్థితి లేని సమయంలో ఇల్లు మంజూరు చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, అర్హులైన పేదలు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, వైరా డివిజన్ కమిటీ సభ్యులు మచ్చ మణి, పట్టణ నాయకులు గుమ్మా నరసింహారావు, కామినేని రవి, పల్లెబోయిన కృష్ణ, పల్లెబోయిన వెంకటేశ్వర రావు, చింతయ్య, రామారావు, వాసిరెడ్డి విద్యాసాగర్ రావు, కిన్నెర మోతి, గొడ్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనాథ శవాలకు 'అన్నం సేవ' అంత్యక్రియలు



ఖమ్మం,జూన్ 27(నినాదం): ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల లో గుర్తుతెలియని ఓ మహిళ మరొక గుర్తు తెలియని మగ వ్యక్తి చికిత్స పొందుతూ గత పది రోజుల క్రితం చనిపోగా మృతదేహాలను వైద్య సిబ్బంది మార్చరీలో భద్రపరిచినారు ఇప్పటివరకు మృతదేహాల కొరకు ఎవరూ రానందున పోలీసులు మరియు వైద్యశాల సిబ్బంది ఈ రెండు మృతదేహాలను అనాథ మృతదేహాలుగా భావించి మృతదేహాలను అంత్యక్రియలు చేయు నిమిత్తం పోలీస్ వారు వైద్యశాల సిబ్బంది సమాచారం మేరకు అన్నం ఫౌండేషన్ అన్నం ఫౌండేషన్ నర్సరీ వద్దకు చేరుకొని పోలీసులు వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాలను స్వాధీనం చేసుకొని బల్లేపల్లి వైకుంఠ ధామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాస రావుతోపాటు సిబ్బంది పాల్గొన్నారు .

# ప్రభుత్వ వైద్య పీహెచ్సీ సబ్ సెంటర్లో మౌలిక వసతులు కల్పించాలి



**ఖమ్మం,జూన్ 27 (నినాదం):** ప్రభుత్వ వైద్య పీహెచ్సీ సబ్ సెంటర్‌లో మౌలిక ఆస్తులు కల్పించాలని ఐద్వా ఖానాపురం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరానగర్ PHC సబ్ సెంటర్లో శుక్రవారం సర్వే చేయడం జరిగింది. రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి మాట్లాడుతూ పల్లె దావఖాన పరిధిలో 5000 నుండి 10000 మంది జనాభా ఉంటుంది దానికి సరిపడా స్టాపు లేరని వచ్చే పేషెంట్లకు సరిపడా మందులు లేవన్నారు.చిన్నగదిలో హాస్పిటల్ నడుస్తుందని కూర్చోవడానికి బల్లాలు కూడా లేవు పల్లె దవఖానకు ప్రభుత్వ ప్రత్యేక నిధులు, స్టాఫ్‌ను పెంచాలి అనేకమంది ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ కు వెళుతున్నారు వారి ఆర్థిక పరిస్థితులో ఉన్నారు. ప్రజలు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ప్రభు త్వం కాబట్టి aidwa రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సర్వే చేయడం జరిగింది. కరెంటు సౌకర్యం కూడా 4సంవత్సరాల నుంచి లేదు చీకటి గదిలో పేషెంట్లను చూసే దుస్థితిపట్టింది.దీనిపై ప్రభుత్వం స్పందించలని ఐద్వాగ డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు పందుల నాగమణి కత్తుల అమరావతి తాళ్లపూడి మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మా లక్ష్యం గ్రామీణ సౌభాగ్యం అదే మా నినాదం

**కేడిసిసి బ్యాంక్ మేనేజర్ మాధవి సేవలు అభినందనీయం**

**వీడ్కోలు సమావేశంలో కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్**




**జమ్మికుంట, జూన్ 27 (నినాదం న్యూస్) :** గ్రామీణ సౌభాగ్యమే మా లక్ష్యం అనే నినాదంతో కేడీసీసీ బ్యాంకు సేవలు అందిస్తున్నామని కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్ అన్నారు. కేడీసీసీ జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ బి మాధవి జమ్మికుంట నుండి సైదాపూర్ కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన వీడుకోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ గా మాధవి అందించిన సేవలు అద్భుతం అని తాను ఎక్కడ పని చేసిన అక్కడ బ్యాంకు లావాదేవీలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ అటు ప్రజలకు ఇటు బ్యాంకు యజమాన్యానికి మంచి పేరు తీసుకువచ్చిందని వారు కొనియాడారు. 2021 లో జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించినప్పుడు 90 కోట్ల రూపాయల టర్నోవర్ ఉండగా సుమారు మూడున్నర సంవత్సరాల కాలంలో 140 కోట్లకు బ్యాంకు టర్నవర్ ను పెంచి బ్యాంకును అభివృద్ధి పథంలో నడిపించారని రమేష్ పేర్కొన్నారు. బ్యాంకు అభివృద్ధి విషయంలో మాధవి చేసిన సేవలు అభినందనీయమని ఆమెకు సహకరించిన సిబ్బందికి ఫ్యాక్స్ చైర్మన్ లకు సీఈఓ లకు రమేష్ శుభాకాంక్షలు తెలిపారు. బ్యాంకు ఉద్యోగం అంటే కత్తి మీద సాము లాంటిదని అలాంటిది కేడీసీసీ బ్యాంకు మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించి సమర్థవంతంగా తన విధి నిర్వహణను సాటి ఉద్యోగులను జాగ్రత్తగా కాపాడుకున్న ఘనత ఆమెకే దక్కుతుందని వారు అన్నారు. ఇక్కడ నుండి బదిలీపై సైదాపూర్ కు వెళ్లినప్పటికీ ఇదే ఉత్సాహంతో అక్కడ కూడా బ్యాంకును అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని ఆమెకు సూచించారు. అంతరం ఆమెను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

**మీ అందరి సహకారం మరువలేనిది... మేనేజర్ మాధవి...**

జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ గా గత మూడున్నర సంవత్సరాలుగా సాధ్యమైనంత వరకు సేవలు అందించాలని నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నానని కస్టమర్లే మనకు దేవుళ్ళని వారి అట్లా మర్యాదగా ప్రవర్తిస్తే మనకు వ్యాపారం అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు. జమ్మికుంటకు రావడానికి మొదట భయపడ్డానని కానీ ఇప్పుడు వెళ్తుంటే బాధగా ఉందని ఆమె అన్నారు. మళ్లీ అవకాశం ఉంటే జమ్మికుంట కు రావడానికి ప్రయత్నం చేస్తానని నాకు సహకరించిన ఫ్యాక్స్ చైర్మన్ లకు సీఈఓ లకు బ్యాంకు డైరెక్టర్లకు చైర్మన్ కొండూరు రవీందర్రావు కు సీఈఓ సత్యనారాయణ వైస్ చైర్మన్ పింగళి రమేష్ కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. నా మూడున్నర సంవత్సరాల ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని నా తర్వాత వచ్చే మేనేజర్ కు కూడా మీరు ఇలాగే సహాయ సహకారాలు అందించి బ్యాంకును మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని ఆమె సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ కరీంనగర్ జిల్లా వైస్ చైర్మన్ పింగళి రమేష్ ధర్మారం పిఏసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి తనుగుల చైర్మన్ వెంకటేశ్వరరావు తోపాటు డైరెక్టర్లు బ్యాంకు సిబ్బంది లక్ష్మణ్ రుక్సానా మహమ్మద్ లాల్ మహమ్మద్ బి రాము ఎండి రూహా ఎండి అమిత ఆదిత్య రావు ఐలయ్య సందీప్ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# మాట ఇస్తే మడమ తిప్పని సీఎం రేవంత్ రెడ్డి

- నాడు మాట ఇచ్చిండు నేడు నెరవేర్చుతుండు
- ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం
- హుజురాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత



**జమ్మికుంట, జూన్ 27 (నినాదం న్యూస్):** హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు లో నివాసం ఉంటున్న రాసపల్లి సరూప రవి దంపతులకు అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు నెరవేర్చలేదని వర్షాకాలంలో వాళ్ళు పడుతున్న ఇబ్బందులు చూసి ఆరోజు నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు స్పందించి,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మీకు ఇందిరమ్మ పథకంలో మీకు ఇల్లు ఇస్తామని చెప్పి మాట ఇచ్చి ఇచ్చిన మాటను నేడు నిలబెట్టుకున్నామని హుజురాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వేముల పుష్పలత తెలిపారు. శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల పథకం వాళ్లకు మంజూరు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ నాయకత్వంలో హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ఆరోజు ఇచ్చిన మాటను ఈరోజు నెరవేర్చి వారికి ఇందిరమ్మ ఇళ్ల ద్వారా వాళ్ల సొంతింటి కలను నెరవేర్చి ముగ్గు వేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఇంటి లబ్ధిదారులు హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ కి పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలతకి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్స్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేదీ: 09.05.2024 | డిమాండ్ నోటీసు తేదీ: 24.05.2025 |
|---|---|---|
| **(1) డి పవన్ కుమార్ తండ్రి జగదీశ్వర్ రెడ్డి,** వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: పాల వ్యాపారం, నివాసం: ఇం.నెం. 17-1-39, సుబ్రమణ్య పార్క్ వెనుక వైపు, సైదాబాద్ (గ్రా॥ & మం॥), హైదరాబాద్ (జిల్లా), పిన్ కోడ్: 500059, ఫోన్ నెం: 6300067594. **(2) భాగ్యమ్మ భర్త డి పవన్ కుమార్,** వయస్సు: 35 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 17-1-39, సుబ్రమణ్య పార్క్ వెనుక వైపు, సైదాబాద్ (గ్రా॥ & మం॥), హైదరాబాద్ (జిల్లా), పిన్ కోడ్: 500059, ఫోన్ నెం: 8106004979. **(3) వి విజయ్ కుమార్ తండ్రి వి రాములు,** వయస్సు: 45 సంవత్సరాలు, వృత్తి: రియల్ ఎస్టేట్, నివాసం: ఇం.నెం. 45-53/1, కెడిఆర్ నగర్, వనపర్తి (మం॥ & జిల్లా), పిన్ కోడ్: 509103, ఫోన్ నెం: 9490985779. ...**రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు.** | రుణము మొత్తం రూ. 25,00,000/- | రావలసిన బకాయి మొత్తం రూ. 35,63,296/- |

**WANAPTF2303300009 - స్థిరాస్తి యొక్క వివరణ: షెడ్యూల్ "ఎ":** మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, యేదిర గ్రా॥ వద్ద సర్వే నెం. 636/2ఎ, డబ్ల్యు-12, బి-2 లలో 1195.83 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 7 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 50-00 అడుగుల రోడ్డు, **పడమర:** ఇతరుల భూమి, **ఉత్తరం:** ప్లాట్ నెం. 8, **దక్షిణం:** ప్లాట్ నెం. 5 (ప్లాట్ నెం. 6 మోడ్ ప్రకారం).

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 21.06.2025, ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## OFFICE OF THE RECOVERY OFFICER - I/II
## DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT1)
3rd Floor, Triveni Complex Abids, Hyderabad 500001

**DEMAND NOTICE**

**NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.**

RC/295/2020 11-03-2025

**CANARA BANK**
**Versus**
**KATHULA SRIKANTH Kathula**

To
**(CD 1) Kathula Srikanth Kathula K Maraiah** S/o K. Maraiah, Aged Major, H.no. 5-8-102/1, Anand Nagar, Nalgonda-508001. Nalgonda, Telangana-508001

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 1) in **OA/712/2019** an amount of **Rs 4047466.09 (Rupees Forty Lakhs Forty Seven Thousands Four Hundred Sixty Six And Paise Nine Only)** along with pendentellite and future interest @ 14 % Simple Interest Yearly w.e.f. **11/11/2019** till realization and costs of **Rs 67190 (Rupees Sixty Seven Thousands One Hundred Ninety Only)** has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on **23-07-2025** at 10:30 a.m. for further proceedings.

5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date **11-03-2025**

**Recovery Officer**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT1)**

# డా.భూమ్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇచ్చి గౌరవించాలి

- గాండ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు జక్కం సంపత్ కుటుంబానికి అండగా ఉంటాను
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

**కరీంనగర్, జూన్ 27(నినాదం న్యూస్) :** శుక్రవారం రోజున పలువు రిని పరామర్శించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఏం ఎల్ సి కవిత ముందుగా జాగృతి నాయకులు జాడి శ్రీనివాస్ నివాసానికి వెళ్లి అక్కడ బిసి సంఘాల నాయకులతో జాగృతి సభ్యులతో కలిసి మాట్లాడారు. అనంతరం డాక్టర్ భుంరెడ్డి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం గండ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు జక్కం సంపత్ ఇటీవల మరణించారు వారి నివా సానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు బిసి సంఘాలలో చాలా చురుకుగా సంపత్ పాల్గొన్నారని వారి కుటుంబానికి అండగా ఉంటాను అని అన్నారు అదేవిధంగా డాక్టర్ భుంరెడ్డి నివాసం మాట్లాడుతూ, తెలంగాణ లోనే మొట్టమొదటి జనరల్ సర్జన్, కరీం నగర్ కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ భూంరెడ్డి కి పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ కల్వ కుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. ఇటీవల మరణించిన డాక్టర్ భూంరెడ్డి కుటుంబ సభ్యులను కవిత శుక్రవారం కరీంనగర్ లోని వారి నివాసంలో పరామర్శించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులు డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి, డాక్టర్ సుధ, డాక్టర్ రామ, డాక్టర్ రవీందర్ రెడ్డితో కలిసి మీడియా తో మాట్లాడారు. దేశ మొదటి ప్రధాని నెహ్రూకి ఢిల్లీ ఎయిమ్స్ లో చికిత్స చేసిన డాక్టర్ భూమ్ రెడ్డి విదేశాలకు వెళ్లే అవకాశాలు వచ్చినా వదులుకొని కరీంనగర్ వైద్య సేవలు అందించారని గుర్తు చేశారు. అందుకే ఆయనను పేదల డాక్టర్ అంటారని తెలిపారు. వైద్య రంగానికి ఎన్నో సేవలు అందిం చిన డాక్టర్



భూమ్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇచ్చి గౌరవించు కోవాలన్నారు.కరీంనగర్ వైద్య పితామ హుడిగా భూమ్ రెడ్డికి పేరు ఉందన్నారు. రేకుర్తి కంటి ఆస్పత్రి, సుశ్రుత క్యాన్సర్ హాస్పిటల్ స్థాపనలో కీలకంగా వ్యవహరించారని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ, ఐఎంఏలోనూ విశిష్ట సేవలు అందించారని అన్నారు. వైద్యరంగంలో ఆయన సాగించిన కృషికి అనేక గోల్డ్ మెడల్స్ అందుకున్నారని తెలిపారు. డాక్టర్ భూం రెడ్డికి పద్మశ్రీ అవార్డు ఇప్పించడానికి స్థానిక ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి చేయాలని కోరారు.పరామర్శించిన వారిలో జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు దవ వసంత, బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్, జాగృతి నాయకులు జాడి శ్రీనివాస్, తానిపర్తి తిరుపతి రావు, పోన్నం అనిల్ గౌడ్, బిసి సంఘం నాయకులు వారాల శ్రీనివాస్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యం యాదవ్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు కనకయ్య, గంటల రేణుకా, సత్తు సంతోష్, ఉయ్యాల విష్ణు తదితరులు ఉన్నారు.



# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- సుడా చైర్మన్ కోమిటీ రెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్, జూన్ 27(నినాదం న్యూస్) :** పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.సప్తగిరి కాలనిలోని కోదండ రామాలయం పక్కన సప్తగిరి కాలని కమ్యూనిటీ భవన నిర్మాణానికి పది లక్షలు కేటాయించి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.కిసాన్ నగర్ లోని క్రిస్టియన్ స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణానికి పది లక్షలు మంజూరు చేసి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక నాయకుల, ప్రజల కోరిక మేరకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపడుతున్నామని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి ఒకవైపు సంక్షేమం ఒకవైపు కొనసాగుతోందని రాబోయే రోజుల్లో ఇంకా నిధులు వెచ్చించి ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి,దిండిగాల మహేష్,తుమ్మల రమేష్ రెడ్డి,గౌతమ్ రావు,రామయ్య, కేశవరెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
यूनियन बैंक ऑफ़ इंडिया Union Bank of India

మహబూబ్‌నగర్ రీజియన్

**బంగారు ఆభరణముల వేలము ప్రకటన**

ఈ క్రింద చూపబడిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శాఖలోని ఖాతాదారులు, తమ బంగారు వస్తువుల హామీపై వ్యవసాయేతర అవసరాలకై పొందిన అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చినను అప్పులు తిరిగి చెల్లించమని కారణముగా బ్యాంక్ నిబంధనల ప్రకారం తేది: 11.07.2025న సా. 04.00 గం॥లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. ఈ క్రింది శాఖలో బహిరంగ వేలము వేయబడును.
ఈ క్రింద సూచించిన వివరములు తేది: 25.06.2025 నాటి వరకు అందుబాటులో ఉన్నవి. తేది: 26.06.2025 తరువాత చోటుచేసుకొనే మార్పులను వేలము రోజు పరిగణనలోకి తీసుకోబడదు.

**బంగారు ఆభరణముల వేలము వేయు వివరములు**

| క్ర.సం. | రుణగ్రస్తుని పేరు | ఖాతా నెం. | మొత్తం బరువు గ్రా॥లలో |
|---|---|---|---|
| **చిట్యాల బ్రాంచ్, నల్గొండ జిల్లా** | | | |
| 1 | పోతురాజు భాగ్యమ్మ | 132216540005191 | 10.70 |
| 2 | పోతురాజు భాగ్యమ్మ | 132216540005192 | 26.20 |
| **దేవరకొండ బ్రాంచ్, నల్గొండ జిల్లా** | | | |
| 1 | పొదెళ్ళ పెద్దిరాములు | 011316540009473 | 19.30 |
| 2 | నేనావత్ బలరాం | 011330100241668 | 10.00 |
| **దిండి బ్రాంచ్, నల్గొండ జిల్లా** | | | |
| 1 | అవుత అంకల్ | 098816630000309 | 17.50 |
| **ఐజ బ్రాంచ్, జోగులాంబ గద్వాల జిల్లా** | | | |
| 1 | ఈడిగ రామాంజనేయులు గౌడ్ | 284916540010899 | 45.30 |
| **కొండ మల్లేపల్లి, నల్గొండ జిల్లా** | | | |
| 1 | తొటకూరి ధానమ్మ | 214116540015428 | 24.70 |
| **మోమిన్‌పేట బ్రాంచ్, వికారాబాద్ జిల్లా** | | | |
| 1 | చింతలపల్లి సురేష్ | 086316540004514 | 30.00 |
| **వికారాబాద్ బ్రాంచ్, వికారాబాద్ జిల్లా** | | | |
| 1 | కుమ్మరి రోజ | 061316540001311 | 20.20 |

**షరతులు:** (1) ఖాతాదారులలో ఎవరైనా బ్యాంకు వారి నోటీసులు ఏ కారణము చేతనైనా అందని యెడల నోటీసు తిరిగి వచ్చిన యెడల వారికి కూడా ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. (2) ఖాతాదారులకు ఎవరైనా మరణించియుండిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. (3) తాకట్టుదారులు ఇదే చివరి నోటీసుగా భావించి, బకాయి చెల్లించగలరు. తదుపరి ఆక్షేపణలు అంగీకరించబడవు. (4) వేలంనందు పాల్గొనదలచినవారు PAN కాపీతో బయానా క్రింద రూ. 10,000/- తేది: 11.07.2025న ఉ. 10.00 గం॥ల నుండి సా. 04.00 గం॥లలోపు పైన తెలిపిన శాఖలో చెల్లించి వేలంలో పాల్గొనగలరు. (5) హెచ్చు పాటదారులు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. (6) ఎటువంటి కారణము లేకుండా వేలం రద్దుగాని, వాయిదా వేయుటకు బ్యాంకు శాఖ వారికి అధికారము కలదు. (7) వివరాలకు శాఖాధిపతిని బ్యాంకు పనివేళలలో సంప్రదించండి.

తేది: 27.06.2025 సం/- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## ఇందిరమ్మ ఇండ్లతో పేదల కళ్ళల్లో ఆనందం

- ఇచ్చిన మాట నిలబెట్టుకునేది కాంగ్రెస్ ప్రభుత్వం
- జమ్మికుంట మండల మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న



**జమ్మికుంట, జూన్ 27 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆర్ గ్యారంటీ లతోపాటు మరెన్నో సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్రంలో ప్రజలు మెచ్చే విధంగా ప్రజా పాలన అందిస్తున్నారని జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు తోట స్వప్న అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వారి కలను ప్రభుత్వం నిజం చేసిందని ఆమె అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నియోజకవర్గం లో ప్రణవ్ బాబు పేదల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతూ పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆమె తెలిపారు. శుక్రవారం మండలంలోని మడిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు పొందిన లబ్ధిదారుల కు ముగ్గు పోసి ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. పేదల సొంతింటి కలను నిజం చేసిన ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో నేడు స్వర్ణామృత ప్రాసన కార్యక్రమం



**జమ్మికుంట, జూన్ 27 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని వెంకటాద్రి నగర్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వికాస తరంగిణి వారు చిన్నపిల్లలకు స్వర్ణామృత ప్రాసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి వారి మంగళ శాసనములతో వికాస తరంగిణి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఉచితంగా ఆరు నెలల వయస్సు ఉన్న పిల్లల నుండి 16 సంవత్సరాల పిల్లల వరకు నేడు ఉదయం ఏడు గంటల నుండి 9 గంటల వరకు స్వర్ణామృత ప్రాసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని పట్టణ ప్రజలతోపాటు పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకొని మీ పిల్లలను దీర్ఘకాలిక రోగాల బారిన పడకుండా కాపాడుకోవాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదవకాశాన్ని చిన్న పిల్లలు ఉన్న తల్లిదండ్రులు బంధువులు వినియోగించుకోవాలని వారు సూచించారు. ఏమైనా సమాచారం కొరకు ఎదులాపురం వెంకటేష్, సమ్మయ్య వారి సెల్ నెంబర్ 7893426429, 9959974129 నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

# కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో వైద్య శిబిరం

**జమ్మికుంట, జూన్ 27 (నినాదం న్యూస్):** వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల కేశవపూర్ లోని కస్తూరిభా గాంధి బాలికల గురుకుల విద్యాలయంలో డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న 34 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగినది.ఈ సందర్భంగా విద్యాలయంలోని బాలికలకు డాక్టర్ సంధ్యారాణి హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, రక్త హీనత వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల గురించి, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య, మెదడువాపు, టైఫా యిడు, జాండిస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్ష ణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి క్లుప్తంగా బాలికలకు వివరించి చెప్పినారు. చేతుల పరిశుభ్రత గురించి మరియు హ్యాండ్ వాష్ చేసే పద్ధతులు గురించి చెప్పినారు. బయటి తిను బండారాల జోలికి పోకుండా, మంచి పోషక పదార్థాలు తీసుకోవాలన్నారు. ఆకుకూరలు, పాలు, పండ్లు మరియు గ్రుడ్లు తీసుకున్నట్లయితే రక్త హీనత రాకుండా ఉంటుంది అన్నారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చి పరీక్షలు చేహించుకోవాలని బాలికలకు సూచించారు. ఈ




కార్యక్రమములో డాక్టర్ సంధ్యారాణి, హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి, సూపర్ వైజర్ అరుణ, విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ సుప్రియ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏ ఎన్ ఎం లు సరళ,రమాదేవి ఆశా కార్యకర్త స్వప్న,ఉపాధ్యాయురాళ్లు విద్యాలయ బాలికలు పాల్గొన్నారు

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
यूनियन बैंक ऑफ़ इंडिया Union Bank of India

కొండమల్లెపల్లి బ్రాంచ్ (SOL Id: 21411) - మహబూబ్‌నగర్ రీజియన్, ఫోన్: 9494675667.
E-MAIL ID: UBIN0821411@UNIONBANKOFINDIA.BANK;

**అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 6(2)/8(6)**

**Ref: 21411/SARFAESIA/Sale Notice/901377092-3/2025-26 Date: 27.06.2025**

**దిగువవారికి: రుణగ్రహీత/దరఖాస్తుదారు:** మెస్సర్స్ తిరుమల ట్రేడర్స్ ప్రతినిధిగా దాని **ప్రొప్రైటర్ శ్రీమతి దొడ్డి నాగ ప్రసన్న భర్త దొడ్డి రమేష్, చిరునామా-1,** ఇం.నెం. 2-15, 1,2,3, సాగర్ రోడ్, కొండమల్లెపల్లి, నల్గొండ జిల్లా, తెలంగాణ-508247. **చిరునామా-2,** ఇం.నెం. 18-54, గాంధీ నగర్, దేవరకొండ, నల్గొండ జిల్లా, తెలంగాణ-508248, మొబైల్ నెం. 9948489429 & 9063894471, ఇ-మెయిల్ ఐడి: NAGAPRASANNADODDI@GMAIL.COM; **ప్రొప్రైటర్: శ్రీమతి దొడ్డి నాగ ప్రసన్న భర్త దొడ్డి రమేష్, చిరునామా-1,** ఇం.నెం. 2-15,1,2,3, సాగర్ రోడ్, కొండమల్లెపల్లి, నల్గొండ జిల్లా, తెలంగాణ-508247. **చిరునామా-2,** ఇం.నెం. 18-54, గాంధీ నగర్, దేవరకొండ, నల్గొండ జిల్లా, తెలంగాణ-508248, మొబైల్ నెం. 9948489429 & 9063894471, ఇ-మెయిల్ ఐడి: NAGAPRASANNADODDI@GMAIL.COM;

**సర్/మేడమ్,**

**విషయం:** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద బ్యాంక్‌కు రావలసిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు **శ్రీమతి దొడ్డి నాగ ప్రసన్న భర్త దొడ్డి రమేష్** కు చెందిన ఆస్తి అమ్మకము.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 21411-కొండమల్లేపల్లి బ్రాంచ్, నల్గొండ జిల్లా-508243** వారు **తేది: 03.02.2025తో డిమాండ్ నోటీస్** జారీ చేసి నిర్ణీత గడువులోగా బకాయిలను తిరిగి చెల్లించమని కోరడమైనది, కానీ నిర్ణీత సమయంలోగా సదరు నోటీసులో తెలిపిన మొత్తమును చెల్లించుటలో మీరు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడుతూ సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను **తేది: 28.04.2025న** లాంఛనముగా స్వాధీనం చేసుకోవడమైనది.

సెక్యూర్డ్ ఆస్తిని లాంఛనముగా స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు చెందిన బకాయిలు చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావునా ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి **30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం** నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతోపాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.

ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా బ్యాంక్‌కు చెందిన బకాయి మొత్తము తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద మీ ఆస్తిని విడిపించుకొనవచ్చును.

**ఆస్తి షెడ్యూల్:**

**శ్రీమతి దొడ్డి నాగ ప్రసన్న భర్త దొడ్డి రమేష్** కు చెంది ఉండి తెలంగాణ రాష్ట్రం-508243, నల్గొండ జిల్లా, కొండమల్లేపల్లి గ్రా॥, నాగార్జున సాగర్ రోడ్‌లోని సర్వే నెం. 66, బ్లాక్ న ఎం. 2లో 73.33 చ॥గ॥లు లేదా 61.32 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 8 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 7, **పడమర:** ప్లాట్ నెం. 9, **ఉత్తరం:** 18'-0" అడుగుల ఇంటర్నల్ రోడ్డు, **దక్షిణం:** కొండమల్లేపల్లి నుండి నాగార్జున సాగర్ పిడబ్ల్యుడి రోడ్డు.

ప్రదేశం: కొండమల్లేపల్లి, తేది: 27.06.2025
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొండమల్లేపల్లి

# ఆరుగురు దొంగల అరెస్ట్ : 33 బైక్‌లు స్వాధీనం

- కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్

**కరీంనగర్, జూన్ 27(నినాదం న్యూస్):** కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడిన ఆరుగురు దొంగలను అరెస్ట్ చేసి, వారి నుండి మొత్తం 33 బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ శుక్రవారం తెలిపారు.కమీషనర్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో కమీషనర్ మాట్లాడుతూ,కరీంనగర్ టూ టౌన్ పరిధిలోని పద్మనగర్‌లో టూ టౌన్, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా శుక్రవారం ఉదయం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, రెండు మోటార్ సైకిళ్ళపై ట్రిపుల్ రైడింగ్ లో వెళ్తున్న ఆరుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, వీరు కరీంనగర్ కమీషనరేట్, సిరిసిల్ల జిల్లా పరిధిలో




మొత్తం 12,27,000 రూపాయల విలువగల, 33 మోటార్ సైకిళ్లను దొంగిలించినట్లు తేలింది. ఈ దొంగతనాలకు సంబంధించి మొత్తం ఆరు పోలీస్ స్టేషన్లలో 22 కేసులు నమోదు చేసినట్లు పోలీస్ కమీషనర్ వెల్లడించారు.ఈ అరెస్టులతో మోటార్ సైకిల్ దొంగతనాలకు అడ్డుకట్ట పడిందని, ప్రజలు తమ వాహనాల భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమీషనర్ సూచించారు.ఈ నిందితులను పట్టుకుని, దొంగిలించబడిన 33 బైకులు స్వాధీనం చేయడంలో కృషి చేసిన టౌన్ ఏసీపీ వెంకటస్వామి , టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి , సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కోటేశ్వర్ వన్ టౌన్, జాన్ రెడ్డి త్రీ టౌన్ ఇతర సిబ్బందిని పోలీసు కమీషనర్ రివార్డు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.

# అల్ఫోర్డ్ స్కూల్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు

- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి

**కరీంనగర్, జూన్ 27(నినాదం న్యూస్) :** బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రానికి ప్రతీకాని, కులమతాలకు అతీతంగా జరుపుకునేటువంటి పండుగని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.నరేం దర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ బోనం ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఆతిధిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి అమ్మవారికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆషాడమాసంలో జరుపుకునే బోనాల పండుగ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చాలా గొప్పగా వేడుకగా కుటుంబ సభ్యుల మధ్యన దేదీప్యమానంగా జరుపుకుంటారని తెలిపారు. మన రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదులో నెలరోజుల పాటు తెలుగు ప్రజలందరూ వారి కుటుంబ సభ్యులతో కలిసి బోనాల పండుగను ఘనంగా జరుపు కుంటారని తెలుపుతూ, ఆషాడమాసంలోని ప్రతి ఆదివారం రోజున వివిధ రూపాలలో మహంకాళి మాతను కొలుస్తారని ఆ సాంప్రదాయాన్ని నేటికీ కొనసాగిస్తూ అమ్మలను గన్న ఆ అమ్మ యొక్క ఆశీస్సులు మనందరి మీద ఉండే విధంగా పూజలు చేస్తారని వారు చెప్పారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో సైతం ఈ సంప్రదాయాన్ని కొనసాగించడం అమ్మవారి యొక్క ఆశీస్సులనే అభిప్రాయపడ్డారు.
ప్రతి ఒక్కరు తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయమైన బోనాల పండుగను ఘనంగా జరుపుకుని ప్రతి ఇంట సుఖ సంతోషాలతో పాటు ఆయురారోగ్యాలు వర్ధిల్లాలని పూజలు చేసి అమ్మవారిని ప్రార్థించాలని తెలిపారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రధానంగా విద్యార్థిని ప్రదర్శించినటువంటి



భవిష్యవాణి ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాకాల వ్యాధుల పట్ల అవగాహన ర్యాలీ



**జవహర్‌నగర్, జూన్ 27 (నినాదం న్యూస్):** సీజనల్ వ్యాధుల పట్ల వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సందీప్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వంద రోజులు యాక్షన్ ప్లాన్ లో భాగంగా శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో డెంగ్యూ నివారణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తల గూర్చి, స్పెషల్ శానిటేషన్ ప్రోగ్రామ్ తదితరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మున్సిపల్, ఆరోగ్య సిబ్బందిచే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో ఈ వర్షాకాలం ముఖ్యంగా వర్షపు నీరు నిల్వ ఉండకుండా, దోమలు ఈగలు రాకుండా శుభ్రత పరిశుభ్రత విషయంలో ప్రజలు అత్యంత జాగ్రత్తతో మెలగాలని సూచించారు. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మురుగునీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, దోమల నివారణకు పిచికారి మందులు దోమల నివారణ మందులను ఉపయోగించాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితేనే రోగాలు దరి చేరవని తద్వారా ఆరోగ్య జవహర్ నగర్ రూపొందించవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ విక్రమ్, వార్డ్ ఆఫీసర్ సురేష్, మున్సిపల్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పార్క్ స్థల కబ్జా నివారణకు..

# హైడ్రా కమిషనర్ సత్వర స్పందన

- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు స్థానికుల అభినందనలు



**కుత్బుల్లాపూర్, జూన్ 27 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల గ్రామంలోని సర్వే నంబర్లు 218, 214/ఏ పరిధిలోని హుడా లేఔట్లలో (పర్మిట్ నంబర్లు: 4689/ఎంపీ 2/హెచ్/2000, 5945/ఎం పి 2/హెచ్/2000) ప్రభుత్వ పార్కు స్థలాన్ని అక్రమంగా కబ్జా చేస్తున్న విషయంపై రుక్మిణి ఎస్టేట్స్ రెసిడెన్షియల్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు కాలనీ అధ్యక్షుడు శేఖర్ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ఫిర్యాదుపై రంగనాథ్ తక్షణమే స్పందించి, "పర్యావరణ పరిరక్షణ, పార్కుల రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి" అని జి హెచ్ ఎం సి కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌కు హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజల వినతులపై ఈ వేగవంతమైన స్పందన పట్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ అధ్యక్షుడు శేఖర్, సభ్యులు, స్థానికులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "ప్రభుత్వ పార్కులు ప్రజల హక్కు – వాటిని కాపాడటం ప్రభుత్వాధికారుల బాధ్యత," అనే కమిషనర్ వ్యాఖ్య ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ప్రభుత్వం, అధికారులు స్పందించి పార్కు స్థలంలో జరుగుతున్న అన్ని అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలి. నకిలీ పత్రాలతో 1200 గజాల పార్కు స్థలాన్ని 470 గజాలకు మార్చి కబ్జా చేసిన వారిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. పబ్లిక్ పార్క్ కు చెందిన గోడను తిరిగి నిర్మించి, ఆ స్థలాన్ని ప్రభుత్వ హక్కుగా పునరుద్ధరించాలి. పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యానికి పార్కులు అత్యంత అవసరం. ప్రజాస్వామ్యంలో అధికారుల స్పందన ప్రజల నమ్మకాన్ని నిలబెడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్ పాల్గొని అసోసియేషన్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చందు, బాలరాం, ఈశ్వర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డివిజన్‌లోని ప్రతి కాలనీ అభివృద్ధి చేస్తా

- కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్



**అల్వాల్, జూన్ 27 (నినాదం న్యూస్):** మచ్చ బొల్లారం డివిజన్ లోని ప్రతి కాలనీ మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. మచ్చ బొల్లారం డివిజన్ మురళీకృష్ణ ఎన్క్లేవ్ లో 15 లక్షల రూపాయల వ్యయంతో కూడిన పార్క్ అభివృద్ధి పనుల లో భాగంగా బోర్వెల్ పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ పార్కులో బోర్వెల్ పైప్ లైన్ గ్రీనరీ పాత్ వేస్ బెంచెస్ లను సమకూర్చుతారన్నారు. కాలనీ సమస్యలపై కూడా సామరస్యంగా విని మౌలిక వసతులు కల్పించుటతన కర్తవ్యం అని అన్నారు. డ్రైనేజీ సమస్యలు అంతర్గత రోడ్లపై కూడా అవగాహన గావించారు. కాలనీవాసులు మహేందర్ రెడ్డి, భూపతిరెడ్డి సంతోష్ సతీష్ రెడ్డి, దిలీప్, చంద్రశేఖర రావు, నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, దేవేందర్, వెంకటేష్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పూరి జగన్నాథుడి రథయాత్ర





- రథోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**జిన్నారం/ పటాన్‌చెరు, జూన్ 27 (నినాదం న్యూస్):** పూరి జగన్నాథుడి విశ్వ ప్రసిద్ధ రథయాత్ర పురస్కరించుకుని బొల్లారం మున్సిపల్ పరిధిలో గల జగన్నాథుని ఆలయంలో నిర్వహించిన రథయాత్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం.. రథయాత్ర కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. వేలాది భక్తుల జయ జయధ్వనుల మధ్య రథయాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా భక్తులనుద్దేశించి ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. మినీ ఇండియా గా పేరుందిన బొల్లారం మున్సిపాలిటీలోని అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తూ వారి ఆర్థిక అభ్యున్నతికి పాటుపడుతున్నామని తెలిపారు. పూరి జగన్నాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల పండుగలను సమ ప్రాధాన్యతతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠినచర్యలు

- ఎమ్మార్వో కృష్ణయ్య
- నాంచారి గ్రామంలో అక్రమ నిర్మాణం తొలగింపు

**చేవెళ్ల, జూన్ 27(నినాదం న్యూస్):** ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మార్వో కృష్ణయ్య హెచ్చరించారు. శుక్రవారం చేవెళ్ల మండలంలోని నాంచేరి గ్రామ రెవెన్యూ పరిధిలోని ఇంద్రారెడ్డి నగర్ లో ప్రభుత్వ పాఠశాలకు కేటాయించిన, సర్వే నెంబర్ 6 లో సుమారు 2-20 ఎకరాల గుంటల,ప్రభుత్వ స్థలాన్ని ఏడుగురు స్థానికులు ఆక్రమించారు. పైగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇల్లు నిర్మిస్తున్నట్లు సమాచారం రావటంతో రెవిన్యూ సిబ్బంది పోలీసులు సీఐ భూపాల్ శ్రీధర్,ఎస్సై సంతోష్, ఆర్ ఐ లు చంద్రమోహన్, పవన్, సిబ్బంది నర్సింహులు, ప్రకాష్, ఆంజనేయులు, రవీందర్ లు వెళ్ళి నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను అక్రమిస్తే ఎవరిని ఉపేక్షించబోము ప్రభుత్వ స్థలాలను అక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నాను. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బెనిఫిట్స్ విడుదల చేయాలి

- మున్సిపల్ స్టాఫ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రవిచంద్ర డిమాండ్



**అల్వాల్, జూన్ 27 (నినాదం న్యూస్):** రిటర్మెంట్ అయి మరణించిన కార్మికులకు రావాల్సినటువంటి ఆర్థిక బెనిఫిట్ ని తక్షణమే విడుదల చేయాలని. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కే రవిచంద్రన్ అధికారులనుడిమాండ్ చేశారు. శుక్రవారం జిహెచ్ఎంసి అల్వాల్ సర్కిల్. ఉప కమిషనర్ శ్రీ శ్రీనివాస్ రెడ్డిని కలిసి మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పై డీసీ కి వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం కార్మికుల ఉద్దేశించి కే. రవిచంద్రన్ .ప్రసంగిస్తూ మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు 2003 నుండి నేటి వరకు విధులు నిర్వహించి మరణించిన మరియు పదవి విరమణ పొందిన కార్మికులకు రావాల్సిన ప్రావిడెంట్ ఫండ్ బకాయిలు. సిపిఎస్ బకాయిలు మరియు పెన్షన్. తదితర హక్కులు రావడానికి అధికారుల నిర్లక్ష్యాన్ని విడనాడాలని ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి దళిత బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుపేద కార్మికులు పదవి విరమణ పొంది మరియు మరణించిన కార్మికులకు ఎలాంటి ఆర్థిక హక్కులు రాకపోవడం వలన కార్మికులు దుర్భారమైన జీవితాన్ని కడుపుతో ఉన్నారు. ఇట్టి విషయమై జోనల్ అధికారి గ్రేటర్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి. కార్మికులకు రావాల్సిన అన్ని హక్కులని ఇప్పించడంలో యూనియన్ అగ్రగామిగా ఉంటుందని భరోసా కల్పించారు, ఈ కార్యక్రమంలో కార్మికులు మున్సిపల్ సంఘం ఉప ప్రధాన కార్యదర్శి బి నరేందర్, ఏ ఐ టి యు సి.జిల్లా ఉపప్రధాన కార్యదర్శి జి మహేందర్. జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు డి ఎన్ శేఖర్. జిల్లా కోశాధికారి జల్లి తిరుపతి అల్వాల్ మున్సిపల్ అధ్యక్షులు సయ్యద్ కౌసర్. సీనియర్ నాయకులు హరి సింగ్. విజయ్. ఎం పోచయ్య . పెద్ద మూర్తి బాయ్ కె.బాలమణి .ఎల్లుబాయి పెంటమ్మలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ప్రఖ్యాత హెలన్ కిల్లర్145 జయంతి



**అల్వాల్, జూన్ 27 (నినాదం న్యూస్):** ప్రపంచ ప్రఖ్యాత హెలన్ కిల్లర్ 145,వ జయంతి వేడుకలు మల్కాజిగిరి జి ఎచ్ ఎం సీ కార్యాలయం వద్ద మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్. వినయ్ ఆధ్వర్యంలో జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిథి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్. వినయ్, ఎం ఆర్ పి ఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జి తిపరపు.లక్ష్మణ్ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కేశపగా. రాంచంచందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాడేపల్లి. శివకుమార్ మాదిగ మరియు జి ఎచ్ ఎం సీ (వి ఆర్ పి ) దసరి. బాబు హెలన్ కిల్లర్ చిత్ర పటానికి పూల వేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి కట్ చేశారు. అనంతరం మాట్లాడుతూ హెలన్ గారికి కళ్ళు కనబడకపోయినా మాటలు రాకపోయినా చెవులు వినపడకపోయినా ఏ మాత్రం అధైర్యంపడకుండా పి జి వరకు చదువుకొని ఎంతోమంది వికలాంగులకు ఆమె స్ఫూర్తిగా నిల్చారు. 1951లో ఫౌండేషన్ ఏర్పాటు చేసి ప్రపంచంలో ఉన్న వికలాంగుల కోసం ఎన్నో సేవలు చేసారు. ఆమె కృషి వాళ్ళ ఎంతోమంది ఉన్నతమైన స్థానాలు వికలాంగులు ఉన్నారు. అలాంటి వారి జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ కార్యకమంలో వికలాంగుల నాయకులు కె బి జయహరి, పి. రాములు యాదవ్, జి శోభ , ఆర్. జ్యోతి ,ఎస్. గణేష్, ఎస్. కీర్తి , చిన్న. రవి బి. లక్ష్మి జె. విజయకుమార్ ,రజిత ,సుశీల, నగేష్ , మాసపాక. రమేష్, పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి సర్కిల్ సమస్యలను పరిష్కరించాలి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, జూన్ 27( నినాదం న్యూస్):** జిహెచ్ఎంసి సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో మల్కాజ్గిరి సర్కిల్ కు సంబంధించిన ప్రజా సమస్యలను పరిష్కరించాలని, మల్కాజ్గిరి సర్కిల్ కి సంబంధించిన స్మశాన వాటికల అభివృద్ధి, స్ట్రామ్ వాటర్ డ్రైన్ , బాక్స్ డ్రైన్లు, రెండవ దశ సిఆర్ఎంపి రోడ్లు, సిసి రోడ్లు,పలు అభివృద్ధి పనుల ప్రతిపాదనలను, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ కు కార్పొరేటర్ , బి ఆర్ ఎస్ నాయకులు, వివిధ కాలనీ బస్తీ వాసులతో కలిసి వినతి పత్రం అందజేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిఇందులో ముఖ్యంగా మారుతి నగర్ నుండి ఏఎస్ రావు నగర్ వెళ్లే రోడ్డు బాక్స్ డ్రైన్ పనులు పూర్తి అయినా ఇంతవరకు రోడ్డు వేయకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని దానిని వెంటనే పూర్తి చేయాలని ఇంతవరకు సీసీ రోడ్డు నోచుకోలేని షాదుల్లా నగర్, శాలిబస్తి, యాదవ డైరీ ఫార్మ్ రోడ్, షాదుల్లా నగర్ ఈద్గా , సాయినాథపురం ఈశ్వర్ నగర్ బస్తీలలో అవసరమైన చోట్లలో సి సి రోడ్లు నిర్మించాలని ,హిందూ, ముస్లిం స్మశాన వాటికలను అభివృద్ధి పరచాలని భరణి కాలనీలోని స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ నిర్మించాలని, మహాలక్ష్మి పూరి కాలనీలో సిసి రోడ్లు వేయించాలని, యాప్రాల్ సాయి కృష్ణ నగర్ ఫేస్ టు లో సిసి రోడ్డు వేయించాలని, భూపేష్ నగర్ యాప్రాల్‌లో మధుర నగర్‌లో ఉన్న కమ్యూనిటీ హాల్ ఉన్న స్థలము ఆక్రమణ కాకుండా నుంచి కాపాడాలని, వినాయక్ నగర్ లో ముస్లిం స్మశానవాటికను అభివృద్ధి పరచాలని పైపులైను వేసి తొవ్వి వదిలేసిన చోట సీసీ రోడ్లు నిర్మించాలని, వీధి దీపాల నిర్వహణ నిర్వర్తించాలని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్లో దొడ్డ బస్తీ , వసంతపురి కాలనీ, తిరుమల నగర్ కాలనీలలో కమ్యూనిటీ హాల్ అసంపూర్ణంగా ఉన్న కమిటీ హాల్ను పూర్తి చేయాలని గౌతమ్ నగర్ డివిజన్లోని మల్లికార్జున నగర్ లో సీసీ రోడ్లు నిర్మించాలని వీధి దీపాల నిర్వహణ చేయాలని మల్లికార్జున్ నగర్ రోడ్ నెంబర్ 9 లో చెత్త వేసి డంపింగ్ యార్డ్ ల తయారు చేస్తున్నారు దాన్ని నివారించాలని మోడల్ గ్రీవ్ యార్డ్, మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, ఇండోర్ స్టేడియాలు, నిర్మించాలని ,అధికారులు కనీస ప్రోటోకాల్ పాటించాలని,పలు అభివృద్ధి విషయాలు జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి మేకల సునీత రాము యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి రావుల అంజయ్య జేఏసీ వెంకన్న, ఏకే మురుగేష్, జీకే హనుమంతురావు, అమీనుద్దీన్, శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన జేఎంసి అసిస్టెంట్ కమిషనర్ లలిత

- శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్ వసంత



**జవహర్‌నగర్, జూన్ 27 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన అసిస్టెంట్ కమిషనర్ గా పి. లలిత శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నూతన అసిస్టెంట్ కమిషనర్ కు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్. వసంత శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ లలిత మాట్లాడుతూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తానని కార్పొరేషన్ ని అభివృద్ధి పదంలోకి తీసుకెళ్తానని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి కార్పొరేషన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేటట్లు ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ వసంత నూతన అసిస్టెంట్ కమిషనర్ కు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఫోన్‌కు దూరం చదువుకు దగ్గరగా ఉండాలి

- ప్రభుత్వ జూనియర్ కాలేజీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**మేడ్చల్ మల్కాజిగిరి,జూన్27,(నినాదం న్యూస్):** కాలేజీ కోసం కొత్త భవనాన్ని నిర్మించిన గ్లాండ్ ఫార్మా కంపెనీ ప్రతినిధులను. ఈ సందర్భంగా ఆయన అభినందించడంతో పాటు కాలేజీ అభివృద్ధి కోసం నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ. 25 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. సోషల్ మీడియా లో టైం వేస్ట్ చేసుకోకుండా కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు, టీచర్లకు చదువుకున్న కాలేజీ కి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు.

## రోడ్డు మంజూరు అనుమతులు రద్దు చేయించాలని వినతి



**కుత్బుల్లాపూర్, జూన్ 27 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో జీడిమెట్ల గ్రామ ప్రజలు లక్ష్మి గంగా ఎనక్లేవ్ సంక్షేమ సంఘ ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం132 డివిజన్ లోని వెన్నెలగడ్డలో గల సెంట్ ఆంథోని స్కూల్ నుండి వెన్న చెరువు కట్ట, జీడిమెట్ల గ్రామం మీదుగా లక్ష్మీ గంగా ఎనక్లేవ్ వరకు నూతనంగా 60 ఫీట్ల రోడ్డు మంజూరు అయింది. రోడ్డుకు ఇరువైపులా ఉన్న నివాసాలు రోడ్డు వెడల్పు పనులకు ఆటంకంగా ఉన్నాయని జిహెచ్ఎంసి వారు ఇంటి యజమానులకు నోటీసులు అందజేశారు. రోడ్డు నిర్మాణం పనులు చేపడితే రోడ్డుకి ఇరువైపులా ఉన్న అనేక ఇండ్లు కూల్చివేయబడతాయని, దాంతో ఇంటి యజమానులకు భారీ నష్టం వాటిల్లుతుందని వేం నరేందర్ రెడ్డి దృష్టికి తెచ్చారు. ఈ రోడ్డు విస్తరణ వలన ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేకపోవడంతో పాటు చాలా ఇబ్బందులు ఏర్పడతాయని వెంటనే రోడ్డు విస్తరణ పనులను నిలిపివేయాలని కోరుతూ వేం నరేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. రోడ్డు విస్తరణ పనులు చేపట్టడంతో ప్రజాధనం దుర్వినియోగం కావడంతో పాటు ఎవరికీ ఉపయోగపడని ఈ రహదారి నిర్మాణ పనులను నిలిపి వేయుటకు కావలసిన ఆదేశాలు ఇప్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఇంటి యజమానులకు జిహెచ్ఎంసి వారు ఇచ్చిన నోటీసులను రద్దు చేసేలా ఆదేశాలు ఇప్పించాలని వేం నరేందర్ రెడ్డికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, లక్ష్మీ గంగా ఎంక్లేవ్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కౌశిక్, ఆర్గనిసింగ్ సెక్రటరీ రమణ రెడ్డి, రాఘవేందర్ రావు , సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్ ఇవ్వాలని డిప్యూటీ సీఎంకు వినతి



**మహేశ్వరం, జూన్ 27 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర డిప్యూటి సీఎం మల్లు, బట్టి విక్రమార్క కు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. శుక్రవారం మాజీ ఎంపీ మాజీ మంత్రి ధారావత్ రవీందర్ నాయక్, ఫెయిత్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్, సామాజికవేత్త ఎం. గురుమూర్తి లతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వారికి రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ సమస్యల అదేవిధంగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఎస్సీ విద్యార్థినీ, వచ్చేరిబలు డేస్కాలర్స్ వారికి ప్రభుత్వం నుండి హాస్టల్ వసతి కల్పించగలరని వినతి పత్రాన్ని అందజేశారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల గ్రామీణ పాంతల్లోని వారికి నకాలిక్ వసతులు, మరియు ఇందిర ఇండ్లు సామాజిక సెక్షన్స్ తదితర అంశాలపై వారికి తెలియజేశారు.

## జవహర్‌నగర్ సమస్యలపై ఫిర్యాదు



**జవహర్‌నగర్, జూన్ 27 (నినాదం న్యూస్):** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దాదాపు 30 సంవత్సరాలుగా నివసిస్తూ గ్రామ కంఠంలోని వారే కాకుండా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28 డివిజన్లలోని నివసిస్తున్న ప్రజల ఇల్లు కట్టుకునే వారికి ఇంటి పర్మిషన్ ఇప్పించాలని కొత్త హౌస్ టాక్సీలు రిజిస్ట్రేషన్ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ తెలంగాణ మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజాభవన్లో జవహర్ నగర్ బిజెపి నేతలతో పాటు బీజేవైఎం సంఘాలతో శుక్రవారం బిజెపి ఓబీసీ మోర్చా నేత రంగుల శంకర్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రంగుల శంకర్ నేత మాట్లాడుతూ కాప్రా మండలంలోని అతి పెద్ద మున్సిపల్ కార్పొరేషన్ అయిన జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ గ్రామ కంటంలో నివసిస్తున్న వారే కాకుండా 28 డివిజన్లోని ప్రజలకు ఇల్లు కట్టుకునే వారికి ఇంటి పర్మిషన్ ఇప్పించాలని ఇంటి రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. 2015 వ సంవత్సరంలో ప్రభుత్వం 58 ,59 ఇచ్చి దాదాపుగా ఏడు కోట్ల రూపాయలు జవహర్ నగర్ ప్రజల నుంచి వసూలు చేసిందని ఇప్పటికైనా వాటిపై ఎటువంటి స్పందన లేదని జవహర్ నగర్ లో ఆడుకోవడానికి ఆట స్థలమే లేకుండా పోయిందని ఇంత పెద్ద మున్సిపల్ కార్పొరేషన్ కు ఆట స్థలం లేకపోవడం శోచనీయమన్నారు. ఈ సమస్యలపై మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ కు కాంగ్రెస్ నాయకులకు జవహర్ నగర్ ప్రజల మీద ప్రజా సమస్యల మీద ఎటువంటి చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. జవహర్ నగర్ దాదాపు 30 సంవత్సరాల నుంచి గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మున్సిపల్ కార్పొరేషన్ గా మారి ఇప్పటికీ ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ ఇవ్వకపోవడం చాలా బాధాకరమైన అన్నారు. జవహర్ నగర్ లో ఇల్లు నిర్మించే వారికి ఇంటి పర్మిషన్ ఇవ్వకపోవడం వల్ల అటు ప్రభుత్వానికి ఇటు రెవెన్యూ పరంగా తీవ్ర నష్టం జరుగుతుందని పేదవారికి ఎటువంటి న్యాయం జరగలేదని 58, 59 జీవో కట్టిన కూడా ఇల్లు కట్టుకునే వాళ్లకు పర్మిషన్ ఇవ్వకుండా అధికారులు అడ్డు చెప్పడం సోచనీయమన్నారు. మున్సిపల్ అధికారులు 2020 వరకు ఉన్న రిజిస్ట్రేషన్ ఉన్నవాళ్లకే ఇంటి పర్మిషన్ ఇస్తామంటే 2025 సంవత్సరంలోపు ఉన్న వాళ్ళ పరిస్థితి ఏమిటని లేనివాళ్లు ఇల్లు కట్టుకోవద్దాఅని ప్రశ్నించారు. జవహర్ నగర్ లో దాదాపు 3 లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారని యువతకు ప్లేగ్రౌండ్ సౌకర్యము జూనియర్ కాలేజీ డిగ్రీ కాలేజీ లేకపోవడం దురదృష్టకర మన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం దీనిపై సరియైన న్యాయవిచరణ చేసి జవహర్ నగర్ లో ఇండ్ల పర్మిషన్లు ఇప్పించి రిజిస్ట్రేషన్లు చేయాలని తెలిపారు. పేదవాడు ధైర్యంగా ఇంటి నిర్మాణం చేసుకోగలిగే పరిస్థితి కలిగించాలని డిమాండ్ చేశారు. అనంతరం జ్యోతిరావు పూలే ప్రజాభవన్లో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా సెక్రటరీ ముత్యం సుజాత, మాజీ వైస్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ , రాహుల్ సింగ్, భాను ప్రకాష్, బీజేవైఎం సెక్రటరీ జిల్లాల తులసి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ నా లక్ష్యం

- టూరిజానికే అతిపెద్ద భవిష్యత్
- పర్యాటకంగా ఏపీని అభివృద్ధి చేస్తా
- సీఎం చంద్రబాబు నాయుడు






**విజయవాడ, జూన్27(నినాదం న్యూస్):** ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలన్నదే తన లక్ష్యమని ఏపీ సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. విజయవాడలో నిర్వహించిన టూరిజం కాన్‌క్లేవ్ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో పర్యాటకం అభివృద్ధి చెందేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఆగస్టు 15లోగా అన్ని సేవలను ఆన్‌లైన్‌లో అందిస్తామని తెలిపారు. ఆధ్యాత్మికవేత్తగా ఉన్న బాబా రామ్‌దేవ్ సమాజానికి సేవ చేస్తున్నారని కొనియాడారు. పర్యాటక శాఖకు సలహాదారుగా ఉండాలని బాబా రామ్‌దేవ్‌ను కోరారు. విజయవాడలో గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ టూరిజం ఆధ్వర్యంలో జరుగుతున్న టూరిజం కాంక్లేవ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నో అనారోగ్య సమస్యలకు యోగా పరిష్కారమని, యోగా నిత్య జీవితంలో భాగం కావాలన్నారు. ప్రధాని మోడీ యోగాను దేశంలో ప్రమోట్ చేస్తున్నారు. అంతర్జాతీయ యోగా డే ఇంత గ్రాండ్‌గా జరుగుతుందని ఎవరూ ఊహించలేదని.. కానీ 3 లక్షలకు పైగా విశాఖపట్నంలో పాల్గొని గిన్నిస్ రికార్డ్ సృష్టించారన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ లో వెల్నెస్ కి చిరునామా అవుతుంది. అందరికి యోగ అందించాలనే లక్ష్యంగా పని చేస్తున్నాం. రామ్ దేవ్ బాబాను ఏపీకి టూరిజం సలహాదారుగా ఉండాలని కోరుతున్నానని అన్నారు. కమ్యూనిజం.. సోషలిజం.. క్యాపిటలిజం.. అన్ని ఇజాలు పోయాయని.. టూరిజం ఒక్కటే మిగిలిందని నేను ఎప్పుడో చెప్పాను. నేను గతంలో టెక్నాలజిని ప్రమోట్ చేశాను. గతంలో బిల్ గేట్స్ తో సమావేశం తర్వాత హైదరాబాద్ లో సెంటర్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వాట్సాప్ లో 700 కు పైగా సేవలు అందుబాటులో ఉన్నాయి. టూరిజం ఒక్కటే ఉద్యోగాలు ఇవ్వగలదు. ప్రకృతి ఆహారం, యోగతో సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో తిరుపతి, శ్రీశైలం తో పాటు అనేక పుణ్య క్షేత్రాలు ఉన్నాయన్నారు. అలాగే కొనసీమ, రాజమండ్రి గోదావరి, మదనపల్లి హార్స్ లీ హిల్స్ వంటి ప్రదేశాలు ఉన్నాయన్నారు. టూరిజం భవిష్యత్ లో గేమ్ చేంజర్ అన్నారు. టూరిజంలో పెట్టుబడులు జిఎస్టీ మినహాయింపు ఉంటుందన్నారు. మోడల్ టూరిజానికి ఏపీ చిరునామాగా ఉంటుందని, ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై ప్రస్తుతం ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో కేవలం 20 వేల హోటల్ రూమ్స్ మాత్రమే అందుబాటులో ఉన్నాయని.. భవిష్యత్ లో హోటల్ రూమ్స్ 50 వేలకు పెరగాలన్నారు. ఆంధప్రదేశ్ టూరిజంలో ప్రపంచం లోనే నెంబర్ 1 అవుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఏపీలో నదులు వాటర్ ఫ్రంట్ టూరిజం అభివృద్ధికి ఎంతో ఉపయోగంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు బాబా రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగతంగా జూలై 11న హాజరు కండి

- విద్యాశాఖ కమిషనర్‌కు హైకోర్టు ఆదేశం

**అమరావతి, జూన్27(నినాదం న్యూస్):** హైకోర్టుకు వ్యక్తిగతంగా హాజరు కావాలంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్‌కు ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.. ఎయిడెడ్ విద్యాసంస్థలలో నియామకాలపై విద్యాశాఖ కమిషనర్‌ను వ్యక్తిగత హాజరుకు ఆదేశించింది. అయితే, ఎయిడెడ్ విద్యా సంస్థలలో ఏళ్ల తరబడి నిలిచి పోయిన నియమకాల విషయంలో విద్యాసంస్థలు దాఖలు చేసిన పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరిగింది.. పాఠశాలలలో నియామకాలు చేపట్టాల్సిందిగా మార్గదర్శకాలతో కూడిన ఉత్తర్వులను గతంలోనే జారీ చేసింది న్యాయస్థానం.. అయితే, ఈ ఉత్తర్వులను విద్యాశాఖ అమలు చేయని కారణంగా పాఠశాల యాజమాన్యాలు కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు.. విచారణ జరిపిన హైకోర్టు విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ఆదేశాలు జారీ చేసింది.. జులై 11వ తేదీన హైకోర్టు ముందు వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశాలు ఇచ్చింది..



## శాంతిభద్రలతోనే అభివృద్ధి సాధ్యం

- ఏఐ హ్యాకథాన్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు

**గుంటూరు, జూన్27(నినాదం న్యూస్):** శాంతిభద్రతలు సరిగా ఉన్నచోటే అభివృద్ధి జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరులోని ఆర్వీఆర్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీసు ఏఐ హ్యాకథాన్‌ను సీఎం ప్రారంభించారు. ఐటీ కంపెనీలు, ఏఐ నిపుణులతో ముఖాముఖి అనంతరం ఆయన ప్రసంగించారు. ఐటీ వల్లే దేశంలో అత్యధిక తలసరి ఆదాయం గల రాష్ట్రంగా తెలంగాణ ఎదిగింది. దేశంలోనే మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్ రూపుదిద్దుకుంది. ఉమ్మడి రాష్ట్రంలో రౌడీయిజం, నక్సలిజం, స్మగ్లర్లను కట్టడి చేశాం. తాను ఉన్నంత వరకూ నేరస్థులకు చోటు లేదన్నారు. నేరాలను కఠినంగా అణచివేస్తానని అన్నారు. సాంకేతికతతో పాటు సంఘ విద్రోహశక్తులపై దృష్టి పెట్టామని అన్నారు. క్వాంటం వ్యాలీ కింద ఏఐకి ప్రాధాన్యం ఇచ్చాం. ఏఐ ద్వారా ప్రపంచ వ్యాప్తగా తెలుగువారి సత్తా చాటాలి. ఏఐ వస్తే ఉద్యోగాలు పోతాయనేది అపోహ మాత్రమే. ఆగస్టు 15 నుంచి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ఇంటి నుంచే ధ్రువపత్రాలు పొందొచ్చు. ఎప్పటికప్పుడు టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. రాబోయే రోజుల్లో హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్ చేస్తే ప్రపంచాన్ని జయించే పరిస్థితి వస్తుంది. దేశంలో మొట్టమొదటి సారిగా డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ ఏర్పాటు చేయబోతున్నాం' అని సీఎం తెలిపారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నేను యోగా గురు అయితే..బాబు రాజకీయ గురు

- అభివృద్ధిలో ఆయన విజనరీ నేత
- సూపర్ కంప్యూటర్ లాంటి మేధస్సు ఆయన సొంతం
- ఎపిలో టూరిజం అభివృద్ధికి కృషి చేస్తా
- బాబా రాందేవ్ వెల్లడి



**విజయవాడ, జూన్27 (నినాదం న్యూస్):** సీఎం చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ప్రగతికి, ఆనందానికి, యోగానికి భగవంతుడు పంపిన వరమని బాబా రామ్‌దేవ్ అభివర్ణించారు. తన నుంచి ఏ విధంగా యోగా నేర్చుకుంటారో.. అదే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు నుంచి మన దేశ రాజకీయ నాయకులు రాజకీయాలు నేర్చుకుంటారని ఆయన ఆకాంక్షించారు. అందరికి ఆర్గానికి, లాంగివిటీ, ఇమ్యూనిటీ ఫుడ్‌ను అన్ని హోటల్స్‌లో అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని బాబా రామ్‌దేవ్ స్పష్టం చేశారు. అలాగే యోగా, ఆయుర్వేదం, నేచురోపతి సర్వీసులు ఉచితంగా అందిస్తామన్నారు. హార్సలీ హిల్స్ నుంచి అరకు, రాజమండ్రి, సూర్యలంక తదితర ప్రాంతాల్లో తాను పర్యటించానని తెలిపారు. ఈ సేవలకు ఆ ప్రదేశాలు సరిపోతాయని వివరించారు. అయితే తాను దేశ విదేశాల్లో పర్యటించానని.. వీటన్నింటి కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యంత అందంగా ఉందన్నారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ టూరిజం ఆధ్వర్యంలో జరుగుతున్న టూరిజం కాంక్లేవ్‌లో పతంజలి సంస్థ వ్యవస్థాపకుడు బాబా రాందేవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును విజనరీ నేతగా అభివర్ణించిన ఆయన, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధికి ఆయన పాత్ర ఎనలేనిదని కొనియాడారు. సీఎం చంద్రబాబు కేవలం రాజకీయ నేత కాదు.. ఒక విజనరీ. ఆయనకు అభివృద్ధిపై స్పష్టమైన దృక్కోణం ఉంది. గతంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కనిపించిన అభివృద్ధికి ఆయనే కారణం. ఆయన దృక్పథం వల్లే ఈ రెండు రాష్ట్రాలు ముందడుగు వేశాయి అంటూ బాబా రాందేవ్ ప్రశంసించారు. ఇక రాష్ట్రంలో పతంజలి సంస్థ పెట్టుబడుల గురించి ఆయన మాట్లాడుతూ.. మేము ఆంధ్రప్రదేశ్‌లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టుతున్నాం. ఇది మా లాభాల కోసం కాదు, భారతదేశ అభివృద్ధి కోసం. అందులో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం చేస్తున్నదే. త్వరలో హార్స్లీ హిల్స్ లో ఐకానిక్ వెల్నెస్ సెంటర్ స్థాపిస్తామని.. ఆ కేంద్రం ద్వారా ఆ ప్రాంతం జాతీయ, అంతర్జాతీయ పర్యాటక పటముపై గుర్తింపు పొందేలా చూస్తాం అని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటకానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని గుర్తించిన బాబా రాందేవ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆ రాష్ట్రం భారత పర్యాటక రంగానికి బ్రాండ్ అంబాసడర్‌గా మారే రోజు దూరం లేదని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టూరిజం రంగంలో కొనసాగుతున్న ఉత్సవాలను కూడా ఆయన ప్రశంసించారు. గతంలో తంలో తాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చానని.. కానీ ఈ దృష్టితో ఎప్పుడు చూడలేదని చెప్పారు. ఏపీలో గోదావరి నది, సముద్రం ఉన్నాయని.. అలాగే దిండిలో హౌస్ బోట్ సైతం ఉందని వివరించారు. రిలయన్స్ సంస్థ అధినేత ముఖేష్ అంబానీ తనయుడు అనంత్ వివాహం సైతం ఏపీలో చేయాల్సిందన్నారు. ఏపీలో అన్ని ఉన్నాయని చెప్పారు. ఏపీ వెడ్డింగ్ డెస్టినేషన్ అవుతుందని ఆయన ఆకాంక్షించారు. అందుకోసం ఏర్పాట్లు చేస్తామని స్పష్టం చేశారు. సనాతన ధర్మంలో వివాహం ఎలా చేసుకోవాలో ఇక్కడ ఏర్పాటు చేద్దామని బాబా రామ్‌దేవ్ పేర్కొన్నారు. దీంతో ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్ వెండ్డింగ్ డెస్టినేషన్ అవుతుందని ఆకాంక్షించారు. అందుకోసం తాను ఉచితంగా ప్రచారం నిర్వహిస్తానన్నారు. ఇలాంటి కొత్త ఐడియాలు అందరికీ రావాల్సి ఉందని పేర్కొన్నారు. తాను పతాంజలి కోసమే కాదని.. భారతదేశం కోసం సైతం పని చేస్తానని వివరించారు. తన వయస్సు 65 ఏళ్లని బాబా రామ్‌దేవ్ గుర్తు చేశారు. అయితే మానసిక వయస్సు మాత్రం 25గా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు బయోలాజికల్ ఏజ్ సైతం తగ్గుతుందన్నారు. మ్యాన్ ఆఫ్ హోప్ అంటే చంద్రబాబు నాయుడు అని అభివర్ణించారు. ఆయనకు సూపర్ కంప్యూటర్ లాంటి తెలివి ఉందని బాబా రామ్‌దేవ్ వివరించారు. హర్సలీ హిల్స్‌ను సైకియాట్రిక్ వెల్‌నెస్ సెంటర్‌గా ప్రపంచపటంలో నిలుపుతానని ఈ సందర్భంగా ప్రకటించారు. ఏపీ టూరిజంకు బ్రాండ్ అంబాసిడర్ కావడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఏపీ ఇంత అందంగా ఉంటుందని చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసునన్నారు. గుజరాత్, మహారాష్ట్రతోపాటు హిందీ మాట్లాడే రాష్ట్రాలకు వెళ్లి... ఆంధ్రప్రదేశ్ గురించి వివరిస్తానని తెలిపారు. ప్రపంచం మొత్తానికి ఏపీ టూరిజంను పరిచయం చేస్తానన్నారు. ఏపీని వెల్‌నెస్‌లో ప్రపంచంలోనే గొప్పగా చేస్తానని హామీ ఇచ్చారు. హర్సిలీ హిల్స్, అరకులో వాతావరణం చాలా బావుంటుందన్నారు. రాష్ట్రంలో అన్ని రకాల వాతావరణాలు ఉన్నాయని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు లాంటి వ్యక్తి ఎగ్జిక్యూషన్ విషయంలో మరెవరు లేరన్నారు.

## విద్యుత్ ఛార్జీలను పెంచే ప్రసక్తి లేదు

- మరోమారు స్పష్టం చేసిన మంత్రి గొట్టిపాటి



**విశాఖపట్నం, జూన్27(నినాదం న్యూస్):** కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వం ప్రజలపై తొమ్మిది సార్లు విద్యుత్ భారాలు మోపిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లోపు వీలైనంత వరకు విద్యుత్ చార్జీలు తగ్గించాలనే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. శుక్రవారం విశాఖపట్నంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. రాయలసీమ ప్రాంతంలో సోలార్ ఎనర్జీ, విండ్ ఎనర్జీలను ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. 24 గంటల పాటు గ్రీన్‌ఎనర్జీని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఉద్ఘాటించారు. రూ.14 కోట్ల వ్యయంతో విశాఖపట్నంలో సూపర్ ఈసీబీసీ భవనాన్ని నిర్మించి ప్రారంభించామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ భవనం 50 శాతం వరకు విద్యుత్ ఆదా చేస్తోందని అన్నారు. సూపర్ ఈసీబీసీ భవనంలో విద్యుత్ ఉద్యోగుల శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ శిక్షణ కేంద్రం దేశంలోనే గొప్ప గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఏపీవ్యాప్తంగా విద్యుత్ శాఖలో 180 మందికి కారుణ్య నియామకాలు చేశామని వెల్లడించారు. ఏపీలో విద్యుత్ కనెక్షన్ లేని గృహం ఉండకూడదని సీఎం చంద్రబాబు తనను ఆదేశించారని అన్నారు. మారుమూల గిరిజన తండాలకు కూడా విద్యుత్ సౌకర్యం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. విశాఖపట్నం ప్రాంతంలో ఉన్న ప్రజలంటే సీఎం చంద్రబాబుకి అత్యంత ప్రేమ అని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. విద్యుత్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని ప్రభుత్వ సీఎస్‌ను కోరారు. భీమిలి ప్రాంతానికి టీసీఎస్, గూగుల్ ఇలా అనేక ఐటీ కంపెనీలు రానున్నాయని తెలిపారు. హౌసింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నామని అన్నారు. భవిష్యత్తులో యూనిట్ ఛార్జి మరింత తగ్గొచ్చని చెప్పారు. ఈసీబీసీ భవనం తమ భీమిలి ప్రాంతంలో ఉండటం చాలా అదృష్టమని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## దీపావళి నాటికి టిడ్కో ఇళ్ల అప్పగింత

- మంత్రి నారాయణ వెల్లడి



**ఒంగోలు, జూన్27(నినాదం న్యూస్):** టిడ్కో ఇళ్లపై లబ్దిదారులకు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణశుభవార్త చెప్పారు.. ప్రకాశం జిల్లా పర్యటనలో ఉన్న ఆయన.. మాట్లాడుతూ.. లబ్దిదారులకు దీపావళి నాటికి టిడ్కో ఇళ్లు అందజేస్తామని వెల్లడించారు.. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక కష్టాలు వచ్చినా.. ఉన్నా.. ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తున్నాం అని తెలిపారు.. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తాం. మున్సిపాలిటీలు, పట్టణ అభివృద్ధి సంస్థల పరిధిలో మౌలిక వసతులు కల్పిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. కాగా, ఇప్పటికే టిడ్కో ద్వారా నిర్మించిన ఇళ్లను అప్పగించే పనులు వేగవంతం చేసేందుకు సహకరించాలని ఇప్పటికే బ్యాంకర్లను మంత్రి నారాయణ కోరిన విషయం విదితమే.. బుధవారం ఏడీసీఎల్ భవనంలో బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన.. పీఎంఏవై పథకం విజయవంతానికి బ్యాంకర్లు కీలక పాత్ర పోషించాలని కోరారు. ఇక, దీపావళి నాటికి ఇళ్లను పూర్తి చేయడానికి పెండింగ్ నిధులను విడుదల చేయాలని, కొత్త రుణాలను అందించడంలోనూ ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి నారాయణ విజ్ఞప్తి చేసిన విషయం విదితమే..


## గుడివాడ కోర్టుకు కొడాలి నాని



**గుడివాడ, జూన్27(నినాదం న్యూస్):** సుదీర్ఘ విరామం తర్వాత గుడివాడలో మాజీమంత్రి, వైసీపీ కీలక నేత కొడాలి నాని ప్రత్యక్షమయ్యాడు. ఓ కేసులో ముందస్తు బెయిల్ కోసం శుక్రవారం) గుడివాడ కోర్టుకు ఆయన హాజరయ్యారు. అయితే.. మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు వస్త్రదుకాణంపై దాడి కేసులో ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్‌కు కొడాలి నాని దరఖాస్తు చేసుకున్నారు. కింద కోర్టులో బెయిల్ తీసుకోవాలన్నహైకోర్టు ఆదేశాలతో ష్యూరిటీ పత్రాలు సమర్పించేందుకు గుడివాడ కోర్టుకు కొడాలి నాని హాజరయ్యారు. ఆ కేసులో బెయిల్‌పై 16 మంది అనుచరులు విడుదలయ్యారు. పోలీస్ కస్టడీలో కొడాలి నాని చెబితేనే దాడి చేసినట్లు పలువురు అనుచరులు అంగీకరించారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం ఏడాది తర్వాత గుడివాడలో కొడాలి నాని కనిపించారు. ఆయన రాకతో కోర్టు వద్దకు వైసీపీ శ్రేణులు చేరుకుంటున్నారు.

## విశాఖ కోర్టు సంచలన తీర్పు..

- నరమేధం నిందితుడికి ఉరిశిక్ష



**అమరావతి, జూన్27(నినాదం న్యూస్):** ఓ నరమేధం కేసులో విశాఖపట్నం జిల్లా కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. అరుగురిని కిరాతకంగా హత్య చేసిన జుత్తాడ నరమేధం కేసులో నిందితుడికి ఉరిశిక్ష విధించింది. విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం జుత్తాడలో 2021 ఏప్రిల్ 20న ఒకే కుటుంబానికి చెందిన అరుగురిని అప్పలరాజు అనే వ్యక్తి హత్య చేశాడు. ఈ ఘటన అప్పట్లో స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. నిందితుడు అప్పలరాజును అరెస్ట్ చేసిన పోలీసులు.. విచారణ నిర్వహించారు. పోలీసుల సాక్ష్యాధారాల పరిశీలన అనంతరం.. నిందితుడు అప్పలరాజు, ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురిని కిరాతకంగా హత్య చేసినట్లు కోర్టు తేల్చింది. కోర్టులో జరిగిన విచారణలో ప్రాసిక్యూషన్ బలమైన ఆధారాలను సమర్పించడంతో, న్యాయమూర్తి ఈ కేసును అత్యంత దారుణమైన నేరంగా పరిగణించారు. నిందితుడికి ఉరిశిక్షనే సరియైనది అంటూ శిక్ష ఖరారు చేశారు. జిల్లా కోర్టు తీర్పును బాధిత కుంటుంబం స్వాగతించింది.

## బంగారు తిరుచ్చిపై శ్రీ పద్మావతి అమ్మవారి అభయం



**తిరుచానూరు, జూన్27(నినాదం న్యూస్):** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు బంగారు తిరుచ్చి వాహనంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని భక్తి పరవశంలో ఓలలాడారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారికి ప్రతి శుక్రవారం ఊరేగింపు ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా ఉదయం సుప్రభాతం తో అమ్మవారిని మేల్కొల్పి అర్చన, అభిషేకాధి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆ తర్వాత భక్తులకు శ్రీ పద్మావతి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. మధ్యాహ్నం శ్రీ పద్మావతి అమ్మవారిని శుక్రవారం తోటకు వేంచేపు చేసి అభిషేకాలు నిర్వహించారు.సాయంత్రం సుగంధ పరిమళ పుష్పాలు వజ్రాభరణాలతో శోభాయమానంగా అలంకరించిన అమ్మవారి ఉత్సవర్లను బంగారు తిరుచ్చి వాహనం పై అధిష్టింపజేసి నాలుగు మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులు అమ్మవారికి నీరాజనం పట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఊరేగింపులో ఏ .ఈ. ఓ దేవరాజులు ,వాహనం ఇన్స్పెక్టర్ సుభాస్కర్ , ప్రసాద్,చలపతి ఏవీఎస్ఓ రాధాకృష్ణమూర్తి అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.


## జగన్ కాన్వాయ్ ఢీకొని సింగయ్య మృతి

- విచారణలో భాగంగా జగన్ వాహనాన్ని తనిఖీచేసిన అధికారులు



**గుంటూరు, జూన్27 (నినాదం న్యూస్):** పల్నాడు జిల్లా రెంటపాళ్లలో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనలో సింగయ్య అనే వృద్దుడు మాజీ సీఎం కారు కింద నలిగి మృతి చెందిన కేసులో పోలీసులు దర్యాప్తును కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా జగన్ రెడ్డి వాహనాన్ని రవాణా శాఖ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. సింగయ్య మృతిపై ఇప్పటికే నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో జగన్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు జిల్లా పోలీసు కార్యాలయంలో ఉంచారు. ఈ క్రమంలో ఏపీ 40 డీహెచ్ 2349 వాహనం ఫిట్ నెస్‌ను రవాణా శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఎంవీఐ గంగాధర ప్రసాద్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు జరిగాయి. కాగా.. ఇటీవల రెంటపాళ్ల పర్యటనకు జగన్ వచ్చిన సందర్భంగా గుంటూరు ఏటుకూరు బైపాస్ వద్ద జరిగిన ప్రమాదంలో వైసీపీ అధినేత కారు కింద పడి సింగయ్య అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై గుంటూరు నల్లపాటు పీఎస్‌లో కేసు నమోదు అవగా.. ఏ1గా డ్రైవర్ రమణారెడ్డి, ఏ2గా జగన్ మోహన్ రెడ్డి, వైసీపీకి చెందిన సుబ్బారెడ్డి, నాగేశ్వరరెడ్డి, విడుదల రజినీ, పేర్నినాని పేర్లు చేర్చారు. ÷లిసు నమోదు అనంతరం నల్లపాడు పోలీసులు సింగయ్య మృతికి కారణమైన జగన్ ప్రయాణించిన కారును తాడేపల్లికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ఆ కారును గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉంచారు. ఈరోజు గుంటూరుకు చెందిన రవాణా శాఖ అధికారులు.. జగన్ కారు ఫిట్ నెస్‌ను చెక్ చేశారు. ఆర్టీవోకు చెందిన మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ గంగాధర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఓ టీం గుంటూరు ఎస్పీ కార్యాలయానికి వచ్చి జగన్ వాహనాన్ని తనిఖీ చేశారు. వాహనం ఫిట్‌గా ఉన్నట్లు రవాణా శాఖ అధికారులు నిర్ధారణకు వచ్చారు. యితే జగన్ వాహనం విషయంలో గుంటూరు ఎస్పీ రెండు రకాల ప్రకటనలు చేసిన విషయం తెలిసిందే. తొలుత జగన్ పర్యటన రోజు 0001 సఫారీ వాహనం ఢీకొని సింగయ్య మృతిచెందారని ప్రకటించారు. నాలుగు రోజుల తర్వాత జగన్ కారు కిందే పడి సింగయ్య మృతి చెందిన వీడియో బయటకు రావడంతో గుంటూరు ఎస్పీ మరోసారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి జగన్ వాహనం కింద పడే సింగయ్య మృతి చెందినట్లు చెప్పారు. అలాగే ఈ ప్రమాదానికి సంబంధించి డ్రైవర్ రమణారెడ్డి, జగన్‌తో పాటు ఐదుగురిపై కేసు నమోదు చేశారు. దీనిపై గుంటూరు జిల్లా పోలీసులపై కూడా అనేక విమర్శలు వచ్చిన నేపథ్యంలో.. తదుపరి విచారణలో ఎలాంటి తప్పిదాలు జరుగకుండా చూడాలని గుంటూరు పోలీసులు భావిస్తున్నారు. మరోవైపు ఏపీ హైకోర్టులో మాజీ సీఎం జగన్‌కు స్వల్ప ఊరట లభించింది. సింగయ్య మృతి ఘటనలో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని హైకోర్ట్‌లో జగన్ క్వాష్ పిటీషన్‌ను దాఖలు చేశారు. దీనిపై ఈరోజు హైకోర్టులో విచారణకు రాగా.. జగన్ తరపున న్యాయవాదులు వాదనలు వినిపించారు. అయితే కేసు విచారణను జూలై 1కి (మంగళవారం)కు వాయిదా వేసింది కోర్టు. అప్పటి వరకు ఎటువంటి తొందర పాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

## శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద



**శ్రీశైలం, జూన్27(నినాదం న్యూస్):** శ్రీశైలం జలాశయానికి వరద కొనసాగుతోంది. ఎగువ పరివాహక ప్రాంతాలు అయినటువంటి జూరాల సుంకేసుల నుంచి 1,08,325 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతోంది. జలాశయానికి ప్రస్తుతం ఇన్ ఫ్లో 1,08,325 ఉండగా ఎడమ కుడి జల విద్యుత్ ఇంకా మొదలవ్వలేదు. అయితే శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 865.70 అడుగులుగా ఉంది. అలానే జలాశయం పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 125.1322 టీఎంసీలుగా ఉంది.

## మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఊరట

- జగన్ క్వాష్ పిటిషన్‌పై విచారణ
- తొందరపాటు చర్యలు వద్దని హైకోర్టు ఆదేశం

**అమరావతి, జూన్27(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కు ఊరట లభించింది. గుంటూరు జిల్లా జగన్ పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందటంతో నమోదైన కేసులో జగన్ క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ జరిపిన న్యాయస్థానం ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది. ఇక, తదుపరి విచారణ వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది. సింగయ్య మృతి కేసులో వైఎస్ జగన్ సహా వైసీపీ నేతలు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ లు మీద ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. జగన్ ఈ కేసులో ఏ2గా ఉన్నారు. జగన్ తో పాటు కారులో ప్రయాణించిన ఎంపీ వైవీ సుబ్బారెడ్డి జగన్ పీఏ, మాజీ మంత్రి పేర్ని నాని, విడదల రజినిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఐదుగురు కూడా క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. విచారణ జరిపిన న్యాయస్థానం పిటిషనర్లపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని వచ్చే మంగళవారానికి తదుపరి విచారణ వాయిదా వేసింది. ఇక, పిటిషన్ విచారణ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కారు ప్రమాదం జరిగితే కారు డ్రైవర్ కాకుండా ప్రయాణికులకు ఏం సంబంధం అని హైకోర్టు ప్రశ్నించింది. పర్మిషన్ సందర్భంగా కొన్ని కండిషన్స్ పాటించాలని చెప్పినా.. జగన్ పాటించలేదని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. చాలా జాగ్రత్తలు తీసుకున్నా కుంభ మేళాలో ప్రమాదం జరిగింది కదా? అని న్యాయస్థానం పేర్కొంది. ప్రమాదానికి ప్రయాణికులు ఎలా బాధ్యత వహిస్తారనీ న్యాయస్థానం వ్యాఖ్యానించింది. సింగయ్య మృతి కేసులో జగన్ పర్యటనకు ఇచ్చిన పర్మిషన్ నిబంధనలకు ఉల్లంఘించినట్టు కోర్టుకు ప్రభుత్వం తెలిపింది. విచారణలో పోలీసులు సేకరించిన ఆధారాలు కోర్టుకు అందజేయానికి సమయం కావాలని ప్రభుత్వం కోరింది. సింగయ్య ప్రమాదానికి గురైన సమయంలో అంబులెన్స్ కి, పోలీసులకు సమాచారం ఇవ్వలేదని కోర్టుకు ప్రభుత్వం తెలిపింది. ఘటన జరిగినపుడు ఒక కారుగా చెప్పిన పోలీసులు తర్వాత ఎస్పీ వచ్చిన తర్వాత జగన్ ప్రయాణిస్తున్న కారు అని చెప్పి సెక్షన్లు మార్చినట్టు కోర్టుకు జగన్ న్యాయవాదులు తెలిపారు. కేవలం రాజకియ కక్ష సాధింపుతో ఈ కేసు నమోదు చేశారనీ జగన్ న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. జగన్ కు సరైన బందోబస్తు ఇవ్వటం లేదని ఈ అంశంపై దాఖలైన 2 పిటిషన్లు హైకోర్టులో విచారణ దశలో ఉన్నాయని జగన్ న్యాయవాదులు కోర్టుకు చెప్పారు. జగన్ పర్యటనలో 3 కార్లు, 100 మందికి అనుమతి ఇస్తే వందల కార్లు, వేలమందితో పర్యటన జరిపారని ప్రభుత్వం కోర్టు దృష్టికి తెచ్చింది. జగన్ పర్యటనలో ముగ్గురు చనిపోయారని కానీ సింగయ్య మృతిపై మాత్రమే తాము కేసు నమోదు చేశామని కక్ష సాధింపు అయితే ముగ్గురు మృతికి సంబంధించి కేసు నమోదు చేసే వాళ్ళమని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది..



## రిషీ క్లినిక్స్‌లో వెల్‌నెస్ సేవలు ప్రారంభం

చిన్నచిన్న వ్యాపారాలకు లోన్లు మంజూరు చేస్తూ, మహిళలను గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో భాగంగా ముందుకు తీసుకెళ్లే చర్యలు తీసుకుంటున్నాం" ఆయన వివరించారు. తెలంగాణను ఆరోగ్య సంరక్షణ వెల్‌నెస్ రంగాల్లో దేశానికే మార్గదర్శిగా నిలబెట్టే లక్ష్యంతో, రీష క్లీనిక్స అత్యాధునిక ప్రపంచ సాంకేతికత ఆధారిత సేవల ద్వారా వినూత్న మార్గాలను సృష్టిస్తోంది.సీఈఓ డాక్టర్ గాలివరపు దివ్య మాట్లాడుతూ "మేము అందిస్తున్న సేవల ద్వారా ప్రతి వ్యక్తిలో స్వస్థతను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. దేశ విదేశాల్లో పరీక్షించబడిన అత్యుత్తమ టెక్నాలజీ ఇప్పుడు మన తెలంగాణలో అందుబాటులో ఉంది" అన్నారు.

**ప్రధానసేవలు:**

హెచ్ఐఎఫ్‌యు ఇన్‌స్టంట్ స్కిన్ ఫర్మింగ్ ,సోప్రానో లేజర్ హెయిర్ రిడక్షన్, పికో లేజర్ టాటు రిమూవల్, ఎలక్ట్రోలసిస్ వైట్ హెయిర్ రిమూవల్,సీవోటు పిగ్మెంటేషన్ రిమూవల్,శరీరరంగు మెరుగుదల, గ్లో అండ్ బ్రైటెనింగ్ కోసం క్యాప్సూలె బెడ్, డయోడ్ లెజర్ అండ్ ఫేస్ ఫర్మింగ్ మెషీన్లు, తక్షణ బరువు తగ్గడం,శరీర స్లిమ్మింగ్ ట్రీట్‌మెంట్‌లు, జుట్టు తిరిగి పెరిగేచికిత్సలు, ఈ సేవల ద్వారా రీషీక్లిని క వెల్‌నెస్ రంగాల్లో ఒక వినూత్నఅధ్యాయానికి నాంది పలుకుతోందన్నారు. ఈప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మంత్రి దన్సరి అనసూయ(సీతక్క), మంత్రి పొన్నం ప్రభాకర్ , మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే అరికపూడిగాంధీ,ఆర్పీఐ జాతీయ సెక్రెటరీ పేరం నాగేశ్వరరావు, గచ్చిబౌలీ కార్పొరేటర్ గంగాదర్ రెడ్డి, జేఎంజీ మీడియా అధినేత జగన్నాథం మాదిరెడ్డి, రిషీక్లినిక సీఈవో డా. గాలివారపు దివ్యచందన, మేనేజింగ్ డైరెక్టర్ రుసేంద్రకుమార్, డెర్మటాలజీ నిపుణులు డా.వేదావతి, ఆర్పీఐ నాయకులు రవికుమార్, గోరకసిరేగ్, జాన్‌మాస్ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమేనీని అంతమొందించాలని అనుకున్నాం

**టెల్‌అవీవ్, నినాదం:**

ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య యుద్ధం ముగిసింది. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణతో 12 రోజులుగా సాగిన యుద్ధానికి తెపడిరది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారాయి. అయితే, ఈ యుద్ధంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అంతమొందించాలనుకున్నట్లు ఇజ్రాయెల్ తాజాగా ప్రకటించింది. అయన కోసం తీవ్రంగా గాలించినట్లు తెలిపింది. అయితే, ఖమేనీ అత్యంత సురక్షితమైన బంగర్‌లోకి వెళ్లిపోవడంతో ఆ ప్రయత్నం విఫలమైనట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ తాజాగా తెలిపారు. ఓ పబ్లిక్ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కాట్జ్ మాట్లాడుతూ.. 'ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అంతం చేయాలనుకున్నాం. ఇందుకోసం తీవ్రంగా ప్రయత్నాలు చేశాం. కానీ, అతను అత్యంత సురక్షితమైన ప్రాంతానికి వెళ్లిపోవడంతో మా కార్యాచరణకు అవకాశం లేకుండాపోయింది. ఆయన మాకు అందుబాటులో ఉండి ఉంటే.. బయటకు తెచ్చే వాళ్లం. ఖమేనీ కోసం తీవ్రంగా గాలించాం' అని కాట్జ్ పేర్కొన్నారు.

## 2029 పోలీస్ క్రీడల ఆతిథ్య దేశంగా భారత్

**న్యూఢిల్లీ, నినాదం:**



ప్రపంచ పోలీసు క్రీడల ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైంది. ప్రతిష్టాత్మకమైన 2029 ప్రపంచ పోలీస్, అగ్నిమాపక క్రీడలకు అహ్మదాబాద్ వేదిక కానుంది. ఈ క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైనట్టు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా ఈ క్రీడలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. 'పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకొంది. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. 1985 నుంచి రెండేళ్లకు ఒకసారి ప్రపంచ పోలీసు, అగ్నిమాపక కీడ్రలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 20 సార్లు ఈ పోటీలు జరిగాయి. అమెరికా 8, కెనడా 5, యూరప్ 4, బ్రిటన్ 2, చైనా ఒకసారి ఈ క్రీడలు నిర్వహించాయి. 2007 నుంచి 2023 వరకు భారత పోలీసు సిబ్బంది 1400 పతకాలు గెలుచుకున్నారు' అని అమిత్ షా వివరించారు. ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికవడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా వివరాలు వెల్లడిరచారు. ప్రతి భారత పౌరుడికి ఇది గొప్ప గర్వకారణమని అమిత్ షా పేర్కొన్నారు. పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకుందని అమిత్ షా తెలిపారు. 2023 కెనడాలో జరిగిన 20 పోలీసు క్రీడల్లో 343 పథకాలను 133 మంది పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు. వీటిలో 224 బంగారు, 82 వెండి, 37 కాంస్య పథకాలు ఉన్నాయి. 2007 నుంచి 2023 వరకు 1400 పథకాలను భారత పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు.

**నిజామాబాద్‌కు రేపు అమిత్ షా**

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. నిజామాబాద్‌కు అమిత్ షా రానున్నారు. ఆదివారం ఢల్లీనుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయానికి ఆయన చేరుకోనున్నారు. అక్కడి నుంచి నిజామాబాద్‌కు బయల్దేరతారు. అక్కడ జరిగే వివిధ కార్యక్రమాల్లో అమిత్ షా పాల్గొననున్నారు. నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. అలాగే, బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్ తండ్రి, దివంగత కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డి శ్రీనివాస్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించనున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం తగదు

**లబ్ధిదారులకు ఇళ్ల పత్రాలు అందించిన మంత్రి వాకిటి శ్రీహరి**

మహబూబ్‌నగర్ : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఏ మాత్రం జాప్యం చేయొద్దని, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా మక్తల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఇళ్ల పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన ఆయన.. లబ్దిదారులు ఎంత త్వరగా పూర్తి చేసుకుంటే అంత త్వరగా అకౌంట్లలో డబ్బులు పడతాయని చెప్పారు. బిల్లులు రావు అనే భయంతో ఉండకూడదన్నారు. లబ్దిదారులు నిర్భయంగా ఇళ్లు కట్టుకోవాలని సూచించారు. తన ఇళ్లు, ఆస్తులు అమ్మి అయినా సరే లబ్దిదారులకు డబ్బులు చెల్లిస్తానని భరోసా ఇచ్చారు. మాజీ మంత్రులు జూరాలపై ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారు. జూరాలకు 2009లో 12 లక్షల క్యూసెక్కుల నీరు వదిలిన ఎవరికి నష్టం జరగలేదు. ఏ గ్రామం కూడా మునగలేదు. 2014–15లో రోప్ లు తెగిన ఎవరు మాట్లాడలేదు. ప్రస్తుతం 8 రోఫ్ లు తెగినవి 4 గేట్లు మరమ్మతులు చేశాం. ముందస్తు వరద కారణంగా ఇంకా మరో 4 మరమ్మతులకు ఆటంకం కలిగింది.

# దివ్యాంగులకు అండగా కాంగ్రెస్ సర్కార్



89 మంది లబ్ధిదారులకు సుమారు 90 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కాటారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీని ప్రారంభించి, సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల ప్రాథమిక పాఠశాలలకు సిఎస్ఆర్ నిధుల ద్వారా విద్యార్థుల కోసం 600 డ్యూయల్ డెస్క్ బెంచీలు పంపిణీ చేశారు. అలాగే మలహర్ మండలం కిషన్ రావు పల్లి నుండి భూపాలపల్లి వన్ ఇంక్లైన్ వరకు 4.70 కోట్లతో నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, తాడిచర్లలో 16 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన చిల్డర్న్ పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో అన్ని రంగాల్లో రాణించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నామని, ఇల్లు లేని దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. అతి త్వరలో నూతన పెన్షన్లు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తయారు చేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా రెండు జతల బట్టలు, పుస్తకాలు, అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచేందుకు మొట్టమొదటి సారిగా కాటారం మండలం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను, ఉపాధ్యాయులను సంక్రాంతి, దసరా సెలవుల్లో హైదరాబాద్, ఢిల్లీ లాంటి నగరాలకు తీసుకువెళ్ళే కార్యక్రమం చేపడతామని తెలిపారు. భూపాలపల్లి నుండి తూండ్ల వరకు 4 కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మించనున్న రహదారి నిర్మాణం వల్ల ప్రజలకు దూరా భారం తగ్గుతుందని, రహదారి నిర్మాణానికి అటవీ అనుమతులు రావడం చాలా కష్టంతో కూడుకున్నప్పటికి ప్రభుత్వ చొరవ, విశేష కృషి చేసి రహదారి నిర్మాణానికి అన్ని అనుమతులు మంజూరు చేపించినట్లు తెలిపారు. తాడిచర్ల డేంజర్ జోన్ కు సంబంధించి భూసేకరణ చేయనున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ప్రకటించారని ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి, కూడా చైర్మెన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, సీడీపిఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధికి కేంద్రమంత్రి సహకారం అందించాలి

**సిద్దిపేట, నినాదం:**

హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని.. ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. అక్కన్నపేట నుంచి జనగాం వరకు నాలుగు లైన్‌ల రోడ్డు త్వరలోనే వస్తుందని మంత్రి పొన్నం అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హుస్నాబాద్ అభివృద్ధికి సహాకారం అందించాలని కోరారు. ఎల్లమ్మ చెరువు అభివృద్ధి , ఇంజనీరింగ్ కాలేజ్, టూరిజ్ ప్రాజెక్ట్‌లు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడిరచారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో మంత్రులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. 'రెండు సంవత్సరాల కింద ఇదే వేదిక మీద బడి పండగ జరిగింది. అప్పుడు ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలో లేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు , కేబినెట్ మంత్రుల సహకారంతో శాతవాహన యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజ్ తరగతులు ఈ సంవత్సరం నుంచి ప్రారంభం అవుతున్నాయి. రూ.82.00 కోట్లతో 150 పడకల ఆరోగ్య కేంద్రాన్ని శంకుస్థాపన చేశాం. రూ.77.20 కోట్లతో రాజీవ్ రహదారి కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు రెండు వరుసల రహదారుల నుంచి నాలుగు వరుసల రహదారికి ఫేజ్ 2కు శంకుస్థాపన చేశాం. నూతనంగా 11.50 కోట్లతో నూతనంగా నిర్మించిన 50 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాం. ఫేజ్ 1 త్వరలోనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాం. పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. తెలంగాణ వస్తే గౌరవెల్లి ప్రాజెక్ట్ వస్తుందని హుస్నాబాద్ అభివృద్ధి జరుగుతుందని ఆనాడే పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశారని గుర్తుచేశారు. రూ.77 కోట్లతో హుస్నాబాద్ నుంచి సుందరగిరి వరకు ఫేజ్–2 కింద రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని వెల్లడిరచారు. 'సుందరగిరి నుంచి కొత్తపల్లి వరకు రూ.80 కోట్లతో నాలుగు వరుసల రహదారి వారం రోజుల్లో మంజూరు అవుతుంది.. దానికి పది రోజుల్లో పనులు ప్రారంభం అవుతాయి. 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుభరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించాం. ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మొదటి తేదీన జీతాలు ఇస్తున్నాం. రాబోయే కొద్ది రోజుల్లోనే ఈ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తాం. ఎకరాకు లక్ష రూపాయల దిగుబడి వచ్చే పంట ఆయిల్ ఫామ్. కోతులకు వర్షాలకు నష్టం జరిగే పంట కాదు. తెలంగాణ భూములు ఎడారి భూములు కాదు అన్ని పంటలు పండే పుణ్యభూమి దక్కన్ పీఠభూమి. ఆయిల్ ఫామ్ ఎకరాకు రూ.50 వేలు అంతర పంటలకు డబ్బులు ఇస్తున్నాం.ఆయిల్ ఫామ్‌కి దిగుబడి వచ్చేలా చేస్తాం. హార్టికల్చర్ పంటలు పండిరచండి.. మా ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుంది. పొన్నం ప్రభాకర్ అందరిని శాసించే మంత్రి. పొన్నంకు కేంద్ర పెద్దలతో మంచి సత్సంబంధాలు ఉన్నాయి. హాస్పిటల్, ఇంజనీరింగ్ కాలేజ్, గౌరవెల్లి ప్రాజెక్ట్‌లు మాత్రమే కాదు. ఇక్కడి ప్రజలు అడిగిన పనులు మూడేళ్లలో పూర్తి చేస్తాం. మంత్రి పొన్నం బడుగు వర్గాలకు ఆదర్శంగా ఉంటారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో వాంగ్మూలం నమోదు

కాంగ్రెస్ నేత నుంచి సిట్ అధికారులు స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. సిట్‌కు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం దేవరాజు మీడియాతో మాట్లాడారు. సిట్ పిలుపు మేరకు వాంగ్మూలం ఇవ్వడానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. 2023 ఎలక్షన్ సమయంలో సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లా నుంచి పోటీ చేశారని... అదే సమయంలో తాను కూడా ఆ జిల్లా గెలుపు బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. తమ ప్రణాళికలు తెలుసుకునేందుకే ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని చెప్పారు. చట్టానికి వ్యతిరేకంగా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో తన ఇంటిలో అక్రమంగా సోదాలు చేశారని అన్నారు. ఎలక్షన్ టైమ్‌లో తన ఫోన్ ట్యాప్ అయినట్టు అనుమానం వచ్చిందని చెప్పుకొచ్చారు. ఆ టైంలో తనతో పాటు కుటుంబ సభ్యులు, అనుచరుల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేసి ఇబ్బందులకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న అసలు వ్యక్తుల్ని గుర్తించి శిక్షించాలని దేవరాజు గౌడ్ డిమాండ్ చేశారు. మరోవైపు చేవెళ్ల ఎంపీ, బీజేపీ నేత కొండ విశ్వేశ్వర్ రెడ్డి కూడా సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చారు. 2023 నవంబర్‌లో ఎంపీ ఫోన్ ట్యాప్ అయినట్లు గుర్తించిన సిట్ అధికారులు.. వాంగ్మూలం ఇవ్వాల్సిందిగా సమాచారం అందజేశారు. ఉదయం ఎంపీ.. సిట్ కార్యాలయానికి రాగా.. ఆయన స్టేట్‌మెంట్‌ను అధికారులు రికార్డు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులకు స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు ఈ సందర్భంగా ఎంపీ తెలిపారు. మునగోడు, దుబ్బాక, హుజురాబాద్ ఎన్నికల సందర్భంలో తన ఫోన్ ట్యాప్ అయినట్టు సిట్ అధికారులు చూపించారని.. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చాక తన ఫోన్‌ట్యాప్ అయినట్లు కన్ఫామ్ అయ్యిందని ఎంపీ కొండ విశ్వేశ్వర రెడ్డి వెల్లడించారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో డైలీ సీరియల్

హైదరాబాద్ :

దుబ్బాక ఉప ఎన్నికలతోనే ఫోన్ ట్యాపింగ్ ప్రారంభమైందని.. మొట్టమొదటిసారిగా తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని డీజీపీకి అనేక సార్లు ఫిర్యాదు చేశానని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధంలేని కాంగ్రెస్ నాయకులను సిట్ పిలుస్తోందని.. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ అయ్యింది తనదన్నారు. మమ్మల్ని అడిగితే అన్ని వివరాలు ఇచ్చే వాళ్ళమన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో గాడిదగుడ్డు తప్ప చర్యలు ఉండవని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ మూలాఖత్ అయ్యాయని విమర్శించారు. ఫిర్యాదు చేసిన తమను సిట్ ఎందుకు పిలవడం లేదని ప్రశ్నించారు. రోజుకు ఒక్కరిని మాత్రమే విచారణ చేయడానికి ఇదేమైనా డైలీ సీరియలా అని ప్రశ్నించారు. ఆధారాలు ఇచ్చే వాళ్లను పక్కన పెట్టి డైలీ సీరియల్ నడుపుతున్నారని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రచార ఆర్భాటాలు తప్ప మరొక్కటి లేదని దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. బెదిరింపు కాల్స్‌పై విచారణ జరుగుతుందని పోలీస్ ఉన్నతాధికారులు చెప్పారని తెలిపారు. నియోజకవర్గానికి వెళ్లినప్పుడు సమాచారం ఇస్తే ఎస్కార్ట్, ముగ్గురు సిబ్బందిని ఇస్తామన్నారన్నారు. కాంగ్రెస్ 18 మాసాల పాలనపై సమీక్షించు కోకుండా రోజుకొక కొత్త కథతో ముందుకు వస్తోందని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ మేయర్ ఐదు రూపాయల భోజనం పేరు మారుస్తున్నట్లు ప్రకటించారని.. అన్నపూర్ణ క్యాంటీన్ పేర్లను ఇందిరమ్మ పేరు పెట్టడం దౌర్భాగ్యమన్నారు. ఇంగిత జ్ఞానం లేకుండా ఇందిరమ్మ పేరు పెడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. మేయర్ దృష్టి పెట్టాల్సింది కుక్కల బెడద, సమస్యలపైన కానీ పేర్ల మార్పు మీద కాదు అంటూ హితవుపలికారు.

## ఐఏఎంసీకు కేటాయించిన భూమి జీవో రద్దు

హైదరాబాద్ రాయదుర్గంలోని సర్వే నెంబరు 83/1లో 3.5 ఎకరాలకు పైగా భూమిని కేటాయిస్తూ జారీ చేసిన జీఓను హైకోర్టు కొట్టేసింది. ఐఏఎంసీకి భూమిని కేటాయించడాన్ని సవాల్ చేస్తూ రెండు వేర్వేరు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. న్యాయవాది కె.రఘునాథ్‌రావు, వెంకటరామ్‌రెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యాలపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ పిటిషన్లపై జనవరిలో వాదనలు ముగిశాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ సంస్థకు భూకేయింపు చేశారని న్యాయవాది రఘునాథ్ రావు కోర్టుకు తెలిపారు. ఐటీ కారిడార్‌లో రూ.350 కోట్ల విలువ చేసే భూమిని సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా కేటాయించారని వాదించారు. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే పలు అంతర్జాతీయ సంస్థల మధ్య వివాదాల పరిష్కారానికి దోహదపడుతుందని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. వివాదాలు కేవలం న్యాయస్థానాల్లోనే కాకుండా.. బయట కూడా పరిష్కరించుకోవచ్చని న్యాయస్థానాలే చెబుతున్నా యన్నారు. ఐఏఎంసీ వల్ల వివాదాలు పరిష్కారమైతే కోర్టులపై కూడా భారం తగ్గుతుందన్నారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో జనవరిలో తీర్పును రిజర్వు చేసిన హైకోర్టు శుక్రవారం వెలువరించింది.

## లా విద్యార్థినిపై సామూహిక అత్యాచారం

మరుసటిరోజు దీనిపై కేసు నమోదవడంతో.. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారిలో ఇద్దరు సిబ్బంది కాగా మరొకరు పూర్వ విద్యార్థి అని గుర్తించారు. బాధితురాలికి ప్రాథమిక చికిత్స అందించి, పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై బీజేపీ నేత అమిత్ మాలవీయా స్పందించారు. ఈ దారుణాన్ని ఖండిరచిన ఆయన.. రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. 'ఘోరం. లా విద్యార్థినిపై కాలేజీలో సామూహిక అత్యాచారం జరిగింది. నిందితుల్లో ఒక పూర్వ విద్యార్థితో పాటు ఇద్దరు సిబ్బంది కూడా ఉన్నారు. ఆశ్చర్యకరమైన విషయ మేమంటే.. టీఎంసీ పార్టీకి చెందిన ఓ సభ్యుడు కూడా ఇందులో ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్జీకర్ భయానక ఘటనను మరవకముందే మరో ఘటన చోటుచేసుకుంది. పశ్చిమబెంగాల్‌లో ఇలాంటి దారుణాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. సీఎం మమతా బెనర్జీ పాలనలో ఇక్కడి మహిళలకు భద్రత లేకుండా పోయింది. అత్యాచారం ఇక్కడ నిత్యకృత్యంగా మారింది. బాధితురాలికి, ఆమె కుటుంబసభ్యులకు భాజపా అండగా ఉంటుంది. ప్రతి నిందితుడికి శిక్ష పడేవరకు ఊరుకోం' అని ఆయన ఎక్స్‌లో రాసుకొచ్చారు.

## లడ్డూ కల్తీపై సిట్ నివేదిక

అమరావతి :

తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంపై సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక అందించింది. రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో సుప్రీంకోర్టుకు ఈ నివేదికను సిట్ అధికారులు అందించినట్లు తెలుస్తోంది. ఇందులో ప్రధానంగా కేసు దర్యాప్తు పురోగతి, ఇప్పటివరకు దర్యాప్తులో తేలిన విషయాలతో నివేదిక అందించారని సమాచారం. అయితే, ఈ కేసు దర్యాప్తు ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు దర్యాప్తులో బయటపడిన అంశాలు, స్థానిక కోర్టు నుండి హైకోర్టు వరకు కూడా నిందితులు దాఖలు చేసిన పిటిషన్లు, వాటిపైన జరుగుతున్న విచారణ, వాటి పురోగతి తదితర అంశాలను నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. కాగా, తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వాడకం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఇందులో నిజానిజాలను తేల్చేందుకు సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ నేతృత్వంలో సిట్ ఏర్పాటైంది. కల్తీ నెయ్యి సరఫరా చేసిన వ్యవహారంలో నలుగురు కీలక నిందితులను ప్రత్యేక దర్యాప్తు బృందం అరెస్టు చేసింది. ఒక్క టీటీడీకే కాకుండా.. ఇతర దేవాలయాలకు కూడా నకిలీ నెయ్యి సరఫరా చేసినట్లు దర్యాప్తులో తేలింది. టీటీడీ నుంచే నిందితులు దాదాపు 240 కోట్ల వరకు లబ్ధి పొందారని వార్తలు వినిపించాయి. నకిలీ నెయ్యి తయారీ, సరఫరాలో భోలేబాబా డైరీదే కీలక పాత్ర అని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.

# అటవీ సంపద కొల్లగొట్టడానికేనా జీఓలు...

శుక్రవారం జగన్ పేరిట విడుదల చేసిన లేఖలోపలు అంశాలను ప్రస్తావించారు.గత నెలలో విడుదల చేసిన జీ.వో. నెం. 49ని రద్దు చేయాలని మావోయిస్టు పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. ఈ జీవో ఉద్దేశ్యం జంతు పులుల కోసం కాదు అనేది వాస్తవమని, ఇది మానవ పులులైన మోడీ, అమిత్ షా మానస పుత్రులైన అదాని, అంబాని, కార్పోరేట్ సంస్థల కోసమే అనేది అందరూ గమనించాలన్నారు. వేల సంవత్సరాలుగా అడవిని, అడవిలోని అన్ని రకాల జంతువులను కాపాడుతూ సహజీవనం చేస్తున్న మూలవాసులను అడవికి దూరం చేసి, వారి జీవనాన్ని, సంస్కృతి సాంప్రదాయాలను మరీ ముఖ్యంగా అటవీ సంపదను కొల్లగొట్టడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 33 జిల్లాలలో 3 జిల్లాలు పూర్తిగా కనుమరుగవుతాయని, కొమరంభీం జిల్లా, ములుగు జిల్లా, భద్రాద్రి జిల్లాలు తెలంగాణ చిత్రపటంలో ఇక కనపడవన్నారు. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 119 నియోజకవర్గాల్లో సుమారు 10 నియోజకవర్గాలు రానున్న రోజుల్లో వాటి ఊసే ఉండదని లేఖలో వెల్లడించారు. దేశంలోని మైదాన ప్రాంతాలు, చెరువులు, నదులు, కొండలు, గుట్టలు మొదలైన సహజ వనరులను దోపిడిదారులు సర్వనాశనం చేస్తున్నారని ఆరోపించారు. భారత రాజ్యాంగంలోని 5, 6వ షెడ్యూల్ ప్రాంతాలను, సంపదను దొంగిలించడానికి పెద్ద ఎత్తున కుట్రలు చేస్తున్నారని, ఇందుకోసం జంతు సంరక్షణ, పర్యావరణం పేర్లతో ఈ దేశ మూలవాసులైన ఆదివాసులను అడవి నుండి వెల్లగొట్టడానికి పెద్ద ఎత్తున పోలీస్ బలగాలతో చిత్రహింసలకు గురిచేస్తూ చంపుతున్నారని అన్నారు. టైగర్ ఫారెస్ట్ కారిడార్ పేరుతో ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల్లోని సిర్పూర్ యూ, వాంకిడి, జైనూర్, కెరమేరి, ఆసిఫాబాద్, రెబ్బన, కాగజ్నగర్, నార్నూర్, సిర్పూర్ , చింతల మానపల్లి, గాజుగూడ, బెజ్జూర్, లింగాపూర్, పెంచికలపేట మండలాల ప్రజలను ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్న అన్ని రకాల ప్రయత్నాలను విరమించుకోవాలని లేఖలో డిమాండ్ చేశారు, అధికారిక లెక్కల ప్రకారం సుమారు 12 లక్షల ఎకరాలతో పోడు వ్యవసాయం చేస్తున్న ఆదివాసులకు భూమి హక్కు పత్రాలు కల్పిస్తామన్న హామీలు ఇప్పటికీ మొదలు కాలేదన్నారు. ప్రభుత్వం వెంటనే ఫీల్డ్ సర్వే చేసి పోడు వ్యవసాయం చేస్తున్న ఆదివాసులకు పట్టా సర్టిఫికెట్స్ ఇచ్చి భూమాతలో కూడా నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వీరికి కూడా రైతు భరోసా ఇవ్వాలని, ఆదివాసి సంఘాలతో చర్చించి వారు అడుగుతున్న న్యాయ సమ్మతమైన, రాజ్యాంగబద్ధమైన, చట్టబద్ధమైన డిమాండ్లను తప్పక వెంటనే పరిష్కరించాలన్నారు.

**మంత్రి సీతక్క ఎందుకు స్పందించడం లేదు...**

ములుగు జిల్లాలోని ఆదివాసి ప్రాంతాల్లో ఫారెస్ట్ అధికారులు, పోలీసులు ఆదివాసులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నా మంత్రిగా సీతక్క ఎందుకు స్పందించడం లేదని మావోయిస్టు పార్టీ లేఖలో ప్రశ్నించారు. తరతరాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న ప్రజలను అరెస్టులతో, కేసుల బెదిరింపులతో గూడాలను ఖాళీ చేయించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆదివాసి బిడ్డ, మాజీ నక్సలైట్‌గా ప్రాచుర్యంలో ఉన్న సీతక్క సొంత నియోజకవర్గంలో ఈ విదంగా జరగడం సిగ్గుచేటు, అవమానకరమని, రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉన్న దనసరి అనసూయ ఎందుకు ఆదివాసుల గురించి మాట్లాడడంలేదని లేఖలో పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలోని 5 వ షెడ్యూల్ గురించి, 1996 లో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన పైసా చట్టం గురించి, 2006 లో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన ఎఫ్ ఆర్ఏ , 1/70 చట్టం గురించి సీతక్క మరచి పోయిందా అని, రాహుల్ గాంధీ ఆదివాసుల గురించి, భారత రాజ్యాంగం గురించి పదేపదే మాట్లాడుతున్నది రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు అర్థం కావడం లేదా అని, తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసి ప్రజల హక్కుల పరిరక్షణకు పూర్తి భాధ్యత సీతక్క వహించాలని మావోయిస్టు పార్టీ లేఖ ద్వారా డిమాండ్ చేసింది.

## వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే కుట్ర చేస్తుండ్లు...

తనపై ఆరోపణలు చేస్తూ విడుదలైన లేఖ మావోయిస్టులదా లేక గిట్టని వాళ్లు చేసిన కుట్రలో బాగమా అని అమె అనుమానాలు వ్యక్తం చేశారు. తాను ఓ ఆదివాసీ ఆడబిడ్డను అని చూడకుండా కుట్ర పూరితంగా ప్రచారం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జీవో 48ను రద్దు చేయాలని తాము తీర్మానం చేశామని వివరించారు. ఆనాడు ప్రతి పక్షంలో పోరాటాలు చేశామని, అధికారంలో మంత్రిగా సమస్యల పరిష్కారమే తన బాధ్యత అంటూ గుర్తు చేశారు. అట్టడుగు వర్గాల కోసమే తాను పోరాటం చేస్తున్నానని, అది నా ఆరాటమంటూ ఆమె స్పష్టం చేశారు.



### కార్పోరేట్ హాస్పిటళ్ళకు

# ధీటుగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి



.పెద్దపల్లి, జూన్27(నినాదం న్యూస్) : కార్పోరేట్ హాస్పిటల్ కు ధీటుగా ఎం.సి.హెచ్ ఆసుపత్రి లో మౌలిక వసతులు కల్పించామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.మాతా శిశు ఆసుపత్రిలో ఉన్న స్త్రీల వైద్యం ఓపి, ల్యాబ్, క్యాంటీన్ లను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఆసుపత్రి ల్యాబ్ వద్ద రద్దీ అధికంగా ఉన్నందున, దీనిని తగ్గించేందుకు శాంపిల్ కలెక్షన్ సెంటర్ లను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రికి అవసరమైన 3 ఆసుపత్రి కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందుతుందని అన్నారు. ఆసుప త్రిలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలని, అవ సరం ఉన్న చోట ఏసీల ఏర్పాటుకు చర్యలు తీసుకో వాలని,లోపల ఇండోర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆస్పత్రి ప్రాంగణం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి లోని జెండా చౌరస్తా వద్ద గల (ఎం.ఆర్సి) మండల రిసోర్స్ సెంటర్ ఎంఈఓ కార్యాలయం ను పరిశీలించి సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సి.ఆర్.పి విధులను పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష
- పేరెంట్ టీచర్స్ మీటింగ్ సమావేశం ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలి
- వారంలో ఒక రోజు పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలి



.పెద్దపల్లి, జూన్27(నినాదం న్యూస్): సి.ఆర్.పి,విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత విద్యా శాఖ అధికారులు, సి.ఆర్.పిలతో విద్యా శాఖ వర్క్ అడ్జెస్ట్ మెంట్, పాఠశాలల నిర్వహణ పై సమీక్షించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లా పరిధిలో ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధ్యాయుల వర్క్ అడ్జెస్ట్ మెంట్ పారదర్శకంగా జరగాలని ఎటువంటి పైరవీలకు ఆస్కారం లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాలని,ఉన్నత పాఠశాలలో అన్ని సబ్జెక్టుల టీచర్లు అందుబాటులో ఉండాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో బడి బాట కార్యక్రమం ద్వారా పెరిగిన విద్యార్థుల సంఖ్య అనుగుణంగా అదనపు తరగతుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు.క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (సి.ఆర్.పి).నిబంధనల ప్రకారం వారి విధులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి సి.ఆర్.పి,మూమెంట్ రిజిస్టర్, టూర్ డైరీ మేయింటేన్ చేయాలని అన్నారు.సి.ఆర్.పి లు ఇక నుంచి ప్రతి నెలా అడ్వాన్స్ టూర్ డైరీ తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతి రోజు కాంప్లెక్స్ పరిధిలో ఏదైనా ఒక పాఠశాలలో ప్రేయర్ టైంలో పాల్గొన్నాలని అన్నారు. యూ.డి.ఐ.డి లలో ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి ఎటువంటి తప్పుడు సమాచారం ఉండకుండా ఎప్పటికప్పుడు వివరాలను 24 గంటల్లో అప్ డేట్ చేయాలని కలెక్టర్ సి.ఆర్.పి లను ఆదేశించారు. పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను సి.ఆర్.పి లు సంబంధిత ఏ.ఈ లను ఫాలో అప్ చేస్తూ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.పాఠశాలకు 3 రోజుల కంటే వరుసగా హాజరు కాని విద్యార్థుల జాబితా పాఠశాలల నుంచి తీసుకుంటూ, వారి తల్లి తండ్రులను ఫాలో అప్ చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, పంచాయతీ కార్యదర్శులతో సమయం చేస్తూ పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో కనీసం 60 శాతం కంటే అధికంగా పేరెంట్స్ హాజరయ్యేలా చూడాలని అన్నారు.ప్రభు తో పాఠశాలల్లోని విద్యార్థులకు ఎక్కడైనా పాఠ్యాంశాలు ఏకరూప దుస్తులు లోటు ఉంటే ఆ జాబితా అందించాలని అన్నారు.వారానికి ఒక రోజు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి,భోజన నాణ్యతను పరిశీలించాలని అన్నారు. మండల కేంద్రాల్లో ఉన్న భవిత కేంద్రాలను సైతం సి.ఆర్.పి లు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జి.సి.డి.ఓ కవిత,ఎస్.ఓ మల్లేష్,పీ.ఎం.షేక్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొన్న గుర్తు తెలియని వాహనం -ఇద్దరు మృతి

పెద్దపల్లిరూరల్, జూన్ 27(నినాదం): ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టిన ప్రమాదంలో ఇరువురు మృతి చెందిన సంఘటన పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం అప్పన్నపేట వద్ద చోటుచేసుకుంది. గోదావరిఖని పట్టణానికి చెందిన చక్రి, శ్యామ్ లు హైదరాబాద్ నుండి గోదావరిఖని కి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అప్పన పేట వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేష్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం కోసం మృతదేహాలను పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రి మార్చురీ కి తరలించారు.

## మాతాశిశు ఆస్పత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- ఆడబిడ్డల కాన్పు కష్టాలు తీర్చిన చరిత్ర పుట్ట మధుదే
- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్



. మంథని జూన్ 27 (నినాదం న్యూస్): మాతా శిశు ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్, బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరం శంకర్‌లాల్ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని మాతా శిశు ఆస్పత్రిని సందర్శించి ఆడబిడ్డలకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ప్రసవించిన ఆడబిడ్డలకు పండ్లు అందజేశారు. అలాగే వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్, నర్సులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ఆడబిడ్డలు కాన్పుల కోసం వందల కిలోమీటర్లు వెళ్లాల్సి వచ్చేదని, లక్షలాది రూపాయలు వైద్యం కోసం ఖర్చు చేసేవారని తెలిపారు. మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్ ఎన్నికైన తర్వాత పేదింటి ఆడబిడ్డల కాన్పు కష్టాలను చూసి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి మంథనిలో మాతాశిశు ఆస్పత్రి నిర్మించి వైద్యులను నియమించారని తెలిపారు. మూడేళ్ల పాటు ఎంతో మంది పేద ఆడబిడ్డలకు ఉపయోగకరంగా మారిన వైద్యశాల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్యులు లేక మళ్లీ ఆడబిడ్డలకు కష్టాలు మొదలయ్యాయని అన్నారు. ఈ క్రమంలో మళ్లీ ప్రతిపక్ష నేతగా పుట్ట మధూకర్ ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లగా వైద్యుల నియామకం జరిగిందని, తిరిగి మళ్లీ ఆడబిడ్డలు ఈ ఆస్పత్రిలోనే కాన్పులు చేయించుకుంటున్నారని తెలిపారు. అధికారంలో ఉన్నా లేకున్నా పుట్ట మధూకర్ పేద ప్రజల గురించే ఆలోచన చేస్తారనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని అన్నారు. నియోజకవర్గంలోని పేదలు మాతాశిశు ఆస్పత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని, అలాగే ఆస్పత్రికి వచ్చే పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

## కలెక్టర్‌ను కలిసిన నాలుగు తరగతి ఉద్యోగుల సంఘం



. పెద్దపల్లి రూరల్ జూన్ 27 (నినాదం న్యూస్): పెద్దపల్లి జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గాండ్ల రమేష్ పటేల్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్షను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించారు. నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యల గురించి జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి మీ సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాండ్ల రమేష్ పటేల్ మరియు ప్రధాన కార్యదర్శి ఎం.డి అఫ్రోజ్ ఖాన్ మరియు కోశాధికారి కొండా సాయి, కిరణ్,ఉపాధ్యక్షులు జే.తిరుపతి మరియు పద్మ సంయుక్త కార్యదర్శి చంద్రయ్య ఎండి ఖాదర్,సుజిత్ కుమార్ మరియు మహబూబ్,శివ తదితరులు పాల్గొన్నారు.

## మా భూమిలోకి మమ్మల్నే రానివ్వడం లేదు




. మంథని జూన్ 27 (నినాదం న్యూస్): మా భూమిలోకి మమ్మల్నే రానివ్వకుండ బెదిరింపులకు గురి చేస్తున్నరని బాధితులు రాజనర్సు ఆరోపించారు. మంథనిలోని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మా తండ్రి గట్టయ్య 1981సంవత్సరంలో గుంజపడుగు శివారులోని సర్వే నెంబర్ 385లో ఉన్న దేవళ్ల మల్లయ్యకు సంబంధించిన ఎకరం, దేవళ్ల పెద్ద అంకుల్‌కు సంబంధించిన ఎకరం భూమి మొత్తం రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. నాటి నుంచి మా తండ్రి అనంతరం తాము సాగు చేసుకుంటున్నాం. ఈ భూమి మా తండ్రి పేరిట పట్టా కాలేదు, 1989లో సాదాబైనామా కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ మా తండ్రికి పట్టా కాలేదు. అదే విధంగా 2020లో సైతం కూడ పట్టా కోసం దరఖాస్తు చేసుకునప్పటికీ మా భూమికి పట్టా లేదు. అయితే దేవళ్ల శ్రీనివాస్ కుమారుడైన దేవళ్ల వెంకటేష్ ఈ భూమి తమదే అంటు ఈ నెల 26వ తేదిన భూమిలోకి వచ్చి తమతో గొడవకు దిగారన్నారు. ఎందుకు మా భూమిలో పనులను అడ్డుకుంటున్నరని అడగగా తమనే ఇష్టం వచ్చినట్లు తిడుతూ గొడ్డలితో చంపుతానని బెదిరించారన్నారు. దీనిని పక్కనే పొలంలో ఉన్న రాంపల్లి రాజమ్మ, రాచర్ల లక్ష్మీ,నర్సయ్య, బుచ్చయ్య సైతం అక్కడే ఉండి దీనిని గమనించారన్నారు. వెంకటేష్ ప్రభుత్వ ఉద్యోగం చేస్తు నాతోపాటు బోగే శ్రీనివాస్, బుర బుచ్చయ్య, రాచర్ల లక్ష్మీనర్సయ్య, రాపెల్లి రాజమ్మ, బరబద్దుల రాజయ్యల భూములను సైతం అక్రమించుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. అతనిపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు విద్యాశాఖ ఉన్నతాధికారుల సైతం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దీని పై సంబందిత అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

### తెలంగాణ విద్యుత్ సంస్థ

## నూతనంగా డైరెక్టర్లకు ఘన సన్మానం



. పెద్దపల్లి, జూన్27(నినాదం న్యూస్): తెలంగాణ విద్యుత్ సంస్థల్లో నూతనంగా డైరెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించిన డైరెక్టర్, హైడిల్ పి. బాలరాజు, డైరెక్టర్, థర్మల్ అండ్ ప్రాజెక్టులు వై. రాజశేఖర్ రెడ్డి, డైరెక్టర్ కోయల్ అండ్ లాజిస్టిక్స్ బి. నాగ్య, డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ కమర్షియల్ వీర మహేందర్ లను విద్యుత్ సౌదా హైద్రాబాద్ నందు తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ 1535 సెంట్రల్ అధ్యక్ష కార్యదర్శులు యం.ఏ. వజీర్, డి. రాధాక్రిష్ణ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి, సన్మానించి అభినందనలు తెలిపినారు. సన్మానించిన వారిలో జెన్కో యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు పి. రాము, జి. కుమారస్వామి, ట్రాన్స్కో యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు కల్లెం శ్రీనివాస్ రెడ్డి, బండారి నాగేష్, జెన్కో యూనిట్ అదనపు కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షులు యం. శ్రీధర్, అబ్దుల్ తఖీ, వివిధ స్టేషన్లకు చెందిన రీజినల్ నాయకులు, వి.ప్రసాద్, వి. ధనయ్య, పెద్దపల్లి మినీ హైడిల్ 1535 యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్ విజయ్ కుమార్, టి కిషన్ సింగ్ ఠాకూర్, కె వెంకటీ, నర్సయ్య, ముజఫర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

### ఆర్.ఓ.బి క్లస్టర్ విరిగిపోయి

## రైళ్ల రాకపోకలకు అంతరాయం



. పెద్దపల్లి,జూన్27(నినాదం న్యూస్): జిల్లా కేంద్రంలోని రైల్వే జంక్షన్ కి సమీపంలో నిర్మిస్తున్న నూతన కూనారం ఆర్.ఓ.బి దగ్గర క్లస్టర్ విరిగిపోయింది.ఈ క్లస్టర్ పూర్తిగా విరిగి గడ్డర్లు రైలు పట్టాల పైన పడితే పెద్ద ప్రమాదం తప్పింది. ఈ కారణంగా గత రెండు గంటలుగా కాజీపేట నుండి బల్లార్షా మరియు బల్లార్షా నుండి కాజీపేట ఇరు మార్గాల్లో నడిచే రైళ్ళను రైల్వే అధికారులు ఆయా స్టేషన్లలో గంటల తరబడి నిలిపారు. కొలనూర్ రైల్వే స్టేషన్ లో అనువ్రత్ ఏ.సి సూపర్ ఫాస్ట్, పోత్కపల్లి లో ఏ.పి సూపర్ ఫాస్ట్, బిసుగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ లో తమిళనాడు సూపర్ ఫాస్ట్, జమ్మికుంట రైల్వే స్టేషన్ లో తెలంగాణ సూపర్ ఫాస్ట్, బెంగళూరు రాజధాని సూపర్ ఫాస్ట్, ఉప్పల్ రైల్వే స్టేషన్ లో కాగజ్ నగర్ ఇంటర్ సిటీ, హసన్ పర్తి రైల్వే స్టేషన్ లో కోర్బా బై వీక్లీ సూపర్ ఫాస్ట్, రామగుండం రైల్వే స్టేషన్ లో వందే భారత్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైళ్ళను గంటల తరబడి నిలిపారు. సిర్పూర్ వైపు వెళ్ళే రామగిరి ఎక్స్ ప్రెస్ పుష్ పుల్ రైలును ఓదెల రైల్వే స్టేషన్ లో గత 4 గంటలుగా నిలిచిపోయాయి. ఈ కారణంగా ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.

## ఎక్సైజ్ కార్యాలయం ఎదుట మహిళల ధర్నా



. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా : కాగజ్‌నగర్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట కాగజ్‌నగర్ మండలం చింతగూడ, కోయవాగు గ్రామాల కుచెందిన మహిళలు ధర్నా నిర్వహించారు.గ్రామంలో ఎక్కడపడితే అక్కడ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నార ని తమ పిల్లలు, భర్తలు గుడుంబా మహారాష్ట్రకు చెందిన దేశిదరు మద్యం తాగి వచ్చి కొడుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో ఒక్క బెల్ట్ షాపు కూడా ఉండకుండా చూడాలని ఎక్సైజ్ సీఐ రవి కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ మీ గ్రామాలలో అక్రమంగా మద్యం విక్రయించే వారి వివరాలు మాకు చెపితే కంప్లైంట్ ఇస్తే మేము తప్పకుండా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## కమిటీ ఏర్పాటుతో నాకు సంబంధం లేదు



. సుల్తానాబాద్, జూన్ 27(నినాదం న్యూస్): ఈ నెల 11న పెద్ద రాతు పల్లిలో జరిగిన పాస్టర్ల క మిటీతో నాకు ఎలాంటి సంబంధం లేదని, బిషప్ జి జె ఐజాక్ స్పష్టం చేశారు. శు క్రవారం జి జె ఐజా క్ మాట్లాడుతూ తాను సుల్తానాబాద్ ఇండియా మిషన్ ఫీల్డ్ ఫౌండర్ గా ఉంటున్నానని స్పష్టం చే శారు. పెద్దపల్లికి చెందిన పాస్టర్లు రవితోపాటు ఇత ర పాస్టర్లు తనను ఈ నెల 11న ఇండియామి షన్ ఫీల్డ్ పౌండర్లో సభ్యత్వం తీసుకుంటామని పెద్ద రా తుపల్లికి రావాలని ఆహ్వానించి, కమిటీ వేయాల ని సూచించగా, తాను దానికి సమ్మతించక పోవ డంతో నన్ను బయటకి పంపించి, పాస్టర్లు కమిటీ వేసుకున్నారని తెలిపారు. ఆ కమిటీలో తనను చీఫ్ అడ్వైజర్ గా ఎన్నుకున్నట్లు కమిటీ ప్రకటిం చిన తర్వాత తెలిసిందని, పేర్కొన్నారు. కమిటీ పేర్లను కరీంనగర్ కు పంపించిన అనంతరం పత్రిక ప్రకటన చేశారని జి జే ఐజాక్,తెలిపారు. తనకు తెలియకుండానే మంథని నుండి వచ్చిన కుమార్ అనే పాస్టర్ తో పాటు ఇతర పాస్టర్లను కలుపుకొని రవి వేసిన కమిటీకి నాకు ఎలాంటి సంబంధం లేద ని జి జె ఐజాక్ తెలిపారు. ఇలా తనను మభ్య పె ట్టి నాకు తెలియకుండానే కమిటీలో తన పేరును చేర్చినటువంటి అట్టి కమిటీని వెంటనే రద్దు పర చాలని జీజే ఐజేక్ కోరారు.

## బెల్ట్ షాపులను ఎత్తివేయాలని మహిళల ఆందోళన



. ఆసిఫాబాద్, జూన్ 27 (నినాదం న్యూస్): తమ గ్రామంలోని బెల్ట్ షాపులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ కాగజ్ నగర్ మండలంలోని చింతగూడ.కోయవాగు గ్రామాలకు చెందిన మహిళలు శుక్రవారం ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. గ్రామంలో ఎక్కడపడితే అక్కడ బెల్ట్ షాపులు ఏర్పాటు చేయడం వల్ల తమ జీవితాలను అగమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గుడుంబా. మద్యం సేవించి వచ్చి తమతో పాటు పిల్లలతో విచక్షణ రహితంగా వ్యవహారిస్తున్నారని వాపోయారు. స్పందించి తమ గ్రామాల్లో బెల్ట్ షాపులు లేకుండా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామంలోని బెల్ట్ షాపులను ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎక్సైజ్ సీఐ రవి కుమార్ కు వినతి పత్రం అందజేశారు.

## చెన్నూరులో ఫిట్నెస్ జిమ్ ప్రారంభం



. చెన్నూరు జూన్ 27 (నినాదం న్యూస్): చెన్నూరు పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో ఈరోజు శుక్రవారం మధ్యాహ్నం 2, గంటలకు ఫిట్నెస్ జిమ్‌ను ప్రారంభించిన పట్టణ సీఐ దేవేం దర్ రావు, మాజీ జెడ్పి చైర్మన్ మూలా రాజిరెడ్డి ప్రారంభించారు అనంతరం అతిధులకు ఫిట్నెస్ జిమ్ యజమాని మహమ్మద్ నాసిమ్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువకు లు నాయకులు తదితరులు పాల్గొన్నారు ఎవరైనా జిమ్ లో అడ్మిషన్ తీసుకునేవారు వెంటనే ASఫిట్నెస్ జిమ్ ను సంప్రదించాలని మొహమ్మద్ నసీం కోరారు.

## రేషన్ సన్న బియ్యం పట్టివేత

. ఆసిఫాబాద్, జూన్ 27 (నినాదం న్యూస్): కాగజ్ నగర్ మార్కెట్లో అక్రమంగా కోనుగోలు చేసి విక్రయిస్తున్న సన్నీ బియ్యాన్ని శుక్రవారం ఎన్ఫోర్స్మెంట్ డీటీలు శ్రీనివాస్. రాజ్ కుమార్ లు పట్టుకున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం కాగజ్ నగర్ పట్టణంలోని తుడూరు సురేష్ కు చెందిన కిరాణా షాపులో శుక్రవారం ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు చేయగా మహమ్మద్ షారుక్ కు చెందిన రైస్ ట్రేడర్స్ దుకాణానికి చెందిన 8.96 క్వింటాళ్ల రేషన్ సన్న బియ్యం పట్టుబడినట్లు తెలిపారు.

## గుడుంబా స్థావరాలపై దాడి

- తహసీల్దార్ ఎదుట నిందితుల బైండోవర్



. చెన్నూరు జూన్ 27 (నినాదం న్యూస్) : జైపూర్ మండలం మిట్టపల్లి లో గుడుంబా కాస్తున్న ఇద్దరు నిందితులను ఆబ్కారి అధికారులు పట్టుకున్నారు.ఎక్సైజ్ సీఐ గురువయ్య ఎక్సైజ్ ఎస్సై శంకర్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిబ్బంది మిట్టపల్లిలో గుడుంబా స్థావరాల పై శనివారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ గురువయ్య మాట్లాడుతూ ఊరికి దూరంగా పొలాల సమీపంలో గుడుంబా కాస్తున్నట్లుగా వచ్చిన పక్కా సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించినమని తెలిపారు. పట్టుబడిన నిందితుల దగ్గర రెండు లీటర్ల చొప్పున గుడుంబా స్వాధీనం చేసుకున్నామన్నారు.దొరికిన ఇద్దరు నిందితులతో పాటు మరో ఇద్దరు అనుమానితులను స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వనజా రెడ్డి ఎదుట బైండోవర్ చేశామని వివరాలు వెల్లడించారు. ఎక్సైజ్ సిబ్బంది రాజేంద్రప్రసాద్, ప్రసాద్ ,సరిత, మహేష్ ,ఉమారాణి పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు



. ఆసిఫాబాద్, జూన్ 27 (నినాదం న్యూస్): మానవ అక్రమ రవాణా కి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. ఇటీవల ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మానవ అక్రమ రవాణా కేసులో పరారీలో ఉన్న ఇద్దరు నిందితుల వివరాలను గురువారం పట్టణ పోలీష్ స్టేషన్ లో సీఐ రవీందర్ తో కలిసి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా కేసులో మొత్తం పదిమంది నిందితులు ఉండగా అందులో 8 మంది నిందితులను ఇది వరకే రిమాండ్ కి తరలించామని పరారీలో ఉన్న ఏ7 బషీర్ రమేష్ గౌడ్, ఏ9 జగదీష్ సోని లను పట్టుకోని గురువారం రిమాండ్ కి పంపించినట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన సీఐ రవీందర్, ఎస్ఐ ప్రశాంత్, సిబ్బంది నీ అభినందించా రు. ఎవరైన మానవ అక్రమ రవాణా కి పాల్పడుతూ తమ దృష్టికి వస్తె వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## లారీ డ్రైవర్ నిర్లక్ష్యం నిండు ప్రాణం బలి



లారీ గల లారీ డ్రైవర్ లారీ ను అతివేగంగా

. చెన్నూరు జూన్ 27 (నినాదం న్యూస్) : లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఓ నిండు ప్రాణం బలయింది... జైపూర్ మండలంలోని ఇందారం గోదావరి నది సమీపంలో ప్రమాదం చోటు చేసుకుంది ఆటో డ్రైవర్ పొడలా రాజేష్ నివాసం సాయిరాం నగర్ మంచిర్యాల తన యొక్క ఆటోలో శుక్రవారం సయ్యద్ అజీమ్ పాషా మరియు బెల్లంపల్లి ఏరియాకి చెందిన రమ అను ఇద్దరు ప్యాసింజర్లను కూర్చుండబెట్టుకొని మంచిర్యాల నుండి గోదావరిఖనికి వెళ్తున్నాడు. మార్గ మధ్యలో ఉదయం ఇందారం గ్రామ శివారులో గోదావరి బ్రిడ్జి సమీపంలో ఆటో ముందు నుండి గోదావరిఖని వైపు వెళ్తున్న అజాగ్రత్తగా నడిపి ఎలాంటి హెచ్చరికలు ఇవ్వకుండా అకస్మాత్తుగా రోడ్డుమీద బ్రేక్స్ వేయగా ఆటో డ్రైవర్ అదుపుతప్పి లారీకి వెనుక వైపు నుండి ఢీ కొట్టడంతో ప్రమాదంలో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి మరియు అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కొరకు ఆస్పత్రికి తరలించడం జరిగింది మృతుని భార్య లావణ్య ఫర్యాద్ మేరకు ఎస్ ఐ జైపూర్ శ్రీధర్ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్టు తెలిపారు...

## బ్యాంకర్లు వార్షిక రుణ లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

### -కలెక్టర్ కుమార్ దీపక్



. మంచిర్యాల ప్రతినిధి, జూన్ 27 (నినాదం న్యూస్): జిల్లా వార్షిక రుణ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేలా బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎ.జి.ఎం. యశ్వంత్ సాయి, నాబార్డ్ డి.డి.ఎం. వీరభద్రులు, తెలంగాణ గ్రామీణా బ్యాంక్ రీజనల్ మేనేజర్ ప్రభుదాస్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ రాధాకృష్ణన్ లతో కలిసి వివిధ బ్యాంకుల అధికారులతో రుణ లక్ష్యసాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరంలో మార్చి-2025 వరకు పంట రుణం క్రింద 1 వేయి 543 కోట్ల రూపాయలు, వ్యవసాయ రంగానికి 2 వేల 482 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 581 కోట్ల రూపాయలు, గృహ నిర్మాణ రుణాల లక్ష్యం 378 కోట్ల రూపాయలు, విద్యా రుణాలు 26 కోట్ల రూపాయలు, ప్రాధాన్యతా రంగాల క్రింద 3 వేల 183 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ముద్ర రుణాల క్రింద 25 వేల 57 మందికి 270 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని, 6 వేల 305 స్వయం సహాయక సంఘాలకు గాను 70 కోట్ల రూపాయలు, వ్యవసాయ దీర్ఘకాలిక రుణాలు 445 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 75 ప్రాజెక్టుల లక్ష్యంకు గాను 49 ప్రాజెక్టులకు రాయితీ రుణాల మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి జనధన్ పథకం క్రింద 3 లక్షల 7 వేల 600 మందికి ఖాతాల= తెరువడం జరిగిందని, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం క్రింద 1 లక్షా 18 వేల 445 మందికి, ప్రధానమంత్రి సురక్షా భీమా యోజనలో 2 లక్షల 95 వేల 995 మందికి, అటల్ పెన్షన్ యోజన పథకం క్రింద 36 వేల 45 మందికి ల చేకూరిందని తెలిపారు.

# అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేస్తాం

- అభివృద్ధి చేసి ములుగు ప్రజల రుణం తీర్చుకుంటా..
- రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి, (నినాదం):** అర్హులైన ప్రతి నిరుపేదకు ఖచ్చితంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు మండల కేంద్రం నుండి జీవింతరావుపల్లి గ్రామం మీదుగా గణేష్‌పల్లి వరకు రూ.3.50కోట్లతో ఏర్పాటు చేయనున్న రోడ్డు విస్తరణ పనులు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులను మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచంద్రలతో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఉద్దేశంతో మొదటి దఫాగా ప్రతి నియోజకవర్గానికి ఐదువేల ఇండ్లను కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని, ములుగు నియోజకవర్గానికి సంబంధిత మంత్రి మరో వెయ్యి ఇండ్లను అదనంగా కేటాయించనున్నారని వివరించారు. ఎక్కడ అభివృద్ధి చెందని ప్రాంతాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి రోడ్లు వేయడం, రోడ్ల విస్తరణ పనులు చేపట్టడం ముఖ్యమంత్రి ఆదేశాలతో జరుగుతున్నాయని తెలిపారు. తాము ఇచ్చిన హామీ మేరకు ములుగును మున్సిపాలిటీగా, మల్లంపల్లి గ్రామాన్ని జేడి మల్లంపల్లిగా మండలం గా ఏర్పాటు చేశామని అన్నారు. తాము అధికారికంగా ఆమోదం పొంది ఇచ్చిన హామీలను చూపిస్తున్నామని అన్నారు. తాను ఎంపీ బలరాం నాయక్ కలిసి ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటామని, జిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక నిధులను కేటాయించడం జరిగిందని అన్నారు. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ తాను గతంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన సమయంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, నేడు మంత్రి సీతక్కతో కలిసి అన్ని అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక అభినందనలు

- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, జూన్ 27(నినాదం న్యూస్):** కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకున్న డబుల్ రోడ్డును రూ.77.2 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఫోర్ లేన్ విస్తరణ పనుల శంకుస్థాపన కార్యక్రమంతోపాటు హుస్నాబాద్ లో 250 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, 50 పడకల మాతాశిశు ఆరోగ్య కేంద్రం ప్రారంభానికి రావాల్సిందిగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చండీఘడ్ వెళ్లాల్సి రావడంతో ఆయా కార్యక్రమాల ప్రారంభోత్సవానికి హాజరుకాలేకపోయానని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పక్షాన తనను ఆహ్వానించిన పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక అభినందలు తెలిపారు. అభివృద్ధి పనుల ప్రారంభానికి విచ్చేసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహలకు ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరితో కలిసి పనిచేస్తున్నట్లు బండి సంజయ్ పేర్కొన్నారు. కేంద్ర మంత్రిగా కొనసాగుతున్న తాను కరీంనగర్ పార్లమెంట్ ప్రజల అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని, అందులో భాగంగా కేంద్రం నుండి నిధులు తీసుకొస్తున్నానని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు సైతం రాష్ట్ర ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజక వర్గాల అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని కోరారు.

# అక్టోబర్ నాటికి రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేయాలి..

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**కోదాడ(రూరల్), జూన్ 27(నినాదం న్యూస్):** అక్టోబర్ నాటికి ఎత్తి పోతల పథకం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ మండలం రెడ్లకుంట గ్రామంలో నిర్మించే రెడ్లకుంట ఎత్తి పోతల పథకం పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి లతో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎక్కువ మిషనరీ, మనుషులను ఏర్పాటు చేసుకొని పనులు త్వరగా పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులని కాంట్రాక్టర్ ని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు, డి ఈ శివ ధర్మ తేజ, సత్యనారాయణ ఆర్ & బి ఎస్ ఈ సీతారామయ, డి ఈ రమేష్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సబ్జెక్టుపై అవగాహన పెంపొందించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్లగొండ ప్రతినిధి, జూన్ 27( నినాదం న్యూస్):** విద్యార్థులకు సబ్జెక్టుపై అవగాహన పెంపొందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సిఈసి తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు .ఎకనామిక్స్ సబ్జెక్టుపై ఆమె మాట్లాడుతూ సబ్జెక్టు విషయాలపై పూర్తిపట్టు ఉన్నప్పుడే పరీక్షల్లో మంచి సమాధానాలు రాయగలుగుతారని, అంతేగాక విషయపరిజ్ఞానం వస్తుందని, పోటీ పరీక్షల సమయంలో సైతం ఇది ఉపయోగపడే అవకాశం ఉంటుందని తెలిపారు .ఈ సందర్భంగా విద్యార్థుల లక్ష్యాలు ,వారి విద్యా సామర్థ్యాలు, తదితర విషయాలను పరిశీలించారు. అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇచ్చిన వారికి జిల్లా కలెక్టర్ చాక్లెట్లను పంపిణీ చేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కనగల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను సందర్శించి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రతిపాదనలు తయారుచేసి ప్రభుత్వానికి పంపించాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఇదివరకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కనగల్ మార్కెట్ యార్డ్ సందర్శన సందర్భంగా మార్కెట్ యార్డులో సౌకర్యాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని దృష్టికి తీసుకురాగా, రైతులకు ఇబ్బందులు కలవకుండా పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని, ముఖ్యంగా రైతులకు అవసరమే టాయిలెట్ బ్లాక్, మంచినీటి ఆరో ప్లాంట్, రైతులు భోజనం చేసేందుకు డైనింగ్ హాల్, ఆఫీస్ బిల్డింగ్, డ్రైన్, గోదాము తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అంచనాల రూపొందించి సమర్పించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా మార్కెట్ యార్డ్ లో ఈ సౌకర్యాలను కల్పించేందుకు గాను ఉన్న అవకాశాలను పరిశీలించారు.

సుమారు కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించేందుకు సిద్ధం చేయాల్సిందిగా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవిని ఆదేశించారు. కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయదేవి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు ,మార్కెటింగ్ సెక్రటరీ శ్రీధర్ రాజు తదితరులు ఉన్నారు.

NINADAM CINEMA

## నటుడు విజయ్ దళపతిని కలిసిన సింగపూర్ కాన్సుల్ జనరల్

తమిళ నటుడు, తమిళగ వెట్రి కజగం అధినేత దళపతి విజయ్‌ని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గర్ పాంగ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం విజయ్ నివాసానికి వెళ్లిన ఎడ్గర్ పాంగ్ విజయ్‌ని కలిసి అతటితో కాసేపు ముచ్చటించాడు. అనంతరం వీరిద్దరూ కలిసి దిగిన ఫొటోను ఎక్స్ వేదికగా పాంగ్ పోస్ట్ చేశాడు తమిళ సూపర్ స్టార్ దళపతి విజయ్‌ని ఈ మధ్యాహ్నం కలవడం చాలా సంతోషంగా ఉంది. ఆయన నటించిన మీ అభిమాన తమిళ సినిమా ఏది?" అంటూ పాంగ్ ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. కాగా ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది. సినిమాల విషయానికి వస్తే.. విజయ్ ప్రస్తుతం తన చివరి చిత్రం జననాయగన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. హెచ్. వినోద్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో పూజ హెగ్డే కథానాయికగా నటిస్తుంది.





## రూట్ మార్చిన రామ్ పోతినేని

టాలీవుడ్ ట్రెండ్ మారింది. లవ్ స్టోరీస్, యాక్షన్ ఎపిసోడ్లను పక్కకు పెట్టి హారర్, మైథాలజీ, సూపర్ నేచురల్ థ్రిల్లర్ చిత్రాల వైపుగా అడుగులేస్తోంది. హనుమాన్, విరూపాక్ష, పొలిమేర, కల్కి చిత్రాలను ఆడియన్స్ కొత్తగా ఫీలై హిట్స్ ఇవ్వడంతో వీటిపై నిర్మాతలు, దర్శకులు దృష్టి పెడుతున్నారు. ఇక ఇండస్ట్రీలో ఏది నడిస్తే అదే ఫాలో అవ్వాల్సిన పరిస్థితి హీరోలది. ట్రెండ్‌కు తగ్గట్టుగా మారిపోతున్నారు. చిరంజీవి విశ్వంభర, ప్రభాస్.. నిఖిల్ స్వయంభు, తారక్- త్రివిక్రమ్ కథలు సోషియో ఫాటసీ అండ్ మైథాలజీ రిలేటెడ్ ఫిల్మ్స్ చేస్తున్నారు. మైథాలజీ మాత్రమే కాదు సూపర్ నేచురల్ థ్రిల్లర్ చిత్రాలకు సై అంటున్నారు హీరోస్. ముఖ్యంగా బ్లాక్ మ్యాజిక్, అతీంద్రియ శక్తులు వంటి కాన్సెప్టులపై ఇంట్రస్ట్ చూపిస్తున్నారు. ఇప్పుడు ఈ జోనర్‌లోకి ఎంటర్ కాబోతున్నారు రామ్ పోతినేని. మాస్ ఇమేజ్ కోసం పరుగులెత్తి యూ టర్న్ తీసుకున్న రామ్ ఇప్పుడు అతీంద్రియ శక్తుల కాన్సెప్ట కథతో రాబోతున్నాడట. ఈ కథ ఫస్ట్ రానా నుండి చైతూ ఆపై రామ్ దగ్గరకు వచ్చినట్లు తెలుస్తోంది. కిశోర్ అనే కొత్త దర్శకుడి ఛాన్స్ ఇస్తున్నాడట రామ్. ఈ సినిమాను ఆర్కా మీడియా నిర్మిస్తుండగా రానా కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరించబోతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆంధ్రా కింగ్ తాలూకాతో బిజీగా ఉన్న ఈ ఎనర్జటిక్ స్టార్ ఈ ఇయర్‌ఎండింగ్ నుండి ఈ ప్రాజెక్టును పట్టలెక్కించనున్నాడని టాక్. మొత్తానికి టాలీవుడ్ మారుతోంది. రొటీన్ మాస్ కథలను పక్కనపెట్టి విభిన్న కథలతో సినిమాలు చేసేందుకు కుర్ర హీరోలు ముందుకు వస్తున్నారు. ఇక ప్రేక్షకుల నుండి రెస్పాన్స్ ఎలా ఉంటుందో చూడాలి.



## గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి

### రష్మిక కొత్త పాత్రలో మైసా మూవీ

'కుబేర'తో తాజాగా విజయాన్ని సొంతం చేసుకున్న రష్మిక ఇప్పుడు మరో ఆసక్తికర ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. 'మైసా' అనే సినిమాతో రానున్నారు. రవీంద్ర పూలే దీనికి దర్శకత్వం వహించనున్నారు. ఐదు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఇది విడుదల కానుంది. టైటిల్ పోస్ట్‌లో రష్మిక భయంకరమైన అవతారంలో కనిపించి ఆసక్తి పెంచారు. ఈ చిత్రాన్ని అన్‌ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తోంది. 'ధైర్యం ఆమె బలం. సంకల్పంలో లేదు కనికరం.. ఆమె గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి'..! అంటూ నిర్మాణసంస్థ పోస్టర్ షేర్ చేసింది. ఇందులో రష్మిక వారియర్‌గా కనిపించనున్నట్లు పోస్టర్ చూస్తే అర్థమవుతోంది. 'నేను ఎప్పడూ కొత్తది, భిన్నమైనది, ఉత్తేజకరమైన చిత్రాలకు ప్రాధాన్యమిస్తాను. 'మైసా' అలాంటి వాటిలో ఒకటి. నేను ఇంతకు ముందెప్పుడూ పోషించని పాత్ర. ఎప్పుడూ అడుగుపెట్టని ప్రపంచం. ఇప్పటి వరకూ చేయని వెర్షన్. ఈ సినిమాను మీ ముందుకు తీసుకురావడానికి ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను. ఇది ఆరంభం మాత్రమే..' అంటూ రష్మిక ఈ సినిమా వివరాలు పంచుకున్నారు. ఇటీవల కాలంలో రష్మిక నటించిన సినిమాల్లో 'సికందర్' మినహా మిగిలినవన్నీ బ్లాక్ బస్టర్‌గా నిలిచాయి. కుబేర కూడా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ప్రస్తుతం ఆమె లైనప్ ఆసక్తికరంగా ఉంది. రాహుల్ రవీంద్రన్ తెరకెక్కిస్తున్న నాయికా ప్రాధాన్య చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'లో నటిస్తున్నారు. అలాగే, బాలీవుడ్ కథానాయకుడు ఆయుష్మాన్ ఖురానాకు జంటగా 'థామా'తో పలకరించనున్నారు. దీనికి ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నారు. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ చిత్రంగా ఇది రూపొందుతోంది. ఇప్పుడు 'మైసా'ను ప్రకటించారు. వీటి తర్వాత భారీ విజయాన్ని సొంతం చేసుకున్న 'పుష్ప2'కు సీక్వెల్లోనూ ఈ బ్యూటీ నటించనున్నారు.







మంచు విష్ణు కలల ప్రాజెక్ట్‌గా భారీ తారాగణంతో రూపొందిన...సినీ ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూసిన 'కన్నప్ప' చిత్రం ఎట్టకేలకు థియేటర్‌లో విడుదలైంది. అలనాటి కృష్ణంరాజు 'భక్తకన్నప్ప'కు విష్ణు 'కన్నప్ప'లో ఉన్న కొత్తదనం ఏమిటి... ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్ తదితర నటీనటుల అతిథి పాత్రలు సినిమాకు ఎలాంటి అదనపు బలాన్ని ఇచ్చాయన్న ఆసక్తి ఆదినుంచి ప్రేక్షకుల్లో ఉంది. మహాకవి ధూర్జటి రాసిన కథ ఆధారంగా ఈ సినిమా రూపుదిద్దుకుంది. అడవిలో ఓ చిన్న గూడెంలో పుట్టి పెరిగిన తిన్నడు (మంచు విష్ణు) చిన్నప్పుడే తల్లి చనిపోవడంతో అన్నీ తానై పెంచుతాడు తండ్రి నాథనాథుడు (శరత్‌కుమార్). తిన్నడు తన చిన్ననాట జరిగిన ఓ సంఘటనతో నాస్తికుడిగా మారిపోతాడు. దేవుడు లేడని నమ్ముతుంటాడు. విలు విద్యలో తిరుగులేని తిన్నడు తానుండే గూడెంతోపాటు, చుట్టుపక్కల గూడేలకు ఏ ఆపద వచ్చినా ముందుంటాడు. ఆ గూడేల్లో అనాదిగా ఓ ఆనవాయితీ ఉంటుంది. ఆపద వచ్చిన ప్రతిసారీ అందరూ క్షేమంగా ఉండాలని అక్కడ వెలసిన అమ్మవారికి ఒకరిని బలి ఇస్తుంటారు. దీన్ని తీవ్రంగా వ్యతిరేకించి గూడెం నుంచి బహిష్కరణకి గురవుతాడు తిన్నడు. మనసిచ్చిన నెమలి (ప్రీతి ముకుందన్) అతని వెంట నడుస్తుంది. అలా నాస్తి కుడిగా వెళ్లిన తిన్నడు, గొప్ప శివ భక్తుడిగా ఎలా మారిపోయాడు? తిన్నడు అలా మారిపోవడానికి కారకుడైన రుద్ర ఎవరు? తిన్నడు భక్తుడిగా మారిపోయాక తన శివయ్య కోసం ఏం త్యాగం చేశాడు? అతనికి భక్త కన్నప్పగా పేరు రావడం వెనక కథేమిటి? పార్వతీదేవి శ్రీకాళహస్తిలో జ్ఞాన ప్రసూనాంబికగా ఎలా వెలసింది? ఎవరిచూపు పడనీయకుండా వాయులింగాన్ని కాపాడు కుంటూ వస్తున్న మహాదేవశాస్త్రి (మోహన్‌బాబు)ఎవరు? తదితర విషయాల్ని హృద్యంగా చిత్రీకరించారు. నేటి తరానికి అర్థమయ్యే రీతిలో కన్నప్పను తెరకెక్కించారు. భక్త కన్నప్ప జీవిత కథ చాలామందికి తెలిసిందే. ఇదివరకే తెరకెక్కి, విజయాన్ని అందుకున్న గొప్ప కథ. భక్తి, భావోద్వేగాలే ఇందులో కీలకం. కన్నప్ప జీవితంలోని భక్తి సారాన్ని తెరపైకి తీసుకురావడంలో ఈ చిత్రం విజయవంత మైంది. ఈ తరాన్ని ఆకట్టుకునేలా బలమైన సాంకేతిక హంగులు, అడుగడుగునా ఆకర్షించే తారాగణంతో ఈ సినిమాని తీర్చిదిద్దారు. ప్రథమార్థం సినిమా తిన్నడులోని వీరుడిని ఆవిష్కరించగా, ద్వితీయార్థం అతనిలోని భక్తుడిని తెరపై చూపించింది. ముఖ్యంగా సెకండాఫ్ ఈ సినిమాని మరో స్థాయిలో నిలబెడుతూ, భక్త కన్నప్ప జీవితకథకి పూర్తిగా న్యాయం చేసింది. తిన్నడు బాల్యంతో అసలు కథ మొదలవుతుంది. చిన్నప్పటి తిన్నడుగా మంచు విష్ణు తనయుడు అవ్రామ్ తెరపై సందడి చేశారు. శ్రీకాళహస్తి పురాణాన్ని చెప్పే పాటలో మంచు విష్ణు కుమార్తెలు కనిపిస్తారు. గూడెంలో తిన్నడు జీవితం, అతని సాహసాలు, నెమలితో ప్రేమాయణం, మధ్యమధ్యలో పార్వతీ పరమేశ్వరుల ముచ్చట్లతో ప్రథమార్థం సాగిపోతుంది. విరామానికి ముందు సన్నివేశాలు సినిమాని ఆసక్తికరంగా మార్చేశాయి. తిన్నడుకీ, ద్వాపరయుగానికీ మధ్య సంబంధాన్ని ఆవిష్కరించే సన్ని వేశాలు, కిరాతుడిగా మోహన్‌లాల్ పాత్ర పరిచయం ద్వితీ యార్థంపై ఆసక్తిని పెంచుతాయి. ద్వాపరయుగంలో తిన్నడు, కిరాతుడు ఎవరనే సన్నివేశాలు మొదలుకొని వాయులింగం చుట్టూ తిరిగే ఎపిసోడ్.. తిన్నడు, అతని తండ్రి నేపథ్యంలో వచ్చే భావోద్వేగ సన్నివేశాలు, తన తండ్రిని చంపిన శత్రువుపై తిన్నడు చేసిన యుద్ధం... ఇలా ప్రతిదీ ఆసక్తికరమే. ఇదంతా ఒక ఎత్తయితే, ప్రభాస్ వచ్చాక సినిమా మరో ఎత్తు. తిన్నడు భక్తుడిగా మారిపోయే కీలకమైన ఆ సన్నివేశాలు సినిమాపై గొప్ప ప్రభావం చూపిస్తాయి. ప్రభాస్‌కీ విష్ణుకీ మధ్య సంభాషణలు చాలా బాగుంటాయి. ప్రభాస్ ప్రశాంతంగా కనిపిస్తూనే రుద్ర పాత్రతో కట్టిపడేస్తాడు. విష్ణు కూడా లీనమై నటించారు. ఇక పతాక సన్నివేశాలు కథలోని అసలు సిసలు భక్తి కోణాన్ని ఆవిష్కరిస్తాయి. బలమైన తారాగణం ఉన్న ఈ సినిమాలో ప్రతి పాత్ర కీలకం కావడంతో ప్రతి ఒక్కరూ ఆయా పాత్రలపై బలమైన ప్రభావం చూపించారు. తిన్నడుగా తనలోని వీరత్వాన్ని చూపించిన మంచు విష్ణు.. భక్తుడిగా మారాక మరింత ఎమోషన్ పంచారు. ఆయన పలికిన సంభాషణలు, ప్రదర్శించిన హావభావాలు మెప్పిస్తాయి. పతాక సన్నివేశాల్లో ఆయన నటన గొప్ప భావోద్వేగాల్ని పండిం చింది. ప్రభాస్ రాకతో ఈ సినిమా మరోస్థాయికి వెళుతుంది. కేవలం సంభాషణ లతోనే ఆయన విజిల్స్ కొట్టిస్తారు. రుద్ర పాత్ర ప్రభావం అలాంటిది. శివపార్వతుల్లా అక్షయ్ కుమార్, కాజల్ కనిపిస్తారు. మోహన్‌బాబు, మోహన్‌లాల్ అతిథి పాత్రల్లా కాసేపే మెరిసినా సినిమాపై గొప్ప ప్రభావం చూపిస్తారు. శరత్‌కుమార్ పాత్ర, నటన ఆకట్టుకుంటుంది. ప్రీతి ముకుందన్ నెమలి పాత్ర లో ఆమె అందంతోనూ కట్టిపడేస్తుంది. పాటలతో అందరి దృష్టినీ ఆకర్షించింది. ముఖేష్‌రుషి, మధుబాల, దేవరాజ్ తదితరులు గూడేల పెద్దలుగా కనిపిస్తారు. బ్రహ్మానందం చిన్న పాత్రలోనే కని పిస్తారు. సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. ఛాయాగ్రా హకుడు షెల్డన్ చౌ విజువల్స్ మెప్పిస్తాయి. సింహభాగం సినిమాని న్యూజిలాండ్‌లో సహజమైన లొకేషన్లలో తీశారు. స్టీఫెన్ దేవస్సీ స్వరపరిచిన పాటలు మెప్పిస్తాయి. పాటల్లోనూ సాహిత్యం బాగుం ది. నిర్మాణం ఉన్నతంగా ఉంది. దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ భక్తి ప్రధానమైన ఈ కథని చెప్పడంలో స్పష్టత ప్రదర్శించాడు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741